కాబుర్లు
గత వారం రోజుల్లో మనోళ్ళు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-2-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 9 పేజీలు: 14 వెల: 6.50

ఇంకా తేలని ఢిల్లీ ముఖ్యమంత్రి

నమీబియా జాతిపిత నుజోమా కన్నుమూత 5లో

# మళ్లీ దద్దరిల్లిన దండకారణ్యం



## భారీ ఎన్‌కౌంటర్

# 31మంది మావోయిస్టులు హతం

### ఇద్దరు జవాన్లు మృతి, మరికొందరికి గాయాలు

### మృతుల్లో పలువురు అగ్రనేతలు


### చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర జాయింట్ ఆపరేషన్

### 40 రోజుల్లో 80 మంది నక్సల్స్ మృత్యువాత



**చర్ల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** వరస ఎన్‌కౌంటర్లతో ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో రక్తమోడుతుంది.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన విధంగా మాటలు నిజం అయ్యేలా కనిపిస్తుంది. తాజా సంఘటనలు చూస్తుంటే ..గడిచిన 40 రోజుల వ్యవధిలో వివిధ ఎన్ కౌంటర్లలో సుమారు 80 మందికి పైగా మావోయిస్టులు మృత్యువాత పడ్డారు..తాజాగా చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ఇంద్రావతి నేషనల్ ఏరియా పార్క్ అటవి ప్రాంతంలో ఆదివారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతిచెందగా ఇద్దరు జవాన్లు మృతిచెందారు.మరో ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి.నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలో ఇంద్రావరి ఏరియా కమిటీతో పాటు మరికొందరు మావోయిస్టు అగ్రనేతలు సమావేశం అయ్యారన్న ఇంటిలిజెన్సీ (నిఘా వర్గాల ) సమాచారం మేరకు బీజాపూర్ దంతెవాడ జిల్లాలకు చెందిన డిఆర్జీ ఎస్టీఎఫ్ సిఆర్పీఎఫ్ బలగాలతో పాటు మహారాష్ట్రకు చెందిన సి60 బలగాలు ఉమ్మడి ఆపరేషన్ చేపట్టాయి. మావోయిస్టులే లక్ష్యంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టిమ భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో >>2

# పెత్తనం కాదు.. సేవ ముఖ్యం



## ఏ వ్యక్తికి నేను వ్యతిరేకం కాదు..

### ప్రజలకు మేలు చేయని విధానాలతో విభేదిస్తా

### తలసరి ఆదాయంలో రాష్ట్రం ఫస్ట్ కావాలన్నదే లక్ష్యం

### మీడియాతో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలకు సేవ చేయడానికి అని నాయకులు గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఆయన తన వ్యక్తిగత కార్యాలయంలో ఈ రోజు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, అధికారం, రాజకీయంతో పెత్తనం చేయాలనుకుంటే కాలగతిలో కనుమరగువుతారన్నారు.తాను ఏ వ్యక్తికి వ్యతిరేకం కాదన్నారు. ఎవ్వరితోనైనా సైద్దాం తికంగా విబేధిస్తానన్నారు.తనదైన మార్గంలో ప్రజా సంక్షేమానికి కృషి మంచిని సాధించామన్నారు. వ్యకిగత కక్షలతో వ్యవహరించిన అధినేతలకు ప్రజలే గట్టి బుద్ది చెబుతారు. విధ్వంసం చాలా సులభం. నిర్మాణాత్మకంగా పనిచేయడం చాలాకష్టం. మొత్తం ప్రజల అవకాశాలను సర్వ నాశనం చేశారు. సంపద సృష్టించలేని వ్యక్తులు, ప్రభుత్వ ఆదాయం పెంచలేని వ్యక్తులకు బటన్ నొక్కే అర్హతలేదు. ప్రజలకు సంక్షేమం అందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. అదే సుస్థిర పాలన. బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలుగా మనందరం ఎన్నికల మేనిఫెస్టో చెప్పాం కాబట్టి ఏం చేసినా పర్లేదు, ఇష్టానుసారంగా మాట్లాడతానంటే కుదరదు.తాను వ్యక్తులను విమర్శించడంలేదు. వారు అవలంభించిన సిద్ధాంతాల వల్ల ప్రజలకు మేలు జరగలేదని చెబుతున్నారు. జగన్ రెడ్డిని ప్రజలు ఎమ్మెల్యేగానే గెలిపించారు. ప్రతిపక్ష నేతగా కాదు. విలువలు లేని వారు విలువలపై మాట్లాడటం సబబు కాదు. నా అరెస్ట్ ను వ్యతిరేకిస్తూ 60 దేశాల్లో నిరసనలు తెలిపారు. తెలంగాణలోనూ నిరసనలు జరిగాయి. వాటిని అణగదొక్కాలని చూశారు. కానీ ఏమైందో అందరం చూస్తున్నాం. ఒకప్పుడు కమ్యూనిస్టులు బలంగా ఉన్నారు. నేడు ఆదరణ కోల్పోయారు. 1995లో నేను ప్రజలను చైతన్య పరిచాను. నేడు నరేంద్ర మోడీ అదే చేస్తున్నారు. నేడు >>2

# అలసత్వం విడనాడండి

### ప్రజాభిప్రాయానికి అనుగుణంగా శాఖల తీరు మార్చుకోవాలి

### అధికారుల తీరుపై సిఎం చంద్రబాబు ఆగ్రహం

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు పరిష్కరించడంలో రెవెన్యూశాఖలో అలసత్వం వీడనాడకుంటే తీవ్రస్థాయిలో స్పందించాల్సి వస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను పరిష్కరిం చడంలో రెవెన్యూ యంత్రాంగం నాన్చుడు వైఖరిని ఎందుకు ప్రదర్శిస్తున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.ఈ విషయంలో పదేపదే చెబుతున్నా జిల్లాల్లో పరిష్కార చర్యలు తీసుకోవడంలో ఎందుకు రెవెన్యూ అంశాలను పరిష్కరించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారంటున్నారు.రెవెన్యూ అంశాలకు సంబంధించి పౌరసదస్సులలో, టీడీపీ ప్రజా దర్భారులో వస్తున్న ఇంకా,ఇంకా ఫిర్యాదులు రావడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా స్పందించి, అధి కారులను వర్చువల్‌గా ప్రశ్నించారంటున్నారు.ఇక వివిధ మార్గాల్లో గతేడాది జూన్ 15 నుంచి ఇటీవల వరకు రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రభుత్వానికి సుమారు 3.53 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో ఇప్పటివరకు 1.71 లక్షల అర్జీలను మాత్రమే పరిష్కరించినట్లు గణాంకాల ద్వారా తెలుస్తోంది. పరిష్కారమైనట్లు చెబుతున్న వాటిలోనూ కొన్ని దరఖాస్తులపై తీసుకున్న చర్యలు కాగితాలపైనే ఉన్నాయని సమాచారం. వినతులు పరిష్కార చర్యలపై రెవెన్యూ శాఖ ప్రతి వారం సమీక్షిస్తూనే ఉంది. బాధితుల వినతులు తహసీల్దార్ల నుంచి వీఆర్వోల వద్దకు వెళ్తున్నాయి. వీఆర్వోల్లో కొందరు వీటిపై శ్రద్ధపెట్టకుండానే పరిష్కరించినట్లు చూపుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వీఆర్వోలు, ఇతర రెవెన్యూ సిబ్బంది కొరతతోపాటు, ఇతర విధుల భారం ఉన్నతాధికారులను ఇబ్బందిపెడుతోంది. వీటిలో ఇప్పటివరకు 78,767 మాత్రమే పరిష్కారమయ్యాయి. మరో 1.6 లక్షలు పరిశీలనలో ఉన్నాయి. భూ ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులు 83శాతం, ప్రభుత్వ భూఆక్రమ ణలపై 80 శాతం, భూ కేటాయింపులకు సం బంధించి 73 శాతం వరకు ఉన్నాయి. కొన్ని ఫిర్యాదులు రీ సర్వేకు చెందినవి. ఫిర్యాదుల పరి ష్కారంలో పార్వతీపురం, పాలకొండ, శ్రీకాకుళం, పలాస రెవెన్యూ డివిజన్లు బాగా వెను కబడ్డాయి. ఫిర్యాదుల పరిష్కారంలో విజయవాడ, తిరువూరు, చీరాల డివిజన్లు ముందు వరసలో ఉన్నాయి. వార్డు, రెవెన్యూ కార్యదర్శుల పని తీరుపై 7,677 ఫిర్యాదులు వచ్చాయి. అత్యధిక ఫిర్యాదులు ఎన్టీఆర్ జిల్లాలో నమోదయ్యాయి. కొందరు అన్నదాతలు తమ భూమికి 1బి అడంగల్ ఆన్‌లైన్‌లో కనిపించడం లేదని, చర్యలు తీసుకోవాలని అధికారులందరికీ విజ్ఞప్తులు ఇచ్చినా పరిష్కారం దొరకడంలేదని చెబు >>2

# మణిపూర్ సిఎం రాజీనామా



### గవర్నర్‌కు రాజీనామా సమర్పించిన బీరేన్‌సింగ్

### తెగల సంక్షోభంలో కునారిల్లిన రాష్ట్రం

**ఇంఫాల్, ఫిబ్రవరి 9:** మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ ఆదివారం తన పదవికి రాజీనామా చేసారు. తన రాజీనామా లేఖను ఇంఫాల్‌లోని గవర్నర్ అజయ్‌కుమార్‌భల్లాకు అందచేసారు. తొలతిసారి 2017లో రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బీరేన్‌సింగ్ రెండోసారి 2022లో సీఎంగా నియమి తులయ్యారు. సీఎంగా రాజీనామా చేయడానికి ముందు బీరేన్‌సింగ్ ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమి త్‌షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర సీఎంగా బాధ్యతలుచేపట్టిన తర్వాత గత రెండేళ్లుగా మణి పూర్‌లోని మెయిటీ కుకీజాతుల మధ్య హింసకొనసాగుతున్నది. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య >>2




# మిర్చి కూలీల ట్రాక్టర్ బోల్తా

### నలుగురు మహిళల దుర్మరణం

### పలువురికి తీవ్రగాయాలు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ముప్పాళ్ళ మండలం చాగంటివారిపాలెం గ్రామం వద్ద ఆదివారం సాయంత్రం మిర్చి కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాకొట్టిన సంఘటనలో నలుగురు మహిళా కూలీలు దర్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం ముప్పాళ్ళ మండలం చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన మహిళా కూలీలు సుమారు 30 మంది ట్రాక్టర్‌లో మిరపకాయలు కోసేందుకు వెళ్ళారు. పని ముగించుకొని తిరిగి సాయంకాలం సమయంలో అదే ట్రాక్టర్‌లో ఇంటికి వస్తుండగా కూలీలతో ఉన్న ట్రాక్టర్ అదుపు తప్పి సమీపంలోని మాదల పంట కాలువలో బోల్తా పడింది. ఈ సంఘటనలో చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన మధిరా గంగమ్మ (60), తేనేపల్లి పద్మావతి (53), మధిరా సామ్రాజ్యం (60), చక్కెర మాధవి (33)మృతిచెందారు. ప్రమాదవిషయం తెలుసుకున్న పోలీసులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అదే విధంగా మృత >>2

# కొత్త జిల్లాలపై కసరత్తు

## మరో రెండు జిల్లాల ఏర్పాటుకు సిద్ధం

### రంపచోడవరం, మర్కాపురం జిల్లాల కోసం డిమాండ్లు

### గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పం

**ఒంగోలు, ప్రభాతవార్త:** రాష్ట్ర విభజన తరువాత ఏపీలో 13 జిల్లాలు ఉండేవి. అవి కూడా 1978లో చివరి సారి విజయనగరం జిల్లా ఏర్పాటు తరువాత మళ్లీ కొత్తగా ఏపీ ఏర్పడలేదు. దాంతో విభజన తరువాత కొత్త జిల్లాలు కావాలనే డిమాండ్ వచ్చింది. దానిని టీడీపీ తొలి విడత అధికారంలో చేయలేకపోయింది. టీడీపీకి ఈ విషయంలో కొనిన ఆలోచనలు ఉన్నాయి. దాంతో నెమ్మదిగా చేద్దామనుకునేలోపే 2019లో అధికారం చేజారింది. ఇక వైసీపీ అదికారంలోకి వచ్చాక పార్లమెంటు ప్రాతిపదికన జిల్లాలను కొత్తగా ఏర్పాటు చేసింది. అయితే దీనిపై కూడా రకరకాల విమర్శలు వచ్చాయి. శాస్త్రీయ విభజన అయితే జరగలేదని కూడా అన్నారు. వైసీపీ ఓటమిలో ఈ కొత్త జిల్లాల ఏర్పాటు వెనుక ఉన్న కొన్ని ప్రాంతాల ప్రజానీకం అసంతృప్తి కూడా బలంగా పని చేసిందని చెప్పవచ్చు. ఇక దానిని పట్టుకున్న టీడీపీ ఎన్నికల వేళ కొత్త జిల్లాల ఏర్పాటుకు హామీ ఇచ్చింది. అంతే కాదు వైసీపీ చేసిన కొత్త జిల్లాల వల్ల ఏర్పడిన అన్యాయం వల్ల కూడా శ్రద్ధ వహించి పని చేస్తామని పేర్కొంది. అలా చూస్తే చాలా డిమాండ్లే కూటమి ప్రభుత్వం ముందు ఉన్నాయి. అయితే ఇప్పుడు అర్జెంట్‌గా రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తుందని అంటున్నారు. అందులో ఒకటి రంపచోడవరం కేంద్రంగా జిల్లా, రంపచోడవరం గిరిజన ప్రాంతం ఈ ప్రాంతాన్ని తెచ్చి ఏకంగా 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైసీపీ ప్రభుత్వం కలిపింది. అంతకముందు తూర్పుగోదావరి జిల్లాలోభాగంగా రంపచోడవరం ఉండేది. ఆనాడుజిల్లా కేంద్రానికి ఇంత దూరమైతే >>2

## 'కల్తీ నెయి' కేసులో కీలకపరిణామం

### సిబిఐ అదుపులో నలుగురు నెయ్యి సరఫరాదారులు 2లో

10-2pg2exHMNWJQE.qxdO/P:10-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:55 AM Page 1






ఆదివారం బెంగళూరులోని హెచ్ఎఎల్‌ను సందర్శించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

# మావోయిస్టులు హతం

>> ఇరువురి మధ్య హోరాహోరీగా ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టుల జరిపిన కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతిచెందగా మరో ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి.గాయపడిన జవాన్లను హుటాహుటిన హెలికాప్టర్ సహాయంతో బీజాపూర్ జిల్లా హాస్పిటల్ తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు.ఈ ఘటనపై బస్తర్ ఐజి సుందర్ రాజ్.పి బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్‌లు మీడియాతో మాట్లాడారు.ఎన్ కౌంటర్‌లో 31 మంది మావోలు చనిపోయారని మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.మావోయిస్టులపై భద్రతా బలగాలు పై చేయి సాధించాయని ఎన్‌కౌంటర్ మృతిచెందిన వారిని గుర్తు పట్టే ప్రక్రియ కొనసాగుతుందని మరిన్ని వివరాలు తర్వాత తెలియజేస్తామని అన్నారు.సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.కాగా గడిచిన ఏడాది కాలంలో ఇదే అతిపెద్ద ఎన్ కౌంటర్ కావడం గమనార్హం. గడిచిన 14 నెలల వ్యవధిలో ఇప్పటి వరకు 274 మంది మావోయిస్టులు మృతిచెందగా 1169 మందిని అరెస్టు చేయగా 970 మంది లొంగిపోయినట్లు ఘటనాలను తెలుపుతున్నాయి. మావోలపై దాడులు కొనసాగుతాయి... ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి హోంశాఖ మంత్రి విజయ్ శర్మ ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోలపై నిత్యం దాడులు జరుగుతాయని మావోయిస్టు రహిత ఛత్తీస్‌గఢే ఎజెండా ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోంశాఖ మంత్రి విజయ్ శర్మ అన్నారు.ఇంద్రావతి నేషనల్ పార్క్ ఏరియా లో ఆదివారం ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ పై ఆయన మాట్లాడారు.మావోయిస్టులపై మా బలగాలు పై చేయి సాధించాయని 31 మంది చనిపోయిన భద్రతా బలగాల విజయం పేర్కొన్నారు. అయితే మావోల జరిపిన కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతిచెందడం బాధాకరం అన్నారు మృతిచెందిన జవాన్లకు నివాళి అర్పిస్తు వారి పోరాట పటిమను కొనియాడారు.మావోయిస్టుల ఆచూకీకోసం నిరంతరం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.ఎన్ కౌంటర్ ఘటన ప్రదేశం పెద్ద ఎత్తున ఆయుధాలు లభ్యం అయ్యాయని ఏకె47 303 రైఫిల్ ఇన్సాస్ బిజిఎల్ రాకెట్ లాంఛర్లు వంటి అత్యాధునికమైన ఆయుధాలు లభ్యం అయ్యాయని అన్నారు.

## డోజ్ వ్యవస్థకు అమెరికా కోర్టులు షాక్‌లు!

### ట్రెజరీ పత్రాలు ఇచ్చేవీలులేదని ఇంజక్షన్ ఉత్తర్వులు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** అధికార బాధ్యతలుచేపట్టినప్పటినుంచి అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ వివాదాలో ఎదురవుతున్నాయి. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలను ఫెడరల్‌కోర్టులు నిలిపివేస్తున్నాయి. యుఎస్ ఎయిడ్ సంస్థ ఉద్యోగుల ఉద్వాసనను వెంటనే నిలిపివేయాలని జిల్లాకోర్టు ఒకటి ఆదేశాలు జారీచేసి ఇపుడు మరో కోర్టు ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలోని డోజ్ విభాగం అమెరికా ట్రెజరీ విభాగం రికార్డులు కోరడాన్ని వ్యతిరేకిస్తూ నిలిపివేసింది. డిపార్టుమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ (డోజ్)కు ఎలాన్‌మస్క్ ఛీఫ్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. వ్యయనియంత్రణ వృధా ఖర్చును తగ్గించడం వంటి వాటిపై పనిచేసే డోజ్ తాజాగా అమెరికా ట్రెజరీ శాఖ రికార్డులను కావాలనికోరింది. అయితే ఆయుకు ట్రెజరీ అధికారులు వ్యతిరేకించారు సామాజిక భద్రత డేటా, మిలియన్లకొద్ది అమెరికన్ల బ్యాంకు ఖాతాల నంబర్లు ఉంటాయని రహస్య పత్రాలను ఒక ప్రభుత్వపరిధిలోని రాని సంస్థకు ఇవ్వడం వీలుకాదని వ్యతిరేకించాయి. దీనిపై అమెరికా కోర్టులో కూడా పిటిషన్ దాఖలుచేయడంతో అమెరికా జిల్లాకోర్టు జడ్జి పాల్ ఎ ఎంజెల్‌మేయర్ ప్రాథమిక ఇంజక్షన్ ఉత్తర్వులను జారీచేసారు. 19 మంది డెమొక్రటిక్ అటార్నీ జనరల్స్ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పై వ్యాజ్యం దాఖలుచేయడంతో కోర్టు తాజాగా విచారించి డోజ్ ఉత్తర్వులపై నిలిపివేత ఉత్తర్వులు జారీచేసారు. ట్రెజరీ శాఖ చెల్లింపుల వ్యవస్థ పన్ను రీఫండ్‌లు, సామాజిక భద్రత ప్రయోజనాలు, వెటరన్స్ బెనిఫిట్స్ మరిన్ని ఇతర కీలక విభాగాలు ఉంటాయని ప్రతి ఏటా లక్షలకోట్ల డాలర్లు చెల్లింపులు జరుపుతోందని, ఈ విభాగంలో అమెరికన్ల వ్యక్తిగత ఆర్థికరికార్డుల మొత్తం ఉంటుందని వాదించారు. జడ్జి ఎంజెల్‌మేయర్‌ను గత అధ్యక్షుడు బరాక్ ఒబామా హయాంలో నియమితులయ్యారు. ఆయన తన ఉత్తర్వుల్లో ఎవరైనా ట్రెజరి శాఖ డాక్యుమెంట్లను యాక్సెస్‌చేసేనేందుకు ప్రయత్నించినా, చోరీజరిగినట్లు అనుమానం ఉన్నా వెంటనే ట్రెజరీ డిపార్టుమెంట్ సిస్టమ్స్‌నుంచి డౌన్‌లోడ్‌చేసిన కాపీలన్నింటినీ ధ్వంసంచేయాలని ఆదేశించారు. తదుపరి ఈ పిటిషన్‌ను 14వ తేదీకి వాయిదావేసారు. డోజ్ వ్యవస్థ ఏర్పాటుపైనా డోజ్ నిర్ణయాలను ట్రంప్ అమలుచేయడంపైనా ఆరిజోనా, కాలిఫోర్నియా, కొలరాడో, కనెక్టికట్, డెలావేర్, హవాయి, ఇల్లినాయిస్,మెయినే, మేరిల్యాండ్, మసాచుసెతట్స్, మిన్నెసోటా, నెవాడా,న్యూజెర్సి, నార్త్‌కరోలినా, ఒరెగాన్; ఱోడ్ ఐలాండ్, వెర్మంట్, విస్కాన్సిన్ రాష్ట్రాల్లో కేసులు కూడా దాఖలయ్యాయి.

## దక్షిణ మెక్సికోలో ప్రమాదం

# 41 మంది ప్రయాణీకులు మృతి

**మెక్సికోసిటీ, ఫిబ్రవరి 9:** దక్షిణ మెక్సికోప్రాంతంలో జరిగిన ఘోర బస్సుప్రమాదంలో కనీసం 41 మంది మరణించినట్లు మెక్సికో టబాస్కో రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ముందురోజు తెల్లవారుఝామున జరిగిన ఈప్రమాదం ఎస్కార్సెగా అనే చిన్న గ్రామసరిహద్దుల్లో జరిగిందని, ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయిందని తెలిపింది.

బస్సు పూర్తిగా దగ్ధం అయిన చిత్రాలు వైరల్ అయ్యాయి. కాన్‌కున్ నుంచి డబాస్కోకు ప్రయాణిస్తున్న బస్సు ట్రైలర్‌ను ఢీకొనడంతో 41 మంది మరణించారని, ప్రమాదం సమయంలో బస్సులో 48 మంది ఉన్నారని టూర్ ఆపరేటర్ సంస్థ అకోస్టా వెల్లడించింది.

ప్రమాదానికి గలకారణాలను గుర్తిం చేందుకు అధికారులతో కలిసి పనిచేస్తున్నామని బస్సు నియంత్రిత వేగ పరిమితుల్లోనే వెళు తోందని అన్నారు. సహాయక చర్యలు జరుగుతున్నాయని టబాస్కో ప్రభుత్వంప్రకటించింది.

## మిర్చి కూలీల ట్రాక్టర్ బోల్తా

>> దేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పొట్టకూటి కోసం మిరపకాయలు కోసేందుకు వెళ్ళి మృత్యువాతపడిన తమవారి మృతదేహాలను చూసి కుటుంబసభ్యులు, బంధువులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామంలో ఒకేసారి, ఒకే రోజు ట్రాక్టర్ ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా ఈ మేరకు ముప్పాళ్ళ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెత్తనం కాదు.. సేవ ముఖ్యం

>> ప్రజలకు సంతృప్తి కలిగే పాలన అందిస్తున్నారు. ఏ ఆఫీసర్, ఏ కార్యకర్త తప్పు చేసినా నాదే బాధ్యత. సాంకేతికత సాయంతో ఫైల్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని నేను మంత్రులకు చెబితే వక్రీకరించి రాస్తున్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ను కూడా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ప్రజలను మభ్య పెట్టి ఇష్టానుసారంగా వక్కదారి పట్టిస్తున్నార్లు అని సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీ ప్రజలు బీజేపీకే చారిత్రాత్మక విజయాన్ని అందించారు. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వానికి, సుస్థిర పాలనకు పట్టం కట్టారు. ఇది దేశ ప్రజలందరి గెలుపు. గత పదేళ్లలో ఏపీలో, ఢిల్లీలోని ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదు. ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తుకు కాటేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో అధికారం మార్పిడికి మోదీనే కారణమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. దేశంలో ఆదర్శవంతంగా సుస్థిర పాలన అందిస్తున్న ప్రధాని మోదీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మనదేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడికిపోయినా మనది భారతదేశం అంటాము. ఢిల్లీ రాజధాని అని చెబుతాము. ఎవరైనా సరే మంచి భవిష్యత్ , అవకాశాల కోసం రాష్ట్ర రాజధాని , దేశ రాజధానికి వెళ్లాలనుకుంటారు. కానీ వెదర్ పొల్యూషన్ , పొలిటికల్ పొల్యూషన్ కారణంగా ప్రజలు ఢిల్లీకి వెళ్లడం మానేసి ఇతర ప్రాంతాలకు వెళుతున్నారు. ఒకప్పుడు ప్రతిరోజూ బీహార్ నుంచి ఢిల్లీకి కార్మికులు వెళ్లేందుకు ట్రైన్ ఉండేది. కొన్నేళ్లుగా వారు ఢిల్లీకి రావడంలేదు. ఒక్కోసారి పరిస్థితులు తారుమారు అవుతాయి అనడానికి ఢిల్లీనే ఉదాహరణ. ప్రపంచంలో ఎక్కడైనా పీపుల్ ఫస్ట్ నినాదమే పనిచేస్తుందనడానికి ఈ ఢిల్లీ ఎన్నికలే ఉదాహరణ. అభివృద్ధి జరిగితే సంపద సృష్టించవచ్చు. సంపద వస్తే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆ ఆదాయం ఖర్చు పెడితే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయవచ్చు. తలసరి ఆదాయం పెంచి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచవచ్చు. గుడ్ గవర్నెన్స్, గుడ్ పాలిటిక్స్ ఎంతో ముఖ్యం. మన దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించి 34 సంవత్సరాలు అయింది. అంతకుముందు ఢిల్లీ రాజధానిగా బ్రిటీష్ పాలన అమలయ్యేది.మద్రాసు, కలకత్తా ఇలా ప్రెసిడెన్సీలు ఉండేవి. హైదరాబాద్ లాంటి కొన్ని ప్రాంతాలు ఉండేవి. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. సంస్కరణలు ముందు మన గ్రోత్ రేటుపై ప్రపంచం ఎగతాళి చేసేది. మన తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. అందరికీ సమాన అవకాశాలు వచ్చాయి. 1995లో మహారాష్ట్ర స్థూల రాష్ట్ర ఉత్పత్తి 55 బిలియన్ యూఎస్ డాలర్లు.. అది 2024 నాటికి 490 బిలియన్ యూఎస్ డాలర్లు అయ్యింది. అంటే 9 రెట్లు వృద్ధి చెందింది. గుజరాత్ ...24 బిలియన్ యూఎస్ డాలర్లు కాగా ఇప్పుడు 370 బిలియన్ యూఎస్ డాలర్లుఅంటే 15 రెట్లు పెరిగింది. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో 3000 డాలర్ల తలసరి ఆదాయం ఉంది. 1995లో ఆర్థిక సంస్కరణలు రాగానే టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకెళ్లాము. జనాభా ,నియంత్రణపైనా దృష్టి పెట్టాము. పబ్లిక్ పాలసీలు తెచ్చాము. పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడ్డాము. ఐటీని ప్రమోట్ చేశాము. అదే సమయంలో సమర్థ నాయకత్వం, సుస్థిర పాలనతో అభివృద్ధి చేశాము. సుస్థిర పాలన, సమర్థ నాయకత్వంతోనే గుజరాత్ లో వృద్ధి రేటు పెరిగింది. 2047 నాటికి రాష్ట్రంలో తలసరి ఆదాయం 42,000 డాలర్లకు చేరాలి. మంచి నాయకత్వంతో ముందుకెళ్తే 2047 నాటికి మన దేశమే నంబర్‌వన్ గా నిలుస్తుంది. 2047 నాటికి దేశంలో ఎక్కువ తలసరి ఆదాయం ఏపీలోనే ఉండాలన్నది మా లక్ష్యం. అలాగే రాష్ట్రంలో 15 శాతం వృద్ధిరేటు రావాలి ఢిల్లీ ప్రజలు కొంత సమయం తీసుకున్నారు కానీ మన ఏపీ ప్రజలు బటన్ నొక్కే కార్యక్రమానికి విసుగొందారు. గత పదేళ్లలో పాలకుల చిన్న, పెద్ద లెక్కలేకుండా ఇష్టానుసారంగా మాట్లాడారు. లిక్కర్ లో ... కుటుంబాలు ... అది పాపిష్ఠి డబ్బు. పేదవారి ఆరోగ్యాన్ని నాశనం చేసి ఎంజాయ్ చేసే అధికారం పాలకులకు లేదు. లిక్కర్ మాఫియాను నడిపారు. వ్యవస్థలను నాశనం చేశారు. దేవతలు ద్యానం చేసిన రిషికొండ ప్రాంతంలో ప్యాలెస్ కట్టుకున్నారు. ఢిల్లీలోనూ శేషమహల్ కట్టారు. అక్కడా, ఇక్కడా ప్యాలెస్ లోకి వారు వెళ్లలేదు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఓటేసిన పాపానికి కాటేశారు. ప్రజలను తక్కువ అంచనా వేసిన వారు బొక్కబోర్లా పడ్డారని వ్యాఖ్యానించారు.

# కొత్త జిల్లాలపై కసరత్తు

>> లేదు. ఈ విభజనతో పాడేరుకు రంప చోడవరం ప్రజలు వెళ్లాలంటే చాలా కష్టమయ్యేది. 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాడేరు జిల్లా కేంద్రం ఉంది. దాంతో తమ ప్రాంతాన్ని జిల్లాగా చేయమని కోరుతున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి రంపచోడవరం కొత్త జిల్లాగా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. అల్లూరు జిల్లాలో కలపడం వల్ల స్థానికులకు ఎంతో ఇబ్బందిగా ఉందని ఆమె అన్నారు. మంత్రిగా ఆమె ఈ విజ్ఞప్తి చేశారు కాబట్టి ప్రభుత్వం సానుకూలంగానే పరిశీలిస్తుందని అంటున్నారు. అలాగే మార్కాపురాన్ని కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని ఆ నియోజకవర్గం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరుతున్నారు. కొత్త జిల్లా ఖచ్చితంగా ఏర్పాటవుతుందని రాష్ట్ర మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో కూటమి చంద్రబాబు దగ్గర నుంచి లోకేష్ కూడా మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేస్తామని ఎన్నికల సభల్లో చెప్పారు. ఇదిలా ఉంటే మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా కావాలన్న డిమాండ్ సుదీర్ఘమైందిగా ఉంది. దీని మీదగా కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందని అన్నాయి. అయితే రెండు జిల్లాలేనా ఇంకా ఏమైనా వస్తాయా అన్నది చర్చగా ఉంది. ఏపీలో చూస్తే అనేక ప్రాంతాల నుంచి డిమాండ్లు ఉన్నాయి. కొన్ని చోట్ల జిల్లాల కేంద్రాల మార్పు కోరుతున్నారు.

అలాగే రెవెన్యూ డివిజన్లు కొత్తగా కోరుతున్నారు. పాత వాటిలో మార్పులు కావాలని అడుగుతున్నారు.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు తీర్చేందురిసీరియస్‌గానే ఆలోచిస్తుందని అంటున్నారు. ప్రస్తుతంలో ఏపీలో 26 జిల్లాలు ఉన్నాయి. అందులో గిరిజన ప్రాంతంలో మూడో జిల్లా రావడం ఖాయంగా ఉంది. అలాగే 2,3 కొత్త జిల్లాలు కలుపుకుని 30కి చేరుతుందా అన్నది చర్చనీయాంశంగా ఉంది.

# 'కల్తీనెయ్యి' కేసులో కీలక పరిణామం

## సిబిఐ అదుపులో నలుగురు నెయ్యి సరఫరాదారులు

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని లడ్డూప్రసాదాల తయారీలో కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో ఎట్టకేలకు సిబిఐ సిట్ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సరఫరాలో కీలకంగా వ్యవహరించిన తమిళనాడు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన విపిన్‌గుప్త, పోమిల్‌జైన్, అపూర్వచావ్డాలను సిబిఐ ఆదివారం సాయంత్రం అదుపులోకి తీసుకుంది. ఈ నలుగురిని సోమవారం ఉదయం తిరుపతిలో కోర్టులో హాజరుపరచనుందని సమాచారం. ఆదివారం రాత్రి సిబిఐ సిట్ చీఫ్ వీరేష్‌ప్రభు, మరో ఐదుగురు కీలక అధికారులు ఈ నిందితుల అరెస్టులో పాల్గొన్నారు. గత ఏడాది జూన్‌లో టిటిడికి కల్తీనెయ్యిసరఫరాచేశారని ప్రభుత్వం గుర్తించింది. దీంతో ఈ కల్తీపై దర్యాప్తుకు ప్రభుత్వం తొలుత రాష్ట్రపోలీసు అధికారులతో సిట్‌ను ఏర్పాటు చేసినా ఆరోపణలు రావడంతో చివరకు సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో సిబిఐ అధికారులతో, రాష్ట్రపోలీసుఅధికారులుతో, ఆహారభద్రత అధికారితో సిట్‌ను ఏర్పాటుచేసి కీలకంగా 25రోజులు దర్యాప్తు చేపట్టింది. తిరుపతిలోనే సిబిఐ సిట్ అధికారులు తిష్టవేసి అనేక కోణాల్లో ఆధారాలు సేకరించారు. టీమ్ అధికారులు తిరుమల,తిరుపతికి చేరుకుని దాదాపు మూడువారాలు పాటు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. పలు రకాల రికార్డులు, ఆధారాలు సేకరించారు. నేడు కోర్డులోహాజరుపరిచిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.




# అలసత్వం విడనాడండి

>> తున్నారు. భూమిని ఆక్రమించారని పలుమార్లు అధికారులకు ఫిర్యాదుచేసినా న్యాయం జరగలేదని మరికొందరు ఆరోపిస్తున్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, అడంగల్, 1బిలో తప్పులు ఉండటంతో మరి కొందరు రైతులకు ప్రభుత్వ నుంచి అందాల్సిన ఆర్థిక లబ్ధితోపాటు పంట రుణాలను పొందలే కపోతున్నారు. రీ సర్వే జరిగే గ్రామాలకు కొన్ని మండలాల నుంచి సిబ్బందిని డిప్యూటేషన్‌పై పంపారు. రాష్ట్ర ప్రభుత్వానికి అందిన 3.53 లక్షల ఫిర్యాదులు లేదా వినతుల్లో 1.85 లక్షలు రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చాయి. 28 క్యాట గిరీలకు చెందిన సమస్యలను వెంటనే పరిష్క రించాలని సీఎం చంద్రబాబు రెవెన్యూ అధికా రులను ఆదేశించారు. ఇక పీపుల్‌ఫస్ట్‌అనే విధానంలో ప్రజల జన అభిప్రాయాలు, అంచనాల మేరకు ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి, ప్రతి విభాగం పనిచేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వ సేవలపై నేరుగా లబ్ధిదారులు ఏమంటున్నారు అనే అంశంపై ఐవిఆర్ఎస్‌తో పాటు వివిధ రూపాల్లో సర్వేలు నిర్వహించారు. ఈ సర్వే రిపోర్టుల ఆధారంగా సిఎం శాఖల వారీగా అధికారులతో చర్చించారు.నివేదికల పరిధిలో తీసుకున్న చర్యలపైన సీఎం చంద్రబాబు నివేదికల్లో సమగ్ర సమాచారం ఉండాలని సీఎం వ్యాఖ్యానించారు.ఎవరు ఏం చెప్పినా లబ్ధిదారుల మాటే ఫైనల్ అని, ప్రజలు క్షేత్ర స్థాయి నుంచి ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌నే ప్రామాణికంగా తీసుకుంటామని అధికారులకు సిఎం స్పష్టం చేశారు. కొన్ని శాఖల్లో కింది స్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి వరకు విధానాల అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఆ శాఖల్లో బెస్ట్ ప్రాక్టీసెస్ వల్ల ఈ ఫలితాలు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇదే సమయంలో కొన్ని శాఖల్లో 7 నెలల కాలంలో అనుకున్న స్థాయిలో మార్పు రాకపోవడంపై సిఎం లోతుగా సమీక్షించారు. కారణాలు తెలుసుకుని దానికి అనుగుణంగా మార్పులు తేవాలని అధికారులకు సూచించారు. మొత్తం 10 అంశాల్లో నిర్వహించిన సర్వేల ఆధారంగా సమీక్ష నిర్వహించిన సిఎం...ప్రభుత్వ సేవల్లో వేగం, నాణ్యత పెరగాలని, పథకాల పంపిణీలో 1 శాతం కూడా అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సూచించారు.

రాష్ట్రంలోని 7 ఆలయాల్లో దర్శనాల తీరుపై సర్వే నిర్వహించగా 70 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. వసతులపై 37 శాతంమంది భక్తుల్లో అసంతృప్తి కనిపించింది. ప్రసాదంపై మాత్రం 81 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. గతకొద్ది కాలంగా తీసుకున్న చర్యలతో ఈ విషయంలో సంతృప్తి పెరిగిందని అధికారులు నీవేదికల్లో వివరించారు.ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో ఆసుపత్రుల్లో అడ్మిషన్‌పై 90 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. సేవల విషయంలో 87 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యమిత్రల పనితీరుపై 87 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుపైన అధికారులు సీఎం చంద్రబాబుకు పలు విషయాలు వివరించారు.వైద్యులు, సిబ్బంది అందుబాటుపై 65 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవినీతి జరుగుతుందని 37 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. దీపం2 పథకంలో భాగంగా సిలిండర్ అందుకున్న 48 గంటల్లో డబ్బులు తమ అకౌంట్లలో జమ అవుతున్నాయని 48 శాతం మంది చెప్పారు. ఈ విషయంలో సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించి నిర్దేశిత సమయంలో డబ్బులు అకౌంట్లో పడేలా చూడాలని సిఎం ఆదేశించారు.ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం అని 88 శాతంమంది భావిస్తున్నారు. అయితే గమ్యస్థానాలను నిర్దేశించిన సమయానికి చేరుకునే విషయంలో 27 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. బస్‌స్టాండ్‌లలో మోలిక వసతులపై 63 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇకపోతే ఇసుక, ఎరువుల విషయంలో సంతృప్తి స్థాయి మరింత పెరగాలని సిఎం అధికారులకు సూచించారు. ఇసుక లభ్యతపై 78 శాతం మంది, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై 79 శాతం, రవాణా ఛార్జీలపై 75 శాతం మంది లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక విధానం మరింత మెరుగుపడాలని.నూరు శాతం సంతృప్తి కనిపించాలని సిఎం అధికారులను ఆదేశించారు.



ఆదివారం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు సిఎం పదవికి రాజీనామా పత్రం అందజేస్తున్న అతిశి

# ముఖ్యమంత్రి పదవికి అతిశి రాజీనామా

## ఢిల్లీ అసెంబ్లీని రద్దుచేసిన లెఫ్టినెంట్ గవర్నర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఢిల్లీముఖ్యమంత్రిపదవికి అతిశిమర్లేనాసింగ్ రాజీనామాచేసారు. ఆమె తన రాజీనామాపత్రాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు అందచేసారు. వెనువెంటనే గవర్నర్ సక్సేనా కూడా ఢిల్లీప్రభుత్వాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం వెల్లడయిన ఫలితాల్లో ఆమ్ ఆద్మీపార్టీకి ఘోరపరాభవం ఎదురయింది. మొత్తం 70 స్థానాలకుగాను బిజెపి 48 స్థానాల్లో గెలిచి అధికారం కైవసంచేసుకోగా అధికార ఆమ్ ఆద్మీపార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితం అయింది. ఈ క్రమంలోనే అతిశిసింగ్ సీఎం పదవికి రాజీనామాచేసారు. గత ఏడాది సెప్టెంబరులో ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామాచేసి అతిశికి సీఎం పదవిని కట్టబెట్టారు. ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌లో జైలుకువెళ్లిన కేజ్రీవాల్ గత సెప్టెంబరులో బెయిల్‌పై బయటికి వచ్చినపుడు సీఎం పదవికి రాజీనామాచేసారు. అతిశి రాజీనామా అనంతరం ఎల్జీ ఢిల్లీ అసెంబ్లీని రద్దుచేస్తూ ప్రకటన విడుదలచేసారు. ఢిల్లీ ఏడవ అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ తన ప్రకటనలో వెల్లడించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తులు మొదలుపెట్టింది. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై గెలిచిన పర్వేష్ వర్మకే సీఎంపదవి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీ ప్రస్తుతం విదేశీ పర్యటనకు వెళుతున్నందున ఆయన అమెరికానుంచి రాగానే ఢిల్లీ సీఎం అభ్యర్థిని ఖరారు చేస్తారని తెలుస్తోంది.

# నేడు మహాకుంభమేళాలో రాష్ట్రపతి పుణ్యస్నానం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఉత్తరప్రదేశ్ ప్రయాగరాజ్‌లో కొనసాగుతున్న కుంభ్‌మేళాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానమాచరించడంతోపాటు స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కుంభమేళాలో భద్రతను మరింత కట్టుదిట్టంచేసారు. రాష్ట్రపతి సోమవారం ఉదయం 10 గంటలకు ప్రయాగ రాజ్ చేరుకుంటారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ప్రార్థనలుచేస్తారు. అనంతరం బడే హనుమాన్ ఆలయం,పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటుచేసిన డిజిటల్‌కుంభ్ అనుభవ్‌సెంటర్‌ను పరిశీలిస్తారని రాష్ట్రపతిభవన్ వర్గాలు తెలిపాయి. ద్రౌపదిముర్ము పర్యటన సమయంలో ఆమె వెంట యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంటారని సిఎంఒ వెల్లడించింది. గతంలో భారత తొలిరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కూడా కుంభమేళాకు హాజరయి త్రివేణి సంగమంలో పవిత్రస్నానం చేసారు.

# మణిపూర్ సిఎం రాజీనామా

>> తలెత్తడంతో బీరేన్‌సింగ్‌ప్రభుత్వానికి వనయతిరేకంగా త్వరలో కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందు సిద్ధం అవుతున్న నేపథ్యంలో ఆయన రాజీనామాచేయడం గమనార్హం. ఆరుగురు ఎమ్మెల్యేలున్న నేషనల్ పీపుల్స్ పార్టీ నేతలతో కాంగ్రెస్ పార్టీ నేతలు సంప్రదిస్తున్నారు. మెయిటీ కుకీ జాతులమధ్య సమస్య పరిష్కారంలో బీరేన్‌సింగ్ విఫలం అయ్యారని మేఘాలయ సీఎం కోన్రాడ్ సంగ్మా ఆరోపించారు. మేఘాలయ సీఎంను మార్చాల్సిందేనని డిమాండ్‌చేస్తున్నరు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించే అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా కొందరు బిజెపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి గైర్హాజరుకావాలని నిర్ణయంచుకున్నారు. దీనితో ఇక పదవీగండం తప్పదని మణిపూర్‌లో బిజెపికి సమస్యలు వస్తాయని గుర్తించిన హైకమాండ్ బీరేన్‌సింగ్‌ను రాజీనామా చేయాలని ఆదేశించడంతో తప్పని పరిస్థితుల్లో బీరేన్‌సింగ్ రాజీనామాచేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా గడచిన రెండేళ్లుగా మణిపూర్ రావణకాష్టంగామారినసంగతి తెలి సిందే. ఆర్మీ ప్రత్యేకదళాలు అక్కడ మకాంవేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నా ఎక్కడో ఒకచోట మిలిటెంట్లు తెగలమధ్య ఘర్షణలు, ఉద్రిక్తతలు చెలరేగి పెద్ద ఎత్తున హింస చెలరేగుతోంది.ఈ క్రమంలోనే సుమారు 300 మందివరకూ ప్రాణాలు కోల్పోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ మణిపూర్‌లో ప్రత్యేక శిబిరాలు కొనసాగు తున్నాయి. పొరుగుననే ఉన్న త్రిపుర, నాగాలాండ్, అస్సోం ప్రాంతాలకు రక్షణకోసం లక్షలాదిమంది వలసలు పోయారు. ఈ పరిస్థితుల్లో బీరేన్‌సింగ్‌ను మార్చి కొత్తనాయకత్వానికి బాధ్యతలు అప్పగిస్తే పరిస్థితులు అదుపులోకి వస్తాయని కేంద్రం భావిస్తోంది. దీనికితోడు హోంశాఖ కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన సీనియర్ ఐఎఎస్ అధికారి అజయ్‌కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించడంతో మొత్తం సమగ్ర నివేదిక హోంశాఖకు వెళ్లిందని సమాచారం. ఈ క్రమంలోనే ఇపుడు మణిపూర్‌లో నాయకత్వ మార్పిడికి అనివార్యపరిస్థితులు ఏర్పడ్డాయని మణిపూర్ నేతలు విశ్లేషిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 10-02-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి సా.6.58
పునర్వసు సా.6.00
వర్జ్యం : రా.2.11-3.49
దు.ము.12.53-1.39, 2) మ.3.11-3.57
శుభసమయం : ఉ.6.30-7.30,
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సమస్యలు వేధిస్తాయి. సన్నిహితుల నుండి సాయం అందిస్తారు.

**వృషభం :** ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**మిథునం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దైవదర్శనాలు చేసుకొంటారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. వ్యాపారాలలో పురోగతి సాధిస్తారు.

**సింహం:** కొత్త విద్యావకాశాలు పొందుతారు. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు.

**కన్య :** ముఖ్యమైనది. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు పెరుగుతుంది.

**తుల :** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. అనారోగ్యం, వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. వస్తు, వస్త్రా కొనుగోలు.

**ధనుస్సు:** పనులు ముందుకు సాగవు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. ఔషధ సేవనం.

**మకరం:** కీలక నిర్ణయాలలో తొందర పాటుల వద్దు. ధనవ్యయం పెరుగుతుంది.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. వస్తు లాభం.

**మీనం :** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ప్రయాణాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# కమ్మసిగడాం మహాలక్ష్మిని దర్శించుకున్న

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**శ్రీకాకుళం జిల్లా (రణస్థలం), ఫిబ్రవరి 9ప్రభాతవార్త** ఉత్తరాంధ్ర కల్పవల్లి భక్తుల ఇలవేల్పు అయిన శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం మండలంలోని కమ్మసిగడాం గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మితల్లి అమ్మవారిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి ఆదివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన పురందేశ్వరికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు స్వాగతం పలికి అమ్మవారి సన్నిధికి తీసుకువెళ్లారు. మహాలక్ష్మితల్లికి పురందేశ్వరితో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఎంపీ పురందేశ్వరిని ఎమ్మెల్యే ఎన్ఇఆర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంటుపల్లి సర్పంచ్ నడుకుదిటి రజని ఎన్ఇఆర్, ఎన్ఇఆర్ స్కూల్ డైరెక్టర్ ఎన్ తేజ, కూటమి నాయకులు పిసిని జగన్నాథంనాయుడు, పిన్నింటి వెంకట భానోజినాయుడు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో మంత్రుల పర్యటన విజయవంతం

**ఆత్మకూరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి** ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో మంత్రుల బృందం పర్యటన ఆత్మకూరు నియోజకవర్గం నుంచే నాంది పలికింది. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సారధ్యంలో 5గురు మంత్రులు ఆదివారం పట్టణంలో పర్యటన జరిపి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఈకార్యక్రమాన్ని తెలుగుదేశం శ్రేణులు ఏర్పాట్లను ఘనంగా చేసి మంత్రుల పర్యటనను విజయవంతం చేశారు. రాష్ట్రంలోనే టిడ్కో గృహ సముదాయంలో తొలిసారిగా ఆత్మకూరు పట్టణంలోని టిడ్కో ఇళ్ళ సముదాయంలో 20లక్షల రూపాయలతో నూతన రామాలయ నిర్మాణానికి మంత్రి రామనారాయణరెడ్డి సారధ్యంలోని మంత్రుల బృందం శంఖుస్థాపన కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. ఆర్అండ్‌బి అతిథిగృహం, బిసిబాలికల రెసిడెన్షియల్ పాఠశాలను మంత్రుల చేతులమీదుగా ప్రారంభించారు. ఆత్మకూరులోని పంచాయతీరాజ్ అతిథిగృహానికి జిల్లా పరిషత్‌నుంచి 1.70కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.

మొత్తంగా జిల్లాలో తొలిసారిగా 5గురుమంత్రుల బృందంచే ఆత్మకూరు పట్టణంలో అట్టహాసంగా పూర్తిస్థాయిలో మంత్రుల పర్యటన విజయవంతం కావడంతో ఆత్మకూరు నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి శ్రేణుల్లో జోష్ నింపింది. ఆత్మకూరు నియోజకవర్గానికి రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సారధ్యంలో పూర్వ వైభవం వస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు శాసనసభ్యులుగా, ఉమ్మడి రాష్ట్ర మంత్రి గా ఉన్న సమయంలో ఆత్మకూరు పట్టణంలోని 100పడకల జిల్లా ఆసుపత్రి, రెవెన్యూ డివిజన్ కార్యాలయం, ఆత్మకూరు మున్సిపాల్టీ ఏర్పాటు తదితర అంశాలు ఎంతో పేరు తెచ్చాయి. మరో దపా ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ఒక నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలోనే మరోసారి ప్రాధాన్యతా స్థానం దక్కే అవకాశం ఉందని అభివృద్ధి కార్యక్రమాల పరంగా ప్రాధాన్యతను సంతరించుకోనుందని ఈప్రాంత వాసులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.



# కడలి తరంగాల్లా కదలి వచ్చిన భక్తులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. ఓ వైపు ఆదివారం భక్త జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. దాంతో ఎటు చూసినా భక్త జనులే కనబడ్డారు. ఆదివారం ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు పాతిక వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు తెలిపారు. ఇక ప్రతి ఒక్కరు టిక్కెట్లు తప్పని సరిగా కొనాలనే నిబంధనలతో కొంత రాబడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం సుమారు 7వేల మంది దర్శనం ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు.

**పెరుగుతున్న భక్తుల సంఖ్య:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఈ దివ్యక్షేత్రానికి రోజు రోజుకు వస్తున్న భక్తుల సంఖ్యగణనీయంగా పెరుగుతుంది. వేదికల మీద రాబోవు రోజుల్లో తిరుమల కన్నా శ్రీకాళహస్తి ప్రాశస్త్యం పెరుగుతుందని ఉపన్యాసాలిచ్చే నాయకులు ఆ దిశగావచ్చే భక్తులకు సదుపాయాల కల్పనలో దృష్టి పెట్టడం లేదు. పటిష్టమైన సెక్యూరిటీ వ్యవస్థ లేదు. అలా కాకుండా తిరుమల తరహాలో భక్తులు వస్తారని గొప్పలు చెప్పుకోవటం కాదు. దానికి తగిన వ్యవస్థను పాలకులు రూపొం దించాలి. అతిథులకు ఇక్కడ ఆచార వ్యవ హారాల గురించి తెలపాలి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోప తండాలుగా వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు. కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు, పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగువయనమౌతున్నారు.. దేవాదాయశాఖ స్పష్టంగా విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని ఆదేశించారు. గతంలో ధర్మకర్తల మండలి తీర్మానాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకుబడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2678 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1165, రూ.1500ల టిక్కెట్లుతో 354మంది., రూ.2500ల టిక్కెట్లు 216, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 100 మంది పూజలు జరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది.

ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 140 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 50. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిడితో కిట కిట లాడింది.

# తండ్రిని హతమార్చిన తనయుడు



**దొనకొండ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త** ప్రకాశం జిల్లా దొనకొండ మండలం ఇళ్లచెరువు గ్రామంలో ఎస్సీ పాలెంకి చెందిన పి ఏసు రైల్వే విశ్రాంత ఉద్యోగస్తుడిగా ఇంటి దగ్గర జీవనం గడుపుతూ ఉండేవాడు. కుమారుడు ఈ మరియదాసు మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వలేదని తండ్రిని చంపిన తనయుడు మద్యం మత్తులో తండ్రిని హతమార్చారు .తనయుడు తండ్రి పైడిపోగు యేసును తనయుడు పైడిపోగు మరి దాసు రంపంతో శరీరం మొత్తాన్ని గాయాలు చేసి చంపటం జరిగింది . ఈ సంఘటన ఇండ్లచెరువు ఎస్సీ పాలెంలో తెల్లవారుజామున జరిగింది. మద్యం మత్తులో తండ్రిని హతమార్చిన తనయుడు తండ్రి పైడిపోగు యేసయ్యను తనయుడు పైడిపోగు మరి దాసు రంపంతో ముఖాన్ని చెక్కేసి గొంతు కోయడం జరిగింది. గ్రామస్తుల వివరాలు మేరకు గత రెండు రోజుల నుంచి మద్యం సేవించి మత్తుగా ఉన్నాడంటూ తదుపరి మద్యం సేవించేందుకు డబ్బులు తండ్రిని అడిగితే ఇవ్వలేదని కోపంతో చెట్లను కత్తిరించు రంపం పలు రకాలుగా గాయవరచడమైనది .తక్షణమే ఆయన మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఈ కొండయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటన ఇళ్లచెరువు ఎస్సీ పాలెంలో రాత్రి ఒంటిగంట సమయంలో జరిగిందని పోలీసుల ప్రాథమిక సర్వేలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతపురం సిఐ జి.అస్సాన్, దొనకొండ ఇన్చార్జ్ ఎం శివ, డీఎస్పీ లక్ష్మీనారాయణ, పోలీస్ శాఖ సిబ్బంది ముద్దాయిని కస్టడీలోకి తీసుకొని ఆ యొక్క ఆయుధాన్ని పోలీసులు హ్యాండ్ అవర్ చేసుకోవటం అయినది.

# తిరుమల సమాచారం

## దేవుని ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి

### - తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ అన్నీ శుభాలు కలగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. ఆదివారం వేకువజామున సుప్రభాతసేవలో డాకుమహారాజ్ సినీనటి శ్రద్ధాశ్రీనాథ్, రాష్ట్రమంత్రి సవిత ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌బిష్ణోయ్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జయసూర్య, ప్రభుత్వ విప్ సుబ్బరాజు కుటుంబంతో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని వీరంతా ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎస్వీసర్వశ్రేయాస్ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లలో భాగంగా దాతలు కొన్ని పథకాలకు విరివిగా విరాళాలందజేస్తున్నారు. ఆదివారం విశాఖపట్నంకు చెందిన హెచ్‌పిసిఎల్ ఉద్యోగి పిఎస్ రవికుమార్ 10,00,116 రూపాయలు డిడిని ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్‌కు అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

ఈ విరాళాలతో మరింతమంది పేదలకు సేవచేసే భాగ్యం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

# సమన్వయంతో కార్యక్రమాలు

## - సంస్కరణల దిశగా ఇఒ, అదనపు ఇఒ అడుగులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ పవిత్రతను కాపాడేందుకు... భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పనకు నిరంతరం అధ్యయనం చేస్తూ ఆదిశగా ప్రణాళికలు రూపొందించడంలో టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కృషి చేస్తున్నారు. ఇద్దరూ వారివారి హోదాల్లో తిరుమలతిరుపతిదేవస్థానం పరిపాలనపై పూర్తిస్థాయిలో అవగాహన, సమన్వయంతో వ్యవహరిస్తుండటంతో భక్తులకు గంటల తరబడి నిరీక్షణ లేకుండా త్వరితగతిన దేవుని దర్శనం చేయించడంలో కొంతవరకు సఫలీకృతులయ్యారనే భక్తుల అభిప్రాయం. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారనేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టిలో ఉన్న ప్రధాన సమస్య. దీన్ని పూర్తిస్థాయిలో మార్పుచేసి తిరుమలకొండపై ఒక్క గోవిందనామం తప్ప మరెలాంటి పదం వినిపించడానికి వీల్లేకుండా చర్యలు తీసుకోవడంలో ఈ ఇద్దరు అధికారులు తొలి అడుగు విజయవంతమైంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత సీనియర్ ఐఏఎస్ అధికారి జె.శ్యామలరావును గత ఏడాది జూన్ 16న టిటిడి ఇఒగా నియమించింది. ఈయన బాధ్యతలు చేపట్టిన అతి తక్కువరోజుల్లోనే లడ్డూలకు కల్తీనెయ్యి వినియోగించారనే ఘటనపై కీలకంగా అడుగులేశారు. టిటిడి ఉద్యోగులు అంకితభావంతో సేవలందిస్తున్నా చిన్నపాటి తప్పిదాలతో వ్యవస్థ ఇబ్బందులుపడుతున్నట్లు గుర్తించారు. దీంతో ఉద్యోగులు, అధికారుల్లోనూ మార్పుతీసుకు వచ్చేదిశగా చర్యలు చేపట్టారు. ఇక టిటిడిలో ఎంతో కీలకమైన తిరుమల జెఇఒ/అదనపు ఇఒ పోస్టును విధి నిర్వహణలో అంకితభావం, అవగాహన కలిగిఉన్న దేవునిపట్ల విశ్వాసం ఉన్న తొలిసారిగా ఐఆర్ఎస్ హోదా అధికారి చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అవకాశం కలిగింది. ఆయన కేంద్రసర్వీసుల నుండి తిరుమలతిరుపతిదేవస్థానంలో గత ఏడాది జులై 27న బాధ్యతలు చేపట్టారు. తొలిసారిగా దేవునిసేవకు వచ్చిన ఆయన భక్తులకు సంతృప్తికర సేవలందించడమే ప్రధాన ధ్యేయమని వెల్లడించారు. ఇద్దరూ ఆ దిశగా పనిచేసుకుంటూ ఇఒగా శ్యామలరావు ఎనిమిదినెలల కాలం పాలనను, అదనపు ఇఒగా వెంకయ్యచౌదరి ఏడునెలలకాలం పాలనను చక్కగా భక్తుల సేవకే కేటాయించారు. టిటిడిలో ఈ ఇద్దరు ఇప్పుడు భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించడంపై దృష్టి సారించారు.

**- ప్రతి భక్తుడిలో సంతోషం చూడాలనే..**

ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి క్షణకాల దర్శనమ్ కోసం భారీగా తరలివస్తున్న భక్తుల్లో సామాన్యభక్తుడికి ఇబ్బంది లేకుండా వీలైనంత త్వరగా దర్శనం చేయించాలనే తపన ఆ ఇద్దరి అధికారుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. దేవుని దర్శనానంతరం తిరుగుప్రయాణంలో ప్రతి భక్తుడిలో సంతోషం చూడాలనే ఆశయం దిశగా అడుగులు వేస్తున్నారు. వీలైనంత త్వరగా సాధారణ సర్వదర్శనమ్ భక్తులకేగాక టైమ్‌స్లాట్ సర్వదర్శనం భక్తులకు కొన్నిగంటల్లోపే దర్శనం చేయించేలా చూస్తుండటంతో భక్తుల్లో ఒకింత సంతోషం వ్యక్తమవుతోంది. పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు చక్కటి అనుభవంతో అధికారులతో కలిసి సమన్వయంగా వ్యవహరించడం, ప్రణాళికలతో ముందుకు నడుస్తుండటం భక్తులకు మెరుగైన సేవలందించే దిశగా చూస్తున్నారు. లడ్డూల నాణ్యత పై భక్తులు ఆనందం చెందుతున్నారు. అన్నప్రసాదాలు రుచి, నాణ్యత పెరగడంతో 1.20లక్షల మంది భక్తులు స్వీకరిస్తున్నారు. ఎప్పుడో ఏళ్ళతరబడి అన్నదానం భవనంలో ఉన్న పాతబడిన యంత్రాలు, పరికరాలను మార్పుచేశారు.



**- తిరుమల విజన్ 2047కు అడుగులు:** కలియుగవైకుంఠం తిరుమల ఆధ్యాత్మికకేంద్రంగా పూర్తిస్థాయిలో తీర్చిదిద్దడంతోబాటు భక్తులకు అవసరమైన సౌకర్యాలు మెరుగుపరచడంలో తిరుమల విజన్ 2047ను అమలుచేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేశారు. ప్రపంచంలోనే మోడల్‌టౌన్‌గా తీర్చిదిద్దేపనులపై ఈనెల 11వతేదీ మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి కీలకంగా సమావేశమవుతున్నారు. తిరుమలలో ఇప్పటికీ తీవ్రస్థాయిలో సమస్య ఎదురవుతున్న భక్తుల వాహనాల పార్కింగ్‌కు మల్టీలెవల్ కారుపార్కింగ్‌పై, టౌన్‌ప్లానింగ్ నిబంధనల ప్రకారం అతిథి, విశ్రాంతి గృహాలు పునఃనిర్మాణం, పాతకాటేజీలు పడగొట్టి కొత్తవి నిర్మించడం, ఆర్టీసి బస్టాండులు పూర్తిగా నిర్మాణం వంటి విషయాలు చర్చించనున్నారు. ఇంకా ప్రధానంగా మార్చి మొదటివారంలో 2025-26 వార్షిక బడ్జెట్ రూపకల్పనపై టిటిడి దృష్టి సారించనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గత ఏడాది ఫిబ్రవరి ఆఖరులోనే వార్షిక బడ్జెట్‌ను 5,141.74కోట్ల రూపాయల అంచనాతో టిటిడి ధర్మకర్తలమండలి ఆమోదించిన విషయం విదితమే. ఈ ఏడాది అంతేస్థాయిలో కొంచెం ఇంచుమించుగా 5,200కోట్ల రూపాయల వరకు అంచనా ఉండవచ్చునేది టిటిడి వర్గాల్లో చర్చనీయాంశం. ఈ విషయంపై కూడా చర్చించే అవకాశంఉంది. దుకాణాలకు సంబంధించి పలు రకాల దుకాణాల లైసెన్స్‌లను డిజిటలైజేషన్ చేయనున్నారు.

# వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

## విప్ కాలవ శ్రీనివాసును కలిసిన వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు

**అనంతపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితా లో చేర్చాలనే అంశంపై వాల్మీకి, బోయ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జక్కుల శ్రీనివాసులు, వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.సి. అక్కులప్పలు అనంతపురం లోని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు స్వగృహంలో ఆదివారం కలిశారు. ఎస్టీల్లో చేర్చాల్సిన ఆవశ్యకత పై సుదీర్ఘంగా చర్చించారు. 2017 డిసెంబర్ రెండవ తారీఖున అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర క్యాబినెట్ ఎస్టీ ల్లో చేర్చాలనే అంశంపై చర్చించిన విషయాన్ని గుర్తు చేశారు. శాసనసభ ఆమోదంతో కేంద్రానికి, రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా వారికి ప్రత్యేక నివేదిక పంపడం జరిగిందని తెలియచేశారు. అనంతరం కేంద్రం నుండి వాల్మీకి బోయ ఎస్టీ పునరుద్ధరణ అంశం పై కొన్ని ప్రశ్నలు వేసి నివేదిక పంపాలని రాష్ట్రాన్ని కోరడం జరిగిందని వివరించారు. ఆ ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు త్వరితగతిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి రిజిస్టర్ ఆఫ్ జనరల్ ఇండియా వారికి పంపాలని, అలాగే ఆ ప్రశ్నలకు సంబంధించిన ఏ విధంగా సమాధానం ఇవ్వాలి అనే అంశం మీద జీవోలతో కూడినటువంటి సమాచారాన్ని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు అందజేయడం జరిగింది. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ అంశంపై తనవంతు బాధ్యత తప్పక నిర్వర్తిస్తానని సంఘం సభ్యులకు కాలవ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రస్తుతం చంద్రబాబు ఉన్నందున సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఏపీ విబిఎస్ అధ్యక్షులు మాధవయ్య ఏపీ వి బి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేశవులు భాగ్యరాజు శ్రీనివాసులు, కర్నూలు జిల్లా ఏపీ వి బి ఎస్ అధ్యక్షులు గౌరీశ్వర్ నాయుడు చిత్తూరు జిల్లా నాయకులు మహేష్ , ఈశ్వరుడు, లోకేష్, వాల్మీకి యువత పాల్గొన్నారు.



# పట్టుబడిన మధ్యప్రదేశ్ దారా ముఠా

## రూ.90 లక్షల బంగారు, వజ్రాలు, నగదు స్వాధీనం

### - ఎస్‌పి జగదీష్‌ను అభినందించిన బాధితులు



స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం చూపుతున్న ఎస్‌పి

**అనంతపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం శ్రీనగర్‌కాలనీ శివారు ప్రాంతమైన రాజహంస స్వీట్ హోమ్స్‌లోని 3 విల్లాస్‌లో జరిగిన చోరీ కేసులను అనంతపురం పోలీసులు ఛేదించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి జగదీష్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా వున్న మధ్యప్రదేశ్ ధార్ గ్యాంగ్ ఈ చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు. ధార్ గ్యాంగ్‌కు చెందిన నారు పచావర్ (చడ్‌వాడ్ గ్రామం, ధార్ జిల్లా, మధ్యప్రదేశ్), సావన్ (శాంతియ దుద్వే, ధార్ జిల్లా, మధ్యప్రదేశ్), సునీల్ (పిపాల్డిల్యా గ్రామం, ధార్ జిల్లా, మధ్యప్రదేశ్) ముగ్గురిని అరెస్ట్ చేయగా మధ్యప్రదేశ్‌కే చెందిన మహబత్, మోట్లలు పరారీలో వున్నారన్నారు. ఈ గ్యాంగ్‌లో మోస్టువాంటెడ్‌గా వున్న ప్రస్తుతం అరెస్ట్ అయిన వారిలో గ్యాంగ్‌లీడర్‌పై ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో 32 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన నిందితుల నుండి 90 లక్షల రూపాయల విలువ చేసే 59 తులాల బంగారు వస్తువులు, వజ్రాలు పొదిగిన ఆభరణాలు, 19.35 లక్షల రూపాయల నగదు, 3 ద్విచక్రవాహనాలు, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గత 22వతేదీన స్థానిక శ్రీనగర్‌కాలనీ శివారు ప్రాంతమైన రాజహంస స్వీట్ హోమ్స్‌లోని శివారెడ్డి, రంజిత్‌రెడ్డి, శివశంకర్‌నాయుడు ఇళ్లల్లో చోరీలు జరిగాయని ఇళ్లకు తాళం వేయడంతో ఎవరూ లేని సమయంలో చొరబడి దాదాపు 2.13 కోట్ల విలువ చేసే బంగారు వస్తువులు, వజ్రాభరణాలు, నగదు ఎత్తుకెళ్లారన్న ఫిర్యాదు మేరకు స్థానిక 4వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఈ చోరీలను జిల్లా ఎస్‌పి జగదీష్ సీరియస్‌గా తీసుకుని చోరీలు జరిగిన ఇళ్లల్లో క్లూస్‌టీం, డాగ్‌స్కాడ్‌లను పంపి ఆధారాలు సేకరించామన్నారు. జిల్లా ఎస్‌పి, అనంతపురం అర్బన్ డిఎస్‌పిలతో పాటు సిసిఎస్ పోలీసులు చోరీ జరిగిన ఇళ్లను సందర్శించి జరిగిన తీరుపై ఆరా తీశారన్నారు. అంతేకాకుండా ఈ చోరీ కేసులను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఛేదించేందుకు పోలీసు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. తాళం వేసిన అనంతపురం నగరంలోని శ్రీనగర్‌కాలనీ శివారు ప్రాంతమైన రాజహంస స్వీట్‌హోంలో తాళం వేసిన ఇళ్లపై రెక్కీ చేశారని ఆ విల్లాస్‌లో వున్న శివారెడ్డి, రంజిత్‌రెడ్డి, శివశంకర్‌నాయుడు ఇళ్లను టార్గెట్ చేసుకున్నారని నిందితులైన నారు పచావర్, సావన్, మహబత్, మోట్లలు గత నెల 22వతేదీ తెల్లవారుజామున ఆ మూడిళ్లకు తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారని ఆ ఇళ్లల్లో వున్న విలువైన బంగారు, వజ్రాభరణాలు, నగదు దోచుకెళ్లారన్నారు. వాటిని అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా సమాచారం వచ్చిందని జిల్లా ఎస్‌పి తెలిపారు. వెంటనే అనంతపురం అర్బన్ డిఎస్‌పి వి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో సిఐలు కనుమూరి సాయినాథ్, హేమంత్‌కుమార్, జయపాల్‌రెడ్డి, ఎస్‌ఐలు రాంప్రసాద్, రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సిబ్బంది బృందంగా ఏర్పడి ఆదివారం స్థానిక రాయల్‌నగర్ సమీపంలో అరెస్ట్ చేశారన్నారు. అందరూ పాతనేరస్తులేనని పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయన్నారు.

# రైల్వే టిసి పోస్టు కావాలంటే అయిదు లక్షలు ఇచ్చుకోవాల్సిందే!

## - పదోన్నతులలో పైరవీలు - ఆందోళనలో అభ్యర్థులు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఖాళీగా ఉన్న సిసి టిసి పదోన్నతులకు సంబంధించిన వ్రాతపరీక్ష శుక్రవారం జరిగింది. ఈ పరీక్షకు భారీగానే పైరవీలు, బేరసారాలు సాగుతుండటంతో కష్టపడి చదివి ప్రిపేర్ అయి పరక్ష వ్రాసిన అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. డివిజన్‌లోని కమర్షియల్ విభాగంలో ఖాళీగా ఉన్న కమర్షియల్ క్లర్క్ కమ్ టికెట్ కలెక్టర్ (సిసిటిసి) పోస్టులను 331/3 డిపార్ట్‌మెంటల్ కోటాలో భర్తీ చేసేందుకు సంబంధిత ఉన్నతాధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ ప్రకటన మేరకు జనరల్ కేటగిరీకి 33,ఎస్‌సి-6,ఎస్‌టి-3 చొప్పున మొత్తం 42ఖాళీలు ఉండగా ట్రాఫిక్ విభాగాలకు చెందిన 346మంది అభ్యర్థులు వ్రాత పరీక్షకు అర్హత సాధించారు. వీరికి ఈ నెల 7న శుక్రవారం స్థానిక ఎండిడిటిఐ, రైల్వే ఉన్నత పాఠశాలల్లో వ్రాత పరీక్ష నిర్వహించారు. పరీక్ష జరిగిందే తరువాయి కమర్షియల్ క్లర్ క్(సిసి) పోస్టుకు రూ.3లక్షలు, టిక్కెట్ కలెక్టర్(టిసి)పోస్టుకు రూ.5లక్షలకు పైరవీదారులు ధర కట్టారు. పోటీ దాదాపుగా 8.23నిష్పత్తి పైచిలుకు ఉండటంతో పైరవీదారులకు పండగే పండగలాగా పరిస్థితి తయారయ్యింది. ఇందుకు సంబంధించి డీల్ కుదుర్చేందుకు పర్సనల్ బ్రాంచిలో పనిచేసే ముగ్గురు వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు కమర్షియల్, ఆపరేటింగ్ విభాగాలలో పనిచేస్తున్న మరో నలుగురు సిబ్బంది, రైల్వేయేతరులైన మరో ఇద్దరు వ్యక్తుల పేర్లు ఎక్కువగా వైరల్ అవుతున్నాయి. ఈ విషయమై డిఆర్‌ఎం, అదనపు డిఆర్‌ఎం, సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు.

# జనసంద్రమైన అశ్వత్థక్షేత్రం



శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి పూజలు చేసిన దృశ్యం

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** పెద్దపప్పూరు మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన అశ్వత్థక్షేత్రం జనసంద్రమైంది. మాఘమాసం రెండవ ఆదివారం సందర్భంగా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్నానఘట్టాలతో పాటు పెన్నానదిలో మాఘస్నానాలు ఆచరించి ఆలయం ఆవరణలో స్వామివారి నైవేద్యం వండి స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు, చలువపందిళ్లు, ప్రత్యేక తాగునీటి వసతి ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్, కాశీ, నిర్వాహకులు చంద్రమోహన్‌రెడ్డి, వెన్నపూస మల్లికార్జునరెడ్డి, వాసు, శ్రీనివాస్‌రెడ్డి, రామాంజుల్‌రెడ్డి, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తాడిపత్రి ఆర్టీసి అధికారులు తిరుణాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపారు. పలువురు స్వచ్ఛంధ సంస్థలవారు భక్తులకు తాగునీరు, అన్నదాన కార్యక్రమాలను విరివిగా చేపట్టారు. ఆలయం ఆవరణలో గాజుల అంగళ్లు, దేవతామూర్తుల ఫోటోల అంగళ్లు, మిఠాయి దుకాణాలు, చెరుకు అంగళ్లు, జెయింట్‌వీల్, తదితరవి భక్తులతో కిక్కిరిసిపోయాయి.

తక్షణ కర్తవ్యం నెరవేరిస్తే,
తదుపరి కర్తవ్యం ఏమిటో సులువుగా తెలుస్తుంది.

న-బైరన్

# ఊహించిన విజయమే..

అన్నివర్గాలు ఊహించినట్లుగానే దేశరాజధానిలో కమలం వికసించింది. సుమారు రెండు దశాబ్దాల తర్వాత భారీ ఆధిక్యంతో భారతీయ జనతాపార్టీ మళ్లీ ఢిల్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. మొత్తం 70 స్థానాల్లో 48 స్థానాలను కైవసం చేసుకుని జయకేతనం ఎగురవేసింది. డబుల్ ఇంజన్ సర్కారు హామీలను ప్రజలు విశ్వసించారనే చెప్పాలి. నిత్యం కేంద్రంతో వాగ్వాదం లెఫ్టినెంట్ గవర్నర్‌తో వివాదాలతోపాటు మద్యం కుంభకోణం, జల్‌బోర్డు అవకతవకలు, యమునా వివాదం, శీష్‌మహల్ ఆరోపణలతో ఆమ్‌ఆద్మీ ప్రతిష్ట పూర్తిగా దెబ్బతిన్నదనే చెప్పాలి. ఎన్నికల్లో కేజ్రీవాల్ ఇచ్చిన హామీలపై నగర ప్రజలు అంతగా ఆకర్షితులు కాలేదనే చెప్పాలి. ఆప్‌కు చెందిన మహామహులు సైతం ఓటమి పాలయ్యారు. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సిఎం మనిశ్ సిసోడియాతోపాటు మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉందని చెప్పిన అందరూ కూడా పరాజయం పాలయ్యారు. అలాగే సుదీర్ఘకాలంపాటు జైలులో ఉన్న నేతలందరినీ ప్రజలు ఈ ఎన్నికల్లో విశ్వసించలేదనే చెప్పాలి. మరో విషయం ఏమిటంటే హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆమ్ ఆద్మీపార్టీ బోర్లాపడితే హ్యాట్రిక్ ఓటమిని సాధించి కాంగ్రెస్ పార్టీ యధాతథస్థితిని కొనసాగించింది. ఒక్క స్థానాన్ని కూడా గెలవలేక పోయింది. ఢిల్లీలో అప్పటి సీఎం షీలాదీక్షిత్ తర్వాత మరోసారి కాంగ్రెస్ పార్టీ గెలిచిన సందర్భంలేదు. అలాగే భారతీయ జనతాపార్టీ కూడా సుష్మస్వరాజ్ ముఖ్య మంత్రిగా ఉన్న కాలం తప్ప మరోసారి ఢిల్లీ పీఠం సాధించలేకపోయింది. 27 ఏళ్లుగా పార్టీ గెలుపు అవకాశాల కోసం ఎదురుచూస్తేనే ఉంది. ఈసారి కట్టు దిట్టమైన వ్యూహాలతో ప్రజల్లోకి వచ్చిన కమలనాథులు కేజ్రీవాల్ పాలనా వైఫల్యాలను ఎత్తి చూపించి స్థానిక సమస్యల పరిష్కారం, ఉచితాల వ్యూహాలతోపాటు ఒక్కఛాన్స్ ఇవ్వండి అంటూ సాగించిన ప్రచారం ఢిల్లీ ఓటర్ల గుండెల్లో నిలిచిపోయింది. దీనికి తోడు సీఎం అభ్యర్థి ఎవరు అన్న స్పష్టత లేకుండానే ఎన్నికలకు వెళ్లింది. బిజెపికి స్థానికంగా బలమైన నాయకుడు లేకపోవడాన్ని ప్రధాన అస్త్రంగా తీసుకున్న ఆప్ సీఎం అభ్యర్థిని ప్రకటించడంలో బిజెపి విఫలం అయిందని ప్రచారం చేసింది. అలాగే బిజెపి వస్తే మురికి వాడల న్నింటినీ నిర్మూలిస్తుందన్న ప్రచారంతో కూడా ముందుకు వెళ్లింది. కానీ అవేమీ కూడా ఫలించలేదని ఎన్నికల ఫలితాలు రుజువు చేసాయి. ఎన్నికల్లో కేజ్రీవాల్‌ను లక్ష్యంగా పెట్టుకుని బిజెపి ప్రచారంలో దూసుకు పోయింది. అద్దాలమేడ వివాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగారు. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసారని, ఆప్‌నేతలందరూ అవినీతిలో కూరుకుపోయారన్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లగల గడంలో విజయం సాధించిందనే చెప్పాలి. అలాగే తరచూ కేంద్రంతో కొనసాగుతున్న వివాదాలకు తోడు లెఫ్టి నెంట్ గవర్నర్‌తో వివాదాలను తారస్థాయికి తీసుకెళ్లడం కూడా ప్రజలకు ఎంతమాత్రం రుచించలేదు. కేంద్రంతో సఖ్యతగా ఉంటూ దేశరాజధాని ప్రాదేశిక ప్రాంతాన్ని అభివృద్ధిచేయాల్సి ఒదిపోయి తరచూ వివాదా లకు దిగడం కూడా ఓటర్లు ఎంతమాత్రం ఇష్టప డలేదని ఫలితాలు రుజువు చేసాయి. వీటికితోడు స్థానిక సమస్యలపైనే ఎక్కువ దృష్టిపెట్టి కమలం ముందుకు సాగింది. రోడ్ల నిర్వహణ,మంచినీటి కొరత, నగర కాలు ష్యం మౌలిక సదుపాయాల కల్పనలో ఆప్ ప్రభుత్వం విఫలం అయిందన్న వాదనను బలంగా ప్రచారం చేసింది. సమస్యలన్నింటికీ మోడీ ప్రభుత్వమే కారణ మని ఆప్ ప్రచారం చేసినా ప్రజల్లోకి మాత్రం ఆ వాదన వెళ్లలేదు. అవినీతి ఆరోపణలు, అగ్రనేతల అరెస్టులు వం టివి ఆప్‌పై బలంగా ప్రభావం చూపించాయి. ఢిల్లీ జనా భాలో 40శాతంవరకూ ఉన్న మధ్యతరగతి ప్రజానీ కాన్ని తీవ్ర అసంతృప్తికి గురిచేసాయి. ఇతర రాష్ట్రాల తరహా లోనే మహిళలకు నెలనెలా ఆర్థికసాయం బలంగా పని చేసింది. గర్భిణీలకు రూ.21వేల సాయం కూడా బిజెపికి ఓట్లను కురిపించిందనే చెప్పాలి. పూర్వాంచల్ ప్రభావం కూడా బిజెపి విజయానికి దోహదం చేసింది. దేశ రాజ ధానిలో సుమారు 20 నియోజకవర్గాల్లో వీరి ప్రభావం ఉంది. సుమారు 40లక్షలమంది ఈ ఓటర్లు ఉన్నారు. వీరికోసమే యుపి, బీహార్‌లనుంచి అగ్రనేతలందరినీ రంగంలోకి దించి ఆవర్గం ఓట్లు చీలకుండా జాగ్రత్తలు తీసుకుంది. దీనికితోడు ఆప్, కాంగ్రెస్ వేరువేరుగా పోటీచేయడం కూడా బిజెపికి కలిసొచ్చింది. అలాగే బీఎస్పీ, వామపక్షాలు, మజ్లిస్, ఆజాద్ సమాజ్ పార్టీ, ఎన్సీపీలు కూడా ఎన్నికల్లో వేరువేరుగా తలపడటం ఆమ్ ఆద్మీకి తీవ్రనష్టం కలిగించింది. ప్రత్యేకించి 60 లక్షలకు పైగా ఉన్న మహిళా ఓటర్లు ఈసారి బిజెపికి తమ మద్దతును తెలియజేసారన్నది ఈ ఎన్నికల ఫలితాలు రుజువు చేసాయి. దీనికితోడు మధ్యతరగతి వర్గానికి ఊరట నిచ్చేవిధంగా ఆదాయపు పన్ను పరిమితిని రూ.12లక్షలకు పెంచడం ఈ ఎన్నికల్లో ప్రభావం చూపించింది. దేశ రాజధానిలో మధ్యతరగతి జనాభాయే ఎక్కువ. ఈ ప్రభావం కూడా బిజెపికి కలిసొచ్చిందనే చెప్పాలి. అంతేకాకుండా వేతన జీవులకోసం ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం ఉద్యో గుల, పింఛన్‌దారుల జీతాలు, పింఛన్లు పెరుగుతుందన్న ఆశలు వేతన జీవుల్లో పెరిగాయి. అలాగే తాము అధికారంలోకి వస్తే పాతపథకాలేమీ రద్దు చేయబోమని వాటిని కొనసాగిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. సీనియర్ సిటిజన్లకు ఇచ్చిన రాయితీలు, ఆరోగ్యరంగంలో వారికిచ్చిన హామీలు కూడా పనిచేసాయి. మొత్తంగా చూస్తే హ్యాట్రిక్ కొట్టాలని భావించిన ఆమ్ ఆద్మీకి ఈ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు గుణపాఠమే చెప్పారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

చదరంగంలో మాదిరిగానే
జీవితంలో కూడా ముందుచూపు
ఎంతో అవసరం.



ఐ. జాన్సన్

చేయగలిగే శక్తి ఉన్నవాడికంటే,
చేయాలనే కోరిక ఉన్నవాడు
ఎక్కువ చేయగలుగుతాడు.



జె.ముర్రే

# ప్రజావాక్కు



## గిరిజనుల్లో పోషకాహార లోపం

**గత ఏడేళ్లుగా,** గిరిజనులు ప్రభుత్వ నిర్లక్ష్య విధానాల కారణంగాతీవ్రమైనపోషకాహారలోపసమస్యను ఎదుర్కొం టున్నారు. భారతదేశంలోని 47లక్షలమందిగిరిజన పిల్లలు తీవ్రమైనపోషకాహార లోపంతో బాధపడుతున్నారని ఐక్య రాజ్య సమితి తాజా నివేదిక తెలియజేస్తోంది. ఇది వారి మనుగడ, అభివృద్ధి, అభ్యాసం, ఉత్పాదకతను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. జనజీవన స్రవంతికి దూరంగా నివ సించే గిరిజనులలోవివక్ష,భౌగోళిక వేర్పాటువాదం, ప్రజా సేవలకు పరిమిత ప్రాప్యత, సాంస్కృతిక వ్యత్యాసాలు వంటిఇతరకారణాల వలనవారుఅవసరమైన సేవల కోసం ప్రభుత్వంపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. కాబట్టి, పోషకాహారం ఆరోగ్య సంబంధిత సేవలకోసం వారి పట్ల ప్రభుత్వబాధ్యత రెట్టింపుగావుంది.

-సి.సాయిరుత్విక్, నల్గొండ

## అమలు కాని విద్యా హక్కు చట్టం

**సమాజంలో** కొంతమంది పిల్లలు బడి బయట ఉండిపోవ డం, బాలకార్మికులుగా పనుల్లో కార్ఖానాల్లో, గనుల్లో పని చేయడం, వారిప్రవేశానికి పాఠశాల నియమ నిబంధనలు అడ్డంకి రావడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రాథమికహక్కుగా మారిన విద్యను పిల్లలందరూ పొంద డానికిగాను ఉచిత నిర్బంధవిద్యకు 'బాలల విద్యా హక్కు చట్టం2009'దేశవ్యాప్తంగా2010ఏప్రిల్ 1నుండి అమలు లోకి వచ్చింది. విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చి 16 సంవత్సరాలు అయినా ఇప్పటికీ 10 శాతం కూడా అమలుకావడంలేదన్న నేషనల్ సెంటర్ ఫర్ ప్రైమరీ స్టడీస్ వారి అధ్యయన నివేదిక ఆందోళన కలిగిస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్. శ్రీకాకుళంజిల్లా

## వేతన జీవులకు ఊరట

**వేతన జీవులకు** ఉరటనిస్తూ పన్నెండు లక్షలవరకు టాక్స్ తీసివేస్తూ కేంద్రంమధ్యతరగతి జీవులకు ఊరటనిచ్చింది. ఇది శుభ పరిణామం. అంటే దేశంలో సగటు సంపద పెరిగిందన్నమాట. ఇక రెండోవిషయంఏమిటంటే జాతీయ పత్తి మిషన్‌ను ప్రారంభించడం నది తీరా రాష్ట్రాలకు ఉరటనిచ్చేదే. ముఖ్యంగా ఛాంబల్, గోదావరి కృష్ణ తీరా ప్రాంత రాష్ట్రాలు మరింత సంపద సృష్టించబోతున్నాయి. కొన్నిరాష్ట్రాలు పత్తిని పండించడంలో పేరెన్నిక కలిగినవి.

- భారత అవినాష్, జనగామ

## వాట్సప్ ద్వారా సమస్యల పరిష్కారం

**ఆంధ్రప్రదేశ్** విద్య,ఐ.టి. శాఖల మంత్రి నారా లోకేష్ ఈ మధ్య వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర అనే నూతన పద్ధతిని ప్రవేశపెట్టారు. దీనిద్వారా ప్రజలు తమకు ప్రభుత్వ కార్యాల యాలలో పరిష్కారం కాని అనేక సమస్యలను సత్వరం పరిష్క రించేందుకే ఈవాట్సప్ పద్ధతిని అమలు పరచడం జరిగిందని ప్రకటించారు. ఇచ్చిన నంబరుకు వాట్సప్ చేయాలని పేపరులో ప్రకటన విడుదల చేసారు. సమస్య పరిష్కారం అయినదీ లేనిది తిరిగి వాట్సాప్ కాల్‌లో తెలియ జేస్తారట. ఈ పద్ధతి విజయ వంతమైతే ప్రజలకు శ్రమ, లంచాలు ఇచ్చి పనిచేయించుకునే పనితగ్గుతుంది. ఇతర రాష్ట్రాలవారు కూడా ఈవినూత్న ప్రయో గాన్ని ఉపయోగించుకోవచ్చును.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## అమెరికా...అనాగరికా!

**అమెరికా** అధ్యక్షుడి ఆలోచనలు, నిర్ణయాలు, చర్యలు అనాగరి కంగా తయారవుతున్నాయి. అవి ఆదేశాన్ని గొప్పగా మారుస్తా యో లేదో గానీ ఇతర దేశాలకు తలనొప్పిని తెస్తున్నాయి. రాజ కీయ, ఆర్థిక, భౌగోళిక స్థితుల్ని తలక్రిందులు చేసేవిగా ఉన్నాయి. ఆదేశంఎదుర్కొంటున్న సమస్యపై అధ్యక్షుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపడం అంత వరకూ అభినందనీయమే. ఒకప్పుడు వలసల్ని ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ ఆర్థికశక్తిగా మారిన దేశం వలసల్ని నేడు అరిక ట్టాలని అనుకోవడం వారి అవసరం. అందునా అక్రమంగా వచ్చి న వాళ్లని ఆపడం, వెనక్కి పంపించడంలో ఎవరికీ ఆక్షేపణ, అభ్యంతరంఉండనక్కరలేదు. కానీవారినిగొలుసులతో బంధించి, అమానవీయంగా సైనిక విమానాల్లో తరలించడం ఒకింత అతి.

-డా.డి.వి.జి. శంకరరావు, హైదరాబాద్

## వ్యక్తిగత క్రమశిక్షణే సరైన చదువు

**కళాశాలల్లో** ర్యాగింగ్ పేరుతో జరుగుతున్న అమానుష ప్రవర్త ననుఅరికట్టేందుకు యూజీసి డిక్లరేషన్ వసూలు చేయని వైద్య కళాశాలల సంజాయిషీ కోరి తిరిగి కౌన్సెలింగ్ ద్వారా సీటు ఖాయం జరిగేటప్పుడే పేరెంట్ సమక్షంలో విషయం చెప్పి వసూలు చేయడంలో బాధ్యత, భయం ఉంటాయి. కారణం డబ్బుతో పాటు క్రమశిక్షణ చర్యలు ఉంటాయి. దీనితో పాటు కళాశాలలో అడుగుపెట్టిన రోజునుండే వారికి, పేరెంట్‌కి కౌన్సెలింగ్ అవసరం. ఇక సీనియర్స్‌కి కూడా ర్యాగింగ్ విషయం లో స్పష్టంగా ఉన్నతాధికారుల ఉత్తర్వులు చెప్పాలి.

-బొల్లోజు మెఘూనాథం, విశాఖపట్నం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆకలి మరణాలకు ఏదీ పరిష్కారం!

***దేశంలో ఆకలి, పోషక ఆహార లోపంవల్ల ప్రతిరోజు 4,500 మంది పిల్లలు చనిపోతున్నారు. ఆకలితో ప్రతిసంవత్సరం 3లక్షలకుపైగా ప్రజలు మరణిస్తున్నారు. ప్రపంచ దేశాల్లోని పేద, సామాన్య ప్రజలు దేశసంపదలకు దక్కకపోవటం, భూములు, ఫ్యాక్టరీలపై హక్కులు లేకపోవటం, పాలక ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు, సంపదకేంద్రీకరణ, వెనుకబడ్డ దేశాల్లో సామ్రాజ్యవాదుల దోపిడీ, ఆధిపత్య విధానాలు, యుద్ధఘర్షణలు, పర్యావరణ కాలుష్యం, ప్రకృతి వైపరీత్యాల వల్ల పేదరికం, ఆకలి మరణాలకు కారణం. పాలకుల విధానాలకు, యుద్ధ ఘర్షణలకు వ్యతిరేకంగా ఆయాదేశాల ప్రజలు ఉద్యమించాలి.***

బొల్లిముంతసాంబ శివరావు

ఆక్స్‌ఫామ్ విడుదల చేసిన కొత్త నివేదిక ప్రకారం ప్రపంచదేశాల్లో కరవు, ఆహార కొరత, యుద్ధఘరణల వల్ల సంభవించిన ఆకలిమరణాల గురించిన వివరాలు తెలి యచేసింది. దాని నివేదిక ప్రకారం వెనకబడిన దేశాల్లో ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా దేశాల్లో ఆకలి మరణాలు ఎక్కువగా ఉన్నాయి. ఈదేశాల సహజ సంపదలను సామ్రా జ్యవాదులు, బహుళజాతి సంస్థలు దోచుకుపోవటమే అందు కు కారణంగా ఉంది. 2024-25లో ప్రపంచంలో ఆకలి వివరాలు ప్రకారం ప్రతిరోజు 73కోట్ల, 30లక్షల మంది ఆక లితో అలమటిస్తున్నారు. 280 కోట్లమంది ప్రజలు ఆరోగ్య కరమైన ఆహారం పొందలేకపోతున్నారు. వీరు ప్రపంచ జనాభాలో 35శాతంగా ఉన్నారు. తక్కువ ఆదాయ దేశాల్లో 71.5శాతం మంది ప్రజలకు పుష్టికరమైన ఆహారంఅందటం లేదు. అధిక ఆదాయదేశాల్లో వీరి సంఖ్య 6.3శాతం మాత్ర మే. 2024లో గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ప్రకారం 36 దేశా ల్లో ఆకలిరేటు తీవ్రస్థాయిలోఉంది. పిల్లల మరణాలలో సగం పోషకాహార లోపంకారణంగా ఉంది. ప్రతిసంవత్సరం 90 లక్షలమంది పిల్లలు ఆకలి సంబంధిత కారణాలతో మరణిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది 5 సంవత్సరాల లోపు పిల్లలే. అనేక దేశాల్లో ఆకలి మరణాలు పెరుగుతూ ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి నాలుగు సెకన్లకు ఒకరు ఆకలితో మరణిస్తున్నారు. 2021లో ఆహార సంక్షోభంలో 15.5 కోట్ల మంది చిక్కుకున్నారు. తినటానికి తిండిలేక, ఆకలికి తట్టుకోలేక ప్రతినిమిషం 11మంది చనిపోయారు. కరోనా వైరస్ కంటే అత్యంత ప్రమాదకరంగా ఆకలి బాధ ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నది. 2020లో కరవు పరిస్థితులు ఎదుర్కొన్న వారి సంఖ్య కంటే నేడు ఆరురెట్లు పెరిగిందని ఆక్సాఫామ్ నివేదిక వెల్లడించింది. కరోనా సంక్షోభం, ఆర్థిక పతనం, ప్రకృతివైపరీత్యాలు కలిపి 5లక్షల 20 వేలమందికి పైగాప్రజల ఆకలి చావులకు కారణమైందని ఆక్స్‌ఫామ్ నివే దిక తెలిపింది. ప్రజలు ఆకలి చావుల బారినపడుతున్నా, ఇదే సమయంలో ప్రపంచ సైనిక వ్యయం 51బిలియన్ డ్డాలర్లకు పెరిగిందని పేర్కొంది. కోవిడ్ వల్ల పెరుగుతున్న ప్రపంచ అసమానతల కారణంగా 50 లక్షలమందికిపైగా ప్రజలు తీవ్ర పేదరికంలో కూరుకుపోయారు. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఆహార ధరలు పెరిగాయి. ఇదిప్రజలపై తీవ్రప్రభావం చూపింది. ఇదే సమయంలో 2019 నుండి ప్రపంచంలోని 12వందల అతి పెద్దకంపెనీల ఆస్తులు 56 శాతం పెరిగాయి. ఆఫ్రికాలో కరువు ఆకలిఆఫ్రికాలోని కొన్ని దేశాలు, ప్రాంతాలు తీవ్రమైన కరవు, ఆకలి సమస్యను ఎదుర్కొంటున్నాయి. కెన్యా, నైజీరియా, ఇథియోపియా, సోమాలియా తదితర ఆఫ్రికా దేశాల అంతటా 40 ఏళ్లలో చూడని అత్యంత ఘోరమైన ఆహారసంక్షోభంలో ఉన్నాయి. కుటుంబాలు ఆహారం కోసం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రు వదలలేక వదలివలసపోతున్నారు. పిల్లలను పాఠశాల కు పంపకుండా కుటుంబ అవసరాల రీత్యా పనులకు పంపుతున్నారు, లేదా భిక్షాటన చేయిస్తున్నారు. పాలకుల ప్రజావ్యతిరేక విధానాల వలన సంపద కొద్ది మంది వద్ద పోగుపడటం, పేదరికం పెరగటం, సంవత్సరాల తరబడి వర్షాభావ పరిస్థితులు, పంటలు విఫలం కావటం, పశు వులు చనిపోవటం ఆఫ్రికాలో కరవు ఆహార సమస్యకు, ఆకలి మరణాలకు కారణం అయ్యాయి. ఆఫ్రికాలో1.4 (100కోట్ల, 40 లక్షలు)బిలియన్లకుపైగా ప్రజలు ఉన్నారు. వీరిలో22కోట్ల, 60 లక్షలమంది ఆకలితో అలమటిస్తున్నారు. ప్రపంచంలోని 30 పేదదేశాల్లో 27దేశాలు ఆఫ్రికాలోనే ఉన్నాయి. ఆఫ్రికాలో అత్యంత పేదరికం, ఆకలితో ప్రభా



వితమైన దేశాలు సహరాకు దక్షిణాన ఉన్నాయి. ఇక్కడ ప్రతినలుగురిలో ఒకరు ఆకలితో అలమటిస్తున్నారు. ప్రపంచ ఆహార కార్యక్రమం గుర్తించిన 10దేశాల్లో అత్యధికసంఖ్యలో ప్రజలు ఆహార అభద్రతను ఎదుర్కొంటున్నారు. ఇందులో 5 దేశాలు ఆఫ్రికాలోనే ఉన్నాయి. 2022 గ్లోబల్హ్యాంగర్ ఇండెక్స్ ప్రకారం తీవ్రమైన కరవు ఉన్న 54 దేశాల్లో 37 దేశాలు ఆఫ్రికాలోనే ఉన్నాయి. మధ్య దక్షిణాఫ్రికాలోని 12 దేశాల్లో 45.5 మిలియన్ల ప్రజలు, తూర్పుఆఫ్రికాలోని 9 దేశాల్లో 43.6 మిలియన్ల ప్రజలు, పశ్చిమ ఆఫ్రికా సాహె ల్లోని 16 దేశాల్లో 30.4 మిలియన్ల ప్రజలు కరవు పరిస్థి తుల్లో ఉన్నారు. సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, చాడ్, డెమో క్రటిక్ రిపబ్లిక్ ఆఫ్కాంగో, మడగాస్కర్ దేశాలు ప్రపంచ ఆరోగ్య సర్వేప్రకారం ఆందోళనకరమైన ఆకలిస్థాయిలో ఉన్నాయి. నైజీరియాలో 24.5 మిలియన్ల మందికి తిన టానికి సరిపడా ఆహారంలేదు. కెన్యాలో 5లక్షల, 20 వేల మంది కరవు వాతపడ్డారు. డిసెంబర్ 2023 నాటికి సోమాలియా కరవు అంచున ఉంది. 80లక్షల, 30వేల మంది ఆహార అభద్రత అధ్వాన స్థాయికిచేరింది. పేదరికం, కరువు, ఆహార కొరత వల్ల పోషకాహారం లభించక పిల్లలకు అనేక సమస్యలు ఎదురౌతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన కనీస అవసరమైన ఆహారం కూడా ఆఫ్రికాలోని 10మంది పిల్లల్లో 9 మందికి అందటంలేదు. రోజుఐదుగురి లో ఇద్దరు భోజనానికి దూరంగా ఉన్నారు. వయస్సుకు అనుగుణంగా ఎదుగుదల లేకపోవటంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులవల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. ఆహారలేమి కార ణంగా ప్రతి 3 సెకన్లకు ఒక పిల్లవాడు, రోజుకి10 వేల మంది చనిపోతున్నారు. ఆఫ్రికా దేశాలు కరవుకి, ఆకలికి నిలయంగా ఉన్నా, ఆసియాలోనే ఎక్కువమంది ఆకలితో, పోషకాహార లోపంతోఉన్నారు. ప్రపంచంలో పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో 64శాతం మంది ఆసియాలోనే ఉన్నా రు. ఆసియాలోని 519.6మిలియన్ల పెద్దలు, పిల్లలు చాలా తక్కువ ఖర్చుతో జీవిస్తున్నారు. వీరు ఆసియా మొత్తం జనాభాలో 12 శాతం. దక్షిణాసియాలో పోషక ఆహార లోపంలో గ్లోబల్ హంగర్ ఇండెక్స్ స్కోరు ప్రకారం 30.9 శాతం ఉంది. ఇది తీవ్రమైన ఆకలిని సూచిస్తుంది. అత్యధిక మంది పోషకాహార లోపం, ఆకలితో ఉన్నారు. ప్రపంచంలో 15కోట్ల, 80లక్షల మంది కుంగిపోయిన పిల్లలు ఉంటే, వీరిలో 8,30,60,000 (55శాతం) మంది ఆసియాలోనే ఉన్నారు. (యూనిసెఫ్, వరల్డ్ బ్యాంకుగ్రూపు 2018). దక్షిణ ఆసియా అంతట తీవ్రమైన రక్తహీనత కారణంగా ప్రసవ సమయంలో ప్రతిరోజు 25 వేలమంది మహిళలు చనిపోతు న్నారు. ఆఫ్ఘనిస్తాన్, గాజాలో(పాలిస్తీనియా) దురాక్రమణ యుద్ధాలకు, ఘర్షణలకు ఆహార కొరతకు లక్షలాది మంది ప్రజలు చనిపోయారు. ఆకలిసూచిలో భారతదేశం పరిస్థితి దారుణంగా ఉంది. 2022లో 121 దేశాల్లో భారత్ 107 స్థానంలో ఉంది. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్లు భారతదేశం కన్నా ముందు ఉన్నాయి. ప్రపంచంలో అత్య ధిక సంఖ్యలో కుంగిపోయిన పిల్లలున్న దేశం భారత్. దేశంలోని మొత్తంపిల్లల్లో 46.8 మిలియన్లు కుంగుబాటుతో బాధపడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా కుంగిపోయిన పిల్లల్లో వీరుమూడవ వంతుగా ఉన్నారు. దేశంలో కౌమార దశలో( 15-19 సంవత్సరాల వయస్సు) బాలికలలో రక్త హీనత 56శాతం ఉంది. భారత్లో చైల్డ్ విస్టింగ్రేటు 19.3 శాతంతో ప్రపంచంలోనే అత్యంత తీవ్ర సమస్యగా ఉంది. దేశంలో ఆకలి, పోషక ఆహార లోపంవల్ల ప్రతిరోజు 4,500 మంది పిల్లలు చనిపోతున్నారు. ఆకలితో ప్రతిసంవత్సరం 3లక్షలకుపైగా ప్రజలు మరణిస్తున్నారు. ప్రపంచ దేశాల్లోని పేద, సామాన్య ప్రజలు దేశసంపదలకు దక్కకపోవటం, భూములు, ఫ్యాక్టరీలపై హక్కులు లేకపోవటం, పాలక ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు, సంపదకేంద్రీకరణ, వెనుకబడ్డ దేశాల్లో సామ్రాజ్యవాదుల దోపిడీ, ఆధిపత్య విధానాలు, యుద్ధఘర్షణలు, పర్యావరణ కాలుష్యం, ప్రకృతి వైపరీత్యాల వల్ల పేదరికం, ఆకలి మరణాలకు కారణం. పాలకుల విధానాలకు, యుద్ధఘర్షణలకు వ్యతిరేకంగా ఆయాదేశాల ప్రజలు ఉద్యమించాలి. ●

# వన్యప్రాణుల రక్షణ ఎవరి బాధ్యత?

డాక్టర్ మోటె చిరంజీవి

వన్యప్రాణుల సంరక్షణ అనేది వృక్ష జంతు జాతులను వాటి ఆవాసాలను రక్షించే పద్ధతి. వన్యప్రాణులు ప్రపంచ పర్యావరణ వ్యవస్థలకు అంతర్భాగం. ప్రకృతి ప్రక్రియలకు సమతుల్యత స్థిరత్వాన్ని అందిస్తాయి. వన్య ప్రాణుల సంరక్షణ లక్ష్యం ఈ జాతుల మనుగడను నిర్ధారిం చడం, ఇతర జాతులతో స్థిరంగా జీవించడంపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా సాధ్యమవుతుంది. వన్య ప్రాణులకు రక్షణ కరవైంది. ఫలితంగా రోజురోజుకూ అవి కనుమరుగవుతున్నాయి. ధనార్జనే ధ్యేయంగా ఏజెన్సీ గ్రామా ల్లో వేటగాళ్లు ఉచ్చులు, విద్యుత్‌తీగలు అమర్చి అడవిజంతు వులను వధిస్తున్నారు. అనంతరం గుట్టుచప్పుడు కాకుండా వాటి చర్మం, మాంసాన్ని పట్టణ ప్రాంతాలు, శివారుల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఎవరైనా సమాచారం ఇస్తేనే పట్టుకుంటున్నారని, మరి కొందరు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నా యి. వన్యప్రాణుల సంరక్షణకు కఠిన చట్టాలున్నా అవి అమ లుకు నోచుకోవడం లేదనే విమర్శలున్నాయి. వేటగాళ్లఉచ్చు లో పడి వన్యప్రాణులు విలవిల్లాడుతున్నాయి. పంటల కోసం అవి వస్తుండడంతో వేటగాళ్ల ఉచ్చులు, విద్యుత్ తీగలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో కొండగొర్రె, అడవి పందులు, దుప్పులు, కుందేళ్లు, కొండముచ్చులు వంటి అడవి జంతువులు మృత్యువాత పడడంతో గుట్టు చప్పుడు కాకుండా మాంసాన్ని మైదానప్రాంతాల్లోని రహస్య ప్రదేశా లకు తీసుకొచ్చి కిలో రూ. 500 నుంచి రూ. వేయివరకు విక్రయిస్తున్నారు. వన్యప్రాణుల వేట యధేచ్ఛగా కొనసాగు తోంది. బయటి ప్రాంతాల నుంచి కొందరు వేటగాళ్లు తుపా కులు వేసుకుని అడవిలో సంచరిస్తూ, వన్యప్రాణుల పాలిట



యమకింకరులు అవుతున్నారు. వన్యప్రాణులను సంరక్షించ డానికి అనేక చట్టాలున్నాయి. వన్యప్రాణులను రక్షించడానికి భారత పార్లమెంటు 1972లో వన్యప్రాణుల (రక్షణ)చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం వన్యప్రాణుల రక్షణ, సంరక్షణ, నిర్వహణకు సంబంధించిన నిబంధనలను కలిగిఉంది. అందు లో ముఖ్యంగా అడవి జంతువులు, పక్షులు మొక్కలకు రక్షణ కల్పించడం ఈ చట్టం ప్రధానలక్ష్యం. కొన్ని ప్రాంతా లను అభయారణ్యాలు లేదా జాతీయ ఉద్యానవనాలుగా ప్రకటించాలి. అడవి జంతువుల వేటను చట్టం నిషేధిస్తుంది. కొన్ని చట్టాలను చూసినట్లయితే భారతదేశ వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972, అటవీ, పక్షుల, జంతువుల భద్రతా చట్టం- 1912, భారతీయ ఏనుగుల భద్రతచట్టం-1879, బెంగాల్ ఖడ్గమృగ చట్టం 1932, మద్రాసు అటవీ ఏనుగుల చట్టం 1873, అసోం ఖడ్గమృగ భద్రత చట్టం 1954, ఇవేకాక ఆదేశిక సూత్రాల్లోని 48వ ప్రకరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వన్య ప్రాణులను సంరక్షించాలని పేర్కొంది. అదే విధంగా 51బి ప్రకారం వన్యప్రాణుల సంరక్షణపౌరుల ప్రాథమిక విధిగా పేర్కొంది. 42వ సవరణ ద్వారా వన్య ప్రాణుల సంరక్షణ రాష్ట్రజాబితా నుంచి ఉమ్మడి జాబితా లోకి మార్చారు. జంతువుల, పశువుల ఆవాసాలను సంరక్షిం చడం, అంతరించిపోతున్న జాతులను సంరక్షించడం, అక్రమ వేటను నివారించడం, జంతువులే మన దేశ భవిష్యత్తు అని భావించడం. జంతువులు మన జీవితంలో ఒక భాగం. ప్రజలు వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాటికి హాని కల్పిస్తున్నారు. దీని నివారించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. కానీ ప్రతి పౌరుడిగా మనం ముందడుగు వేసి మన కర్తవ్యాన్ని నెరవేర్చినప్పుడే వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమవుతుంది. అందుకే వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతగా భావించినప్పుడే వాటిని సంరక్షించగలం. ●

# సంపద అశాశ్వతం.. జ్ఞానం శాశ్వతం



మేకిరి దామోదర్

ప్రతి బిడ్డ పుట్టినప్పుడు విశ్వ మానవుడే. మనమే జాతి, మతం, ప్రాంతం, కులం, తక్కువ, ఎక్కువ లాంటి సంకుచిత పరిధుల్లోకి కుదించి చిన్నవాడిని చేస్తాం. మంచి విద్య వారిని మళ్లీ విశ్వమానవుల్ని చేస్తుంది. భారతదేశ వ్యాప్తంగా సు మారు 26కోట్లకు పైగా పాఠశాల విద్యార్థులున్నారు. వారిలో60 శాతం సర్కారీబడుల్లోనే చదువుకుంటున్నా రు. వారికి నాణ్యమైన విద్య అందక పోతే మన దేశ భవిష్యత్తు ఏంకావాలి?. ఈ ఆలోచన పాల కుల్లో ఉన్నట్లైతే సర్కారీ విద్యను గాడిన పెట్టవచ్చు. దానికి కావల్సిందల్లా ప్రభుత్వాలు ప్రతి ఆర్థికసంవత్సరంలో విద్యా రంగం మీద సరైన శ్రద్ధవహించడం, నిధులు వెచ్చించడం తో నిపుణత, సృజనాత్మకత, ఉత్పాదకతల్లో సాటిలేని మేటి మానవ వనరులు సిద్ధమవుతాయి. వాటి ద్వారా దేశ ఆర్థిక పురోగమనం వేగవంతమవుతుంది. ప్రగతిశీల ఫలాలపంపిణీ సమంగా జరిగి జనజీవన ప్రమాణాల మెరుగుదల సాధ్య పడుతుంది. కానీ ఇందుకు భిన్నంగా మన దేశంలో చదు వులు భావితరాల సహజనైపుణ్యాన్ని హరిస్తున్నాయి. సంవ త్సరం తిరిగే సరికే విద్యార్థుల పై తరగతులకు వెళ్తున్న ప్పటికీ, అత్యధిక అభ్యసన సామర్థ్యాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడిఅక్కడే అన్నట్లుగా అఘోరిస్తున్నాయి. పునాది డొల్లైతే ఎంతపెద్ద భవనమైనా పేక మేడలా కూలిపోతుంది. ప్రాథమిక విద్యలో పిల్లలు వెనుకబడితే వారి ఎదుగుదలకు అదే ప్రధాన అవరోధమవుతుంది. మరోవైపు తల్లిదండ్రులు, సమాజం పిల్లల చదువుల పేరిట వారిని ప్రైవేట్, కార్పొరేట్ పంజరాల్లోకి నెట్టేస్తున్నారు. పిల్లలు ప్రయోజకులుకావాలని, జీవితాలు వెలిగిపోవాలని తల్లిదండ్రులు కోరుకోవడం సహ జమే. కానీ ఆ యావలో ప్రాధాన్యాలు మర్చిపోతున్నారు. మార్కులు, ర్యాంకులు, కెరీర్ అంటూ పిల్లలను ఒత్తిడికి గురి చేస్తున్నారు. తాము సాధించలేని లక్ష్యాలన్నింటిని వారిపై రుద్దేస్తున్నారు. పిల్లలందరి శక్తి సామర్థ్యాలు ఒకేలా ఉండవు. ముఖ్యమైన ఈ విషయాన్ని మరిచిపోయి ఇత రులతో పోలుస్తూ, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారు. పిల్లలు ఆడుతూ పాడుతూ చదువుకోవాలి. స్వేచ్ఛగా స్వతం త్రంగా ఎదగాలి. చదువునైనా, కళనైనా, ఆటనైనా వారి ఇష్టాఇష్టాలను బట్టి నేర్పించాలి. తల్లిదండ్రులు ముఖ్యంగా గమనించాల్సిన అంశం ఏమిటంటే పిల్లల్ని పెంచే అవకాశం ఎవరికైనా ఒక్కసారే వస్తుంది. అక్కడ పొరపాటు జరిగితే సరిదిద్దుకునే ఛాన్స్ ఉండదు. అందుకని ఆ పరిస్థితి రాకుం డా చూసుకోవాల్సిన బాధ్యత నేటి సమాజం, తల్లిదండ్రుల పై ఎంతో ఉంది. ఇక్కడ అజ్ఞానాన్ని పారద్రోలి ప్రగతిశీల ఆలోచనలకు పాదుగొల్పడం, నవతరానికి నవీన నైపుణ్యా



లను అలవర్చడం చదువు లక్ష్యం. అంతేకాదు జీవితం పట్ల ఆశావహ దృక్పథాన్ని, జీవన గమనాన్ని నిర్దేశించుకునే తెలి విని, దానిని చేరుకునే దృఢచిత్తాన్ని భావితరానికి అందిం చడం విద్య పరమార్థం. కానీ దేశీయంగా జరుగుతున్నది ఏమిటి? మూస పాఠాలు, బండ బోధనా పద్ధతులకు తోడు ర్యాంకుల ఉన్మాద రేసులో విద్యార్థులు మానసికంగా కుంగిపోతున్నారు. పిల్లల సహజ ప్రతిభను గాలికొదిలి, మార్కులు, గ్రేడుల రేసులో ఒత్తిడికి గురి చేయడం వల్ల నిస్సహాయ స్థితికిలోనై మరణాలకు పాల్పడుతున్నారు. ఇలా జాతీయ నేర గణాంక సంస్థల లెక్కల ప్రకారం 2013లో దేశవ్యాప్తంగా ఆరున్నర వేల మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పదేళ్ల వ్యవధిలో అటువంటి అభాగ్యుల సంఖ్య అంతకంతకు రెట్టింపు కావడం మన విద్యా వ్యవస్థ వైఫల్యాన్ని కళ్లకు కడుతుంది. వాస్తవంగా మానవ వికాస పరిణామక్రమంలో మనిషి ఆలోచనా విధానం అనేకమార్పు లు చెందుతూ వచ్చింది. ఆదిలో ఆకలి తీరితే చాలనుకున్నా డు. తర్వాత ఉండడానికి గూడు, ఒంటిమీద బట్టను కోరు కున్నాడు. ఆ కోరికల చిట్టా నెమ్మదిగా ఆస్తులు కూడపెట్ట డం వరకు చేరింది. చివరికి జీవితమంటే ధనం సంపాదిం చడం కోసం అన్నట్లయింది. ఏ జ్ఞానంతో అయితే మానవ జీవితం వికాస పరిణామం చెందిందో ఆ జ్ఞానం మరుగున పడిపోయింది. జ్ఞానమే అసలు సంపదనే వాస్తవ ఉనికిని కోల్పోయింది. పౌరులందరూ నాణ్యమైన జీవితాలు గడప గలడమే దేశ ప్రగతికి నిజమైన కొలమానం. ప్రజలు ఆరో గ్యంగా, ఆనందంగా, గౌరవప్రదంగా జీవించాలంటే తలసరి ఆదాయాల్లో అసమానతలు సమసిపోవాలన్నది నిర్వివాదాం శం. అలాంటి వాస్తవిక సమ్మిళిత, సుస్థిరాభివృద్ధికి భరత జాతి ఎప్పుడు నోచుకుంటుంది?. విద్యారంగం మీద ప్రభు త్వాలు సరైన బడ్జెట్ కేటాయించి, శ్రద్ధవహిస్తూ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నాణ్యమైన ఉచిత విద్యను అందించి నప్పుడే అది సాధ్యపడుతుంది. మన దేశంలో 75ఏళ్ల ప్రజా పాలనలో విద్యపై చేసే ఖర్చు నానాటికి తెగ్గోసుకుపోతుంది. అంతేకాదు నాణ్యమైన ఉచిత విద్యను పొందడం రాజ్యాం గం ప్రజలకు కల్పించిన హక్కు. విద్యను అంగడి సరుకుగా చేశాక విలువలు, జ్ఞానసంపద అర్థమే మారిపోతోంది. సర్కా రీ విద్యపై పాలకుల మాటలు నీటిపై రాతలుగా మారు తున్నాయి. ఈ తీరు మారాలి. ఈ దేశం బాగుపడాలంటే విద్యాలయాలు వ్యాపార కేంద్రాలుగా మారకుండా విజ్ఞాన కేంద్రాలుగా బాసిల్లాలి. అప్పుడే విలువ ఆధారిత బోధన సాధ్యమవుతుంది. ఇలా విలువ ఆధారిత విద్యతోనే మంచి సమాజం నిర్మాణం అవుతుంది. ఈ రోజుల్లో మంచి వ్యక్తుల అవసరం ఎంతో ఉంది. మంచి వ్యక్తులను నిర్మించే కర్మాగారాలైన విద్యాలయాల వల్లనే సాధ్యం. "ప్రపంచాన్ని మార్చగల గొప్ప ఆయుధం విద్య ఒక్కటే."విద్యను నిర్లక్ష్యం చేస్తే, దేశం నిర్లక్ష్యానికి గురవుతుంది. విద్య జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందిస్తుంది. నాణ్యమైన జీవితాన్ని గడపడానికి ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ●

10-2Pg5.qxd:10-2Pg5.qxd 1/1/02 6:14 AM Page 1



# ఇంకా తేలని ఢిల్లీ సీఎం!

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా భేటీ

### రాజస్థాన్, మధ్యప్రదేశ్ వ్యూహామే మళ్లీ?



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బిజెపి ఇపుడు ప్రభుత్వం ఏర్పాటు కసరత్తుల్లో మునిగిపోయింది. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై ముమ్మరకసరత్తులుప్రారంభించింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా భేటీ అయ్యారు. సాయంత్రం బిజెపి విజయోత్సవ వేడుకల అనంతరంప్రధానిమోడీ సహా పలువురు కీలక నేతలు ఇదే అంశంపై చర్చించగా తాజా భేటీ కీలకప్రాధాన్యం సంతరించుకుంది. కొత్త సీఎం ఎంపిక విషయంలో అనేక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని కమలనాథులు పలువురు సీనియర్లపేర్లను పరిగణనలోనికి తీసుకుంటున్నారు. సీఎం ఎంపిక విషయంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో అనుసరించిన రాజకీయ వ్యూహం ఢిల్లీకి మినహాయింపేమీ కాదన్న అంచనాలు కూడా పెరిగాయి. ఇప్పటికే ఈ పదవిరేసులో మాజీ సీఎం కేజ్రీవాల్‌ను మట్టికరిపించిన సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ సీఎం కుమారుడు పర్వేష్‌సింగ్ వర్మ సతీశ్ ఉపాధ్యాయ్, విజయేందర్‌గుప్తా, ఆశిష్ సూద్, పవన్‌శర్మ వంటి పలువురు నాయకుల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. ప్రజలకు పెద్దగా పరిచయంలేని కొత్తనేతలకు సిఎం పదవిని కగట్టబెట్టిన చరిత్ర బిజెపికి ఉంది. అందువల్ల ఎవరి పేరును ఖరారు చేస్తారన్నది ఉత్కంఠగా ఉంది. పూర్వాంచల్ నేపథ్యం కలిగిన ఎమ్మెల్యే, సిక్కు లేదా మహిళలను కూడా పరిగణనలోనికి తీసుకుంటారు. గతంలో సంఘటనలను పరిశీలిస్తే 2023లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, గత ఏడాది ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాక అభ్యర్థులను ఒక్కసారిగా మార్చేసారు. మధ్యప్రదేశ్‌లో మోహన్ యాదవ్; రాజస్థాన్‌లో భజన్‌లాల్‌శర్మ, ఒడిశాలో మోహన్ చరణ్ మాఝీలను సీఎం పదవులు వరించాయి. ఇదే క్రమంలో ఢిల్లీ కూడా మినహాయింపు కాదని అంటున్నారు. ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ మాట్లాడుతూ సీఎం అభ్యర్థి ఎంపికపై పార్టీ కేంద్ర నాయకత్వమే నిర్ణయిస్తుందని చెపుతున్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేందరూ తమకు కేటాయించిన బాధ్యతలని నిర్వర్తించగలిగిన వారేనన్నారు. కొత్తసీఎంగా ఎవరిని ఎన్నుకున్నా ప్రధాని నరేంద్రమోడీ అమెరికా పర్యటన ముగించుకుని వచ్చాకే ప్రమాణస్వీకారం ఉంటుందని బిజెపి హైకమాండ్ చెపుతోంది. ఈలోపు కొత్తనేతను ఎంపికచేయడం, కేబినెట్ బెర్త్‌లకు సీనియర్లు జూనియర్ల ఎంపిక వంటివి కూడా పూర్తి చేస్తారని సమాచారం.

# హత్యకేసు ఖైదీని విడుదల చేయాలని రాష్ట్రపతి పేరిట బోగస్ లేఖ


### సహారాన్‌పూర్ జైలు అధికారుల దర్యాప్తు



**సహారాన్‌పూర్(యుపి), ఫిబ్రవరి 9:** ఒక హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీని విడుదల చేయాలంటూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము పేరిట ఒక లేఖ జిల్లా జైలు అధికారులకు రావడంపై ఇపుడు అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ సంఘటనపై జిల్లా జైలు అధికారులు పోలీసులకు ఫిర్యాదులుచేయడంతో జనక్‌పురి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదుచేసారు. సీనియర్‌జైలు సూపరింటెండెంట్ సత్యప్రకాష్ ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. అయితే ఈ ఉత్తర్వులు బోగస్ అని రాష్ట్రపతి పేరును దుర్వినియోగంచేస్తూ ఈ లేఖలు విడుదలచేసారని తేలింది. బోగస్ ఉత్తర్వులను జారీచేసి ఖైదీ అజయ్‌ను విడుదలచేయాలని రాసారనితేలింది. ఈ లేఖలో రాసిన ఖైదీ అజయ్ హత్యకేసులో నిందితుడని జైలు అధికారులు వివరించారు. ప్రెసిడెంట్స్ కోర్టు పేరిట వచ్చిన ఈలేఖను ముందు అధికారులు అనుమానించారు. పరిశీలన తర్వాత రాష్ట్రపతి భవన్‌లో ఇలాంటి కోర్టులనేవి ఉండనే ఉండవని చెప్పారని సత్యప్రకాష్ చెప్పారు. కొందరు బోగస్ వ్యక్తులు అధికారులను తప్పుదారి పట్టించేందుకు ఇలా నకిలీ ఉత్తర్వులు జారీచేసారన్నారు. ఈ లేఖను తీవ్రంగా పరిగణించిన జైలు అధికారులు పోలీసులకు తెలిపారు. ఇందుకు సంబంధించి జనక్‌పురి పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదుచేసారు. గుర్తుతెలీని వ్యక్తులు రాసిన లేఖగా నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ అధికారులు తెలిపారు.

# నమీబియా జాతిపిత సామ్‌నుజోమా కన్నుమూత

**విండ్‌హాక్(నమీబియా), ఫిబ్రవరి 9:** స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత నమీబియాకు మొట్టమొదటి అధ్యక్షుడుగా పనిచేసిన సామ్‌నుజోమా 95యేట కన్నుమూసారు. రాజధాని విండ్‌హాక్‌లోనే ఆయన తుదిశ్వాస విడిచనట్లు ప్రభుత్వం ప్రకటించింది. దక్షిణాఫ్రికానుంచి స్వాతంత్ర్యం సాధించేందుకు నుజోమా సుదీర్ఘకాలం పాటు స్వాతంత్ర్యోద్యమం నడిపారు. 1990లో స్వాతంత్ర్యం కోసం అని నమీబియా విముక్తి పోరాటాన్ని ప్రారంభించారు. ఈ పోరాటాన్నే వాయవ్య ప్రజానీకం సంస్థ(సౌత్‌వెస్ట్‌పీపుల్స్ ఆర్గనైజేషన్ స్వాపో)స్థాపించి పోరాటాన్ని కొనసాగించారు. స్వాతంత్ర్యం తర్వాత నుజోమా 1990నుంచి 2005 వరకూ దేశ అధ్యక్షుడుగా కొనసాగారు. గడచిన మూడు వారాలుగా నుజోమా అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రిలో చేరారు. చికిత్సపొందుతూనే కోలుకోలేకపోవడంతో ఆయన తుదిశ్వాస విడిచారని ప్రస్తుత నమీబియా అధనయక్షుడు నాంగోలో ఎంముంబా ఒక ప్రకటన విడుదలచేసారు. నమీబియాకు జాతిపిత అని ఆయన అందించిన సేవలు నేటితరం, భావితరానికి స్ఫూర్తిదాయకమని ప్రస్తుత అధ్యక్షుడు ప్రకటించారు. 2005లో పదవినుంచి దిగిపోయినాకూడా పార్టీని నడిపించారు. 2007వరకూ నడిపించిన అధికార స్వాపో పార్టీకి చీఫ్‌గా వ్యవహరించారు. నుజోమా భార్య కోవాంబో తియోపోల్డిన్ కాట్జిమునేకు కూడా 91 ఏళ్లు. ప్రస్తుత అధ్యక్షుడు ఎంబుంబా నుజోమా నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. దక్షిణాఫ్రికానుంచి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశంలో శాంతిసుస్థిరతను నెలకొల్పేందుకు విశేషకృషి చేసారు. 1990వరకూ దక్షిణాఫ్రికాలో మైనార్టీ శ్వేతజాతీయుల పాలనలోనే నమీబియాకూడా మగ్గిపోయింది. మహిళలు, చిన్నారుల హక్కులు విశేషకృషి చేసారు. పెళ్లికిముందు జన్మించిన శిశువులకోసం తల్లితండ్రులకు మెయింటెనెన్స్ అలవెన్సులు ఇచ్చే విధానం తీసుకువచ్చారు. నమీబియా ఉపాధ్యక్షుడు నెటుంబో నందిఎన్‌డైట్‌వాహ్ వచ్చే మార్చిలో అధ్యక్షుడు కాబోతున్నారు. ఈ సందర్భంగా ఆయన కూడా మాట్లాడుతూ దేశవిముక్తిపోరాటంలో నుజోమా సేవలు ఎన్నితరాలయినాసరే విస్మరించలేమని పేర్కొన్నారు. కాగా నుజోమా మృతికి ఆఫ్రికన్‌యూనియన్ కమిషన్ ఛైర్మన్‌మౌస్సా ఫకీ మహ్మద్ నమీబియాకు స్వేఛ్ఛాస్వాతంత్ర్యాలు సంపాదించిన జాతిపిత మనకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంఫోసా మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో మడమ తిప్పని వీరుడు నుజోమా అని కొనియాడారు. 1994లో అప్పటివరకూ దక్షిణాఫ్రికాలో ఉన్న శ్వేతజాతి పాలన ముగింపు కోసం అవిరళకృషి చేసిన వారిలో నుజోమా కూడా ఉన్నారని ఆయన అన్నారు. కెన్యా అధ్యక్షుడు విలియమ్ రూటో మాట్లాడుతూ ఒక విశాల ధృక్పథం కలిగిన నాయకుడు లేకుండా పోయారని, ఆయన జీవితం మొత్తం నమీబియా అభివృద్ధికే ధారపోసారని అన్నారు.



# అణ్వాయుధ తయారీని మరింత బలోపేతంచేయాలి



### అధికారులకు కిమ్ ఆదేశాలు

**ప్యాంగ్యాంగ్(ఉత్తరకొరియా), ఫిబ్రవరి 9:** అణ్వాయుధాల తయారీని మరింత బలోపేతం చేయాలని ఉత్తరకొరియా నియంత అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ తన అధికారులను ఆదేశించారు. కిమ్ ఇలాంట ఇఉత్తర్వులను గతంలో కూడా అనేకసార్లు జారీచేసారు. అయితే జపాన్‌ప్రధాని ఇషిబా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌లమధ్య తాజాగా ద్వైపాక్షిక బేటీ జరిగిన నేపథ్యంలోనే కిమ్ ఈ ఆదేశాలు జారీచేసినట్లు తెలుస్తోంది. జనవవారం కొరియన్‌పీపుల్స్ ఆర్మీ 77వ వ్యవస్థాపక దినోత్సవంలో కిమ్ పాల్గొని మాట్లాడారు. న్యూక్లియర్‌ఫోర్స్ సహా ప్రత్యర్థులను భయపెట్టే అన్ని రకాల ప్లాన్లను బలోపేతంచేయాలి. అత్యాధునిక అణ్వాయుధాల అభివ1ద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నామని కిమ్ తెలిపారు. ఈ సందర్భంగా రష్యాకు తన మద్దతును పునరుద్ఘాటించారు. మాస్కో ప్రజలు దళాలు వారి దేశ సార్వభౌమాధికారం భద్రత ప్రాదేశికతను కాపాడుకునేందుకు కృషిచేస్తున్నాయని ఆయన అన్నారు. ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్‌పరంగా కొనిన సందర్భాల్లో కలిసి ఉన్నా మరికొన్ని సార్లు చూసీచూడనట్లు వ్యవహారించారు. 2019లో వియత్నాంలోజరిగిన బేటీలో అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉత్తరకొరియా వెనక్కి తగ్గలేదు. దీనితో నాటిచర్చలు విఫలం అయ్యాయి. బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరు దేశాలమధ్య దూరం మరింతపెరిగింది. మరో వైపు దక్షిణకొరియా జపాన్‌లతో ప్యాంగ్యాంగ్ సంబందాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గత ఏడాది వరుసగా క్షిపణి పరీక్షలుచేసిన కిమ్ కవ్వింపు చర్యలకు కూడా దిగారు. దక్షిణకొరియా తమకు శతృదేశమని ప్రకటించిన కిమ్ ఆదేశం పైకి చెత్తబెలూన్లను వదిలారు. సరిహద్దు రోడ్లను బాంబులుపెట్టి పేల్చివేసి సంబంధాలను పూర్తిగాతెంచేసారు. తమపై దాడికి పాల్పడితే ఎదుర్కొనడానికి అణ్వాయుధాలు సిద్ధంగా ఉనాననయని హెచ్చరించిన కిమ్ ఇపుడు అణ్వాయుధ తయారీలో మరింత వేగం పెంచాలని అధికారులను ఆదేశించడాన్ని ప్రపంచదేశాలను కలవరపెడుతోంది.

# వలసదారులను అరెస్టుచేస్తే జైళ్లు సరిపోతాయా?

## అమెరికాలో ఫెడరల్ అధికారులను వేధిస్తున్న ప్రశ్నలు



**న్యూయార్క్, ఫిబ్రవరి 9:** అమెరికాలో అరెస్టు చేస్తున్న అక్రమ వలసదారుల్లో కొందరిని ఫెడరల్ ప్రభుత్వం జైళ్లకు పంపిస్తోంది. అక్కడ వారికి సరైన వసతులు ఉండవని, లైంగిక దాడులు జరుగుతాయని,మతాచారాలకు విరుద్ధమైన ఆహారం ఇస్తారన్న భయాలు పెరుగుతున్నాయి. డొనాల్డ్‌ట్రంప్ తొలిసారి అధ్యక్షుడుగా ఉన్నపుడు ఇలాంటివేజరిగాయని ఆందోళనలు పెరిగాయి. అమెరికాలో 1.17 కోట్లమంది అక్రమ వలసదారులున్నట్లు అంచనా. వారిలో కేవలం 41 వేలమందిని మాత్రమే నిర్బంధిచే శక్తి అమెరికా వలసల వ్యవహారాలు కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఉంది. ఫెడరల్ న్యాయ శాఖపరిధిలోకి వచ్చే బ్యూరో ఆఫ్‌ప్రిజన్స్‌కు 122 కారాగారాలు ఉండగా వాటిలో 1.55 లక్షలమంది ఖైదీలను నిర్బంధించారు. 30వేల మంది సిబ్బందికలిగిన ఈ బ్యూరో వార్షిక బడ్జెట్ 800 కోట్ల డాలర్లు, లక్షలమంది అనక్రమ వలసదారులను నిర్బంధించడానికి కావలిసిన జైళ్లు అమెరికాలో లేవనేది తెలిసిందే. ట్రంప్ గతనెల 20న ప్రమాణస్వీకారం చేసినప్పటినుంచి 8వేల మందిని అరెస్టుచేసినా వారిలో 461 మందిని చోటుచాలకపోవడం, వైద్యకారణలవాల్ల విడిచి పెట్టారు. మరోవైపు బాగా తక్కువ రుసుముకు వలసఖైదీలను తమ దేశంలోని సువిశాల సెకాట్‌జైలులో నిర్బంధిస్తానని ఎల్‌సాల్వడార్ అధ్యక్షుడు నయీబ్ బుకేలే సిద్ధం అయ్యారు. అది చట్టపరంగా సాధ్యమో కాదో పరిశీలిస్తామని ట్రంప్ అన్నారు.



# ప్రజల కోసం పనిచేయండి..

## ఎన్నికైన ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ సమీక్ష

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీనుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలతో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమావేశం అయ్యారు. ఢిల్లీలోని ఫిరోజ్‌షారోడ్‌లోని తన నివాసంలోజరిగిన భేటీలో ప్రజలకోసం పని చేయాలని వారికి సూచించారు. ఈ సమావేశంలో అతిశీతోపాటు 22 మంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. భేటీ అనంతరం అతిశి మీడియాతో మాట్లాడారు. బిజెపి ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఆప్ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను పోషిస్తుందని అన్నారు. ప్రజలకోసం పనిచేస్తూ వారి సమస్యల్ని పరిష్కరిస్తామన్నారు. ఎన్నికల్లో బిజెపి ఇచ్చిన హామీలను అమలుచేసేలా పని చేస్తామన్నారు. మార్చి 8 నాటికి మహిళలకు నెలకు రూ.2500 చెల్లించేలా చూస్తామని, 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం, ప్రజలకు ఇతర మౌలిక సౌకర్యాలు అందేలా చూస్తామన్నారు. గడచిన పదేళ్లలో ఆప్ సర్కారు అందించిన ఉచిత సేవల్ని నిలిపివేయకుండా ప్రజలకుఅండగా నిలబడతామని అతిశి అన్నారు. అయితే ఆప్ శాసనసభా పక్ష నేత ఎవరనేది తదరుపరి సమావేశంలో ఎన్నుకోవడం జరుగుతుందని మాజీ సీఎం చెప్పారు.

# కేంద్రప్రభుత్వం ఓపెన్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోంది

### తమిళనాడు సిఎం స్టాలిన్ ఆరోపణ



**చెన్నై, ఫిబ్రవరి 9:** బిజెపి నేతృత్వంలోని కేంద్ర సర్కార్‌పై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఓపెన్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోందని మండిపడ్డారు. జాతీయ విద్యావిధానాన్ని తిరస్కరించినందుకు ప్రతీకారంగా రాష్ట్రానికి రావాల్సిన రూ.వేల కోట్ల నిధులను వేరేవాటికి మళ్లించారంటూ ఎక్స్ వేదికగా ఆరోపణలు చేశారు. తమిళనాడు విషయంలో కేంద్ర ప్రభుత్వ అన్యాయాలకు హద్దుల్లేకుండా పోతోంది. జాతీయవిద్యావిధానాన్ని, త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకించినందుకు బహిరంగ బెదిరింపులకు పాల్పడుతోంది. తమిళనాడు విద్యార్థులకు ఉద్దేశించిన రూ.2152 కోట్లను ఇతర రాష్ట్రాలకు మళ్లించింది. మాపై జులుం ప్రదర్శిస్తోంది. హక్కుల కోసం నిలబడినందుకు విద్యార్థులను శిక్షిస్తోంది. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా ఒక రాష్ట్రంపై రాజకీయ ప్రతీకారం కోసం విద్యను అడ్డుకునేంత క్రూరంగా వ్యవహరించిలేదు. తమిళనాడు, ఇక్కడి ప్రజల విషయంలో ద్వేషం, అన్యాయాలకు ప్రతిరూపంగా బిజెపి మరోసారి తనను తాను నిరూపించుకుంది అని స్టాలిన్ విమర్శలు గుప్పించారు. మహాకుంభమేళాలో సరైన ఏర్పాట్లు చేయకపోవడంతోనే తొక్కిసలాట జరిగిందని సిఎం స్టాలిన్ ఆరోపించారు. 30 మందే మృతి చెందినట్లు ప్రభుత్వం వెల్లడించినా ఈ సంఖ్య మరింత ఎక్కువ ఉంటుందని స్థానిక నేతలే చెబుతున్నారన్నారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపుతున్న అమెరికా ఆ క్రమంలో వారికి సంకెళ్లు వేయడాన్ని క్రూరమైన చర్యగా పేర్కొంటూ వారి కష్టాలు కన్నీళ్లు తెప్పించాయన్నారు. దీనిపై అమెరికాతో చర్చించాల్సిన విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ సైతం ఆ దేశ చర్యలను సమర్థించే విధంగా వివరణ ఇచ్చారని విమర్శించారు.

# బంగ్లాదేశ్‌లో ఆపరేషన్ డెవిల్స్ హాంట్..



**ఢాకా, ఫిబ్రవరి 9:** బంగ్లాదేశ్‌లో యూనస్ సర్కారు తాజాగా ప్రత్యర్థులను వేధించేందుకు సరికొత్త చర్యలు మొదలుపెట్టింది. మాజీ ప్రధాని షేక్ హాసీనా మద్దతుదారులపై ఆపరేషన్ డెవిల్స్ హాంట్ పేరిట దాడులు మొదలు పెట్టింది. కొన్ని ఆందోళనలపై ఇటీవల స్థానిక గ్యాంగులు దాడులు చేశాయి. ఈ నేపథ్యంలో చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది. గత నిరంకుశ పాలకులకు చెందిన గ్యాంగ్‌లు కొన్ని విద్యార్థి బృందాలపై దాడులు చేసినట్లు ఆరోపించింది. ఇంటీరియర్ మినిస్ట్రీ అధిపతి జహంగీర్ ఆలమ్ చౌద్రీ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో విద్యార్థి ఉద్యమం తర్వాత చేపట్టిన ఈ దాడులను ఆపరేషన్ డెవిల్స్ హాంట్‌గా వ్యవహరిస్తున్నారు. దుష్టశక్తులను అంతం చేసేవరకు ఇది కొనసాగుతుందన్నారు. బుధ వారం షేక్ హాసీనా కుటుంబ భవనాలపై కొం దరు దాడులు చేసి ధ్వంసం చేశారు. ఈ క్రమం లో బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ స్మారక భవనంపై దాడి చేశారు. ఈ దాడిలో భవనం పూర్తిగా దెబ్బతిని, మ్యూజియం కూడా ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ కూడా విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ మంత్రిపై దాడికి ఈ గ్యాంగ్‌లే కారణమని సమాచారం.

ఆపరేషన్ డెవిల్స్ హాంట్‌ను గాజీపూర్‌లో మొదలుపెట్టి దేశం మొత్తం అమలు చేస్తామని హోం మంత్రిత్వశాఖ పేర్కొంది. ప్రజల భద్రతలో భాగంగానే దీనిని అమలు చేస్తామని వెల్లడించింది. దీనికి సంబంధించిన అదనపు వివరాలను లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఆదివారం వెల్లడిస్తాయని తెలిపింది.

# సర్పంచ్ హక్కులు ఓ వ్యక్తికి అప్పగింత

### స్టాంప్ పేపర్‌పై ఒప్పందం!

**భోపాల్, ఫిబ్రవరి 9:** ఒక మహిళా సర్పంచ్ ఆ హక్కులను ఒక వ్యక్తికి అప్పగించారు. ఇకపై సర్పంచ్ అధికారాన్ని ఆ గ్రామస్తుడు నిర్వహిస్తాడని పేర్కొంది. దీనికి సంబంధించిన ఒప్పందం గురించి స్టాంప్ పేపర్‌పై వారిద్దరూ సంతకాలు చేశారు. ఈ విషయం తెలిసిన అధికారులు ఆ మహిళా సర్పంచ్‌కు నోటీసు జారీ చేశారు. మధ్యప్రదేశ్‌లోని నీముచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మానస జనపద్ పరిధిలోని దాతా గ్రామానికి చెందిన కాలాషిబాయి కచావా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. కాగా, అదే గ్రామానికి చెందిన సురేష్ గరాసియాకు తన సర్పంచ్ హక్కులను కైలాషిబాయి అప్పగించారు. గత నెల 24న వీరిద్దరి మధ్య ఈ మేరకు ఒప్పందం కుదిరింది. సాక్షుల సమక్షంలో రూ. 500 స్టాంప్ పేపర్‌పై సంతకాలు చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వాటర్‌షెడ్ మిషన్ మొదలైన పథకాల పనులను ఇకపై సర్పంచ్‌గా సురేష్ నిర్వహిస్తాడని అందులో పేర్కొన్నారు. అలాగే సర్పంచ్ విధుల్లో తాను జోక్యం చేసుకోబోనని, అవసరమైన సంతకాలు తాను చేస్తానని కైలాషిబాయి హామీ ఇచ్చారు. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించిన వ్యక్తి నాలుగు రెట్టు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందని ఆ బాండ్‌లో పేర్కొన్నారు. అయితే ఎంత మొత్తం చెల్లించాలన్నది అందులో ప్రస్తావించలేదు. మరోవైపు మహిళా సర్పంచ్ కైలాషిబాయి తన అధికారాలు, హక్కులను సురేష్‌కు అప్పగించిన అంశంతోపాటు ఒప్పందం చేసుకున్న స్టాంప్‌పేపర్ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో జిల్లా పంచాయతీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) అమర్ వైష్ణవ్ దీనిపై స్పందించారు. పంచాయతీరాజ్




చట్టంలోని సెక్షన్ 40 కింద ఆ మహిళా సర్పంచ్ తొలగింపు కోసం నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శికి కూడా షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు చెప్పారు. వారి వివరణ తెలుసుకున్న తర్వాత చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్న బిజెపి

### కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** దేశచరిత్రలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వంలోని బిజెపి రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక ఆరోపించారు. వయనాడ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పార్టీ బూత్ స్థాయి నాయకులను ఉద్దేశిస్తూ మాట్లాడిన సమయంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే పనిలో మన కేంద్రం ఉంది. ఇది దేశ చరిత్రలోనే తొలిసారి. ప్రస్తుతం మనం చేస్తున్న పోరాటం మన సొంత రాజకీయాల కోసం కాదు. దేశ రక్షణ కోసమని మీరు గుర్తుంచుకోవాలి అని అమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మానవ, జంతు సంఘర్షణలను గురించి ప్రస్తావించారు. ఈ సమస్య పరిష్కారమయ్యేందుకు చర్యలు తీసుకుంటాను. ఈ అంశాన్ని ఇప్పటికే అనేక సార్లు లెవనెత్తా. మెరుగైన భద్రతా చర్యల కోసం నిధులు చాలా కీలకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వాటిని రాబట్టడం చాలా కష్టంగా ఉంది అని ప్రియాంక తెలిపారు. ఇక నిధుల కేటాయింపుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాను లేఖ రాస్తానని వెల్లడించారు.



# హమాస్ చెర నుంచి విడుదలై భార్యాపిల్లలను చూడాలని వస్తే..

**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 9:** హమాస్ తన వద్ద ఉన్న మరో ముగ్గురు ఇజ్రాయెలీ బందీలను శనివారం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఎల్ షరాబి (52), ఒహాద్ బెన్ అమి (56), ఓర్‌లెవీ (34)లను శనివారం రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. ప్రతిగా ఇజ్రాయెల్ 183 మంది పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టింది. కాగా హమాస్ చెరలో 491 రోజులు బందీగా చిత్రహింసలు అనుభవించిన ఎల్ షరాబి ఇన్ని రోజులకు తన కుటుంబాన్ని కలుస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. తన భార్యాపిల్లలు తనకు ఘనంగా స్వాగతం పలుకుతారని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నాడు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన సమయంలో తాను బందీగా మారినా తన కుటుంబం ఎక్కడో ఒకచోట సురక్షితంగా ఉండి ఉంటుందని.. తన కోసం ఎదురుచూస్తున్న వారిని వెంటనే కలిసేలా సహాయం చేయాలని ఇజ్రాయెల్ అధికారులను కోరాడు. అయితే ఆ రోజు హమాస్ దాడిలో అతడి భార్య లియాన్, కుమార్తెలు నోయా (16), యాహెల్ (13) ప్రాణాలు కోల్పోయారని తనను ప్రాణంగా ప్రేమించే వారిని ఇక ఎప్పటికీ కలవలేడనే విషయం అతడికి తెలియదు. తనతోపాటు బందీ అయిన తన సోదరుడి మరణవార్త మాత్రం అధికారులు అతడికి తెలియజేశారు. ఎల్ షరాబిను అతడి తల్లి, సోదరులకు అప్పగించారు. తన భార్యాపిల్లలను ఇంకెప్పుడూ కలవలేడనే విషయాన్ని తన సోదరుడికి ఎలా చెప్పాలని షరాబి సోదరుడు షారోన్ ఆవేదన వ్యక్తం చేశాడు.

గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్– హమాస్ మధ్య జరిగిన ఐదో మార్పిడి ఇది. ఒప్పందం తొలిదశలో భాగంగా హమాస్ 33 మంది బందీలను, ఇజ్రాయెల్ దాదాపు 1,800 పైగా పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టనుంది.

# కల్కాజీ నుంచి గెలుపొందిన అతిశీ డ్యాన్స్.. సిగ్గుచేటంటూ ఎద్దేవా చేసిన స్వాతి మలివాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పరాజయం పాలైన విషయం తెలిసిందే. అయితే కల్కాజీ స్థానం నుంచి విజయం సాధించిన అనంతరం ఢిల్లీ సిఎం అతిశీ పార్టీ కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గామారింది. రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ దీనిపై స్పందిస్తూ ఆప్ ఘోర పరాజయం పొంది, సీనియర్ నాయకులంతా ఓడిపోతే అతిశీ తనకేమీ పట్టనట్లు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. పార్టీ అధికారాన్ని కోల్పోయి, అధినేత కేజ్రీవాల్ కుమిలిపోతుంటే భవిష్యత్తు గురించి ఆమెకు ఎలాంటి బాధాలేదని విమర్శించారు. ఇది సిగ్గు పడాల్సిన విషయమని దుయ్యబట్టారు. ఆప్ నేతల పాలనా వైఫల్యాలు, కుంభకోణాల ఆరోపణలు, యమునా నది కాలుష్యం మొదలైన వాటితో అధికార ఆమ్ ఆద్మీ ఢిల్లీ ఎన్నికల్లో పరాజయం పాలైంది. పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు సీనియర్ నాయకులు ఓడిపోయారు. కాగా, ఢిల్లీ సిఎం అతిశీ మాత్రం విజయం సాధించారు.

10- 02 Pg6exHMNWJQE.qxd:10- 02 Pg6exHMNWJQE.qxd 1/1/02 7:10 AM Page 1



# ఎస్సీ -2003అభ్యర్థులకు పాత పెన్షన్ విధానం కల్పించాలి

## - పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** డీఎస్సీ -2003అభ్యర్థులకు తప్పనిసరిగా పాత పెన్షన్ విధానాన్ని అవకాశం కల్పించాలని, కృష్ణ గుంటూరు జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ఆదివారం కుంచనపల్లి అరవింద హైస్కూల్లో డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మోపిదేవి శివశంకరరావు అధ్యక్షతన 2003 ఉపాధ్యాయుల సమస్యపై సమావేశం జరిగింది. సుమారు 500 మందికి పైగా డీఎస్సీ 2003 అభ్యర్థులు పాల్గొన్న ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లక్ష్మణరావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాములో పిడిఎఫ్ ఎమ్మెల్సీగా ప్రాతినిధ్య వహించామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నెంబర్ 57 ప్రకారం, 2003 డిఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ కార్యదర్శి జానకిని కలిసి 2003 అభ్యర్థుల పాత పెన్షన్ అమలు చేయాలని కోరామని అన్నారు. ఓపిఎస్ విధానం వచ్చేవరకు పోరాటంలో భాగస్వామ్యం అవుతామని, ఉద్యమాలలో సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన తెలిపారు. రేపు రాబోయే శాసనమండలి సమావేశాలలో ప్రస్తావన తెస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, తెలుగుదేశం రాష్ట్ర కార్యాలయం ఇన్చార్జి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, కృష్ణ గుంటూరు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, తదితరులు పాల్గొని ప్రసంగించారు. 11వేల మందికి పైగా పాత పెన్షన్ ఇవ్వాల్సి ఉన్న గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ, ఫోరం కన్వీనర్ ఎం గురుబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

### ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో

## 'చదువంటే మాకు ఇష్టం కార్యక్రమం'

**విజయవాడ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయం లో "చదువంటే మాకు ఇష్టం కార్యక్రమం"లో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గణితంలో మెలకువలను స్పీడ్ మ్యాథ్స్ విద్యార్థులందరూ బాగా ప్రాక్టీస్ చేసి లెక్కలను సులువుగా ఏ విధంగా చేయాలో నేర్పించుటకు గణితం లో ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు చలసాని సాంబశివరావు వివరంగా బోధించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని కే రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులందరూ నేటి కాలంలో గణితంలో ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శిస్తే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని విద్యార్థులు అందరూ లెక్కలలో మెలుకువలు నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 11న రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశం

**విజయవాడ,, ఫిబ్రవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సచివాలయంలో ఈ నెల 11 వ తేదీన జరుగునున్న కార్యదర్శుల సమావేశానికి పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) ముఖేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశ నిర్వహణకు రాష్ట్ర సచివాలయంలో చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు అన్ని శాఖలకు చెందిన మంత్రులు ఈ సమావేశానికి హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎటు వంటి లోపాలకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆయన సూచించారు. ముఖ్యంగా ప్రొటోకాల్ ప్రకారం అందరికీ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ఆయా శాఖల మంత్రులకు అందుబాటులో సంబందిత కార్యదర్శులు ఉండే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖలకు చెందిన కార్యదర్శులు వారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలతో పాటు భవిష్యత్ ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా ఈ సమావేశంలో వివరించే అవకాశం ఉన్నందున సమావేశ మందిరంలోని అన్ని టీవిలు, మైక్ లు చక్కగా పనిచేసేలా చూడాలన్నారు. సమావేశ మందిరంలో ఎటు వంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశానికి హాజరయ్యే ప్రముఖులు అందరికీ స్వాగతం పలికేలా ఫ్లక్స్ బ్యానర్లు, సమావేశం వివరాలను తెలిపే బ్యాక్ డ్రాప్ లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా సమావేశం జరిగే మందిరాన్ని రకారకాల పూల కుండీలతో అందంగా అలంకరించాలన్నారు. సమావేశానికి సహాజరయ్యే ప్రముఖులు అందరికీ ఎక్కడ ఏ విధంగా భోజనాల ఏర్పాట్లు చేయాలి, సమావేశం జరిగే సమయంలో కాఫీ, టీ, స్నాక్స్ ను ఏ విధంగా పంపిణీ చేయాలనే అంశాలపై అధికారులకు ఆయన స్పష్టమైన సూచనలు చేశారు. సాధారణ పరిపాలనా శాఖ ప్రొటోకాల్ డైరెక్టర్ టి.మోహన్ తో పాటు ఐ.టి., ఐ పిఆర్ శాఖలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనకు వైద్య ఆరోగ్య శాఖ సన్నద్ధం

## నేడు 1.12 కోట్ల మంది పిల్లలకు అల్బెండజాల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు

### - మాత్రలు అందుకోని వారికి 17న మరోసారి పంపిణీ

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినం సందర్భంగా 10వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా 1 నుండి 19 ఏళ్ల మధ్యవయస్సు గల చిన్నారులు, విద్యార్థులకు అల్బెండజాల్ మాత్రల పంపిణీకి సర్వం సిద్ధం చేసినట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జి. వీరపాండ్యన్ నేడొక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మాత్రల పంపిణీ కోసం ఏర్పాట్లు చేశామని ,మాత్రల్ని జిల్లా లకు ఇప్పటికే అంజేశామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన అవగాహనా ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు , కరపత్రాల్ని కూడా పంపించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్నారులు, విద్యార్థుల్లో 34 శాతం మేర నులిపురుగుల వ్యాప్తి ఉందని చెప్పారు. ఈ వ్యాధి నిర్మూల కోసం 400 మిల్లీ గ్రాముల చప్పరించే అల్బెండజాల్ మాత్రల్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల ద్వారా రెండేళ్లకోసారి అందజేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 1.12 కోట్ల మంది చిన్నారులకు ఈ మాత్రల పంపిణీ లక్ష్యంగా ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అంగన్వాడీలలో నమోదు చేసుకున్న వారితో పాటు పాఠశాలలకు వెళ్ళని చిన్నారులకు కూడా ఈ మాత్రల్ని సోమవారం నాడు పంపిణీ చేయాలని నిర్ణయించామని చెప్పారు. సోమవారం నాడు మాత్రల్ని అందుకోని వారికి ఈ నెల 17వ తేదీన మాప్అప్ డే రోజున మాత్రల్ని అందజేస్తామన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అంగన్వాడీ వర్కర్లు, టీచర్లు పిల్లలకు ఈ మాత్రల్ని అందజేస్తామన్నారు. ఇందుకు అవసరమైన రవాణా, ఇతర మౌలిక వసతులఏర్పాటు, మాత్రల లభ్యత, ఐఇసి మెటీరియల్, సురక్షితమైన తాగునీటి ఏర్పాట్ల కోసం ఆరోగ్యశాఖ అధికారులు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు సమన్వయంతో ఏర్పాట్లు చేశారని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు బాధ్యత వహించేలా ఆదేశాలిచ్చామని తెలిపారు. మాత్రల్ని విస్తృత స్థాయిలో పంపిణీ చేసేందుకు వీలుగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వంటి రవాణా వ్యవస్థల వద్ద ప్రత్యేక బూత్ లను ఏర్పాటు చేశామన్నారు. ఈ మాత్రల్ని తీసుకున్నాక బహిరంగ మూత్రవిసర్జన చేయకపోవడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అలవాట్ల గురించి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు వైద్యాధికారులు, స్వతంత్ర పరిశీలకులు పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారన్నారు. మాత్రల్ని వాడాక ఎవరైనా ప్రతికూల ప్రభావానికి గురైతే ఆరోగ్యకేంద్రాలు అప్రమత్తమై 108,104 వంటి అత్యవసర సేవల విభాగాలతో సిద్ధంగా వుంటాయన్నారు. చిన్నారుల సంక్షేమం, రాష్ట్ర ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి స్కూల్ యాజమాన్యాలతో పాటు ప్రజలందరూ సహకరించాలని వీరపాండియన్ కోరారు.

# జెస్పీ తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్‌పై జనసేన రాష్ట్ర కమిటీ కీలక ఆదేశాలు

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** జెస్పీ తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్‌పై జనసేన రాష్ట్ర కమిటీ తీవ్రంగా స్పందించింది.ఆయనపై వచ్చిన ఆరోపణలపై విచారణ పూర్తయ్యేంత వరకు పార్టీ కార్యకలపాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది.ఆ మేరకు జనసేన అధినేత ,డి సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ వ్యవహారాల కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ పేరిట ఆదేశాలు జారీ చేసారు. ఓ మహిళ ఆరోపణలు, వీడియోలు సంచలన రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. గత కొన్నిరోజులుగా కిరణ్ రాయల్ మీద మీడియాలో వస్తున్న ఆరోపణలపై పూర్తిస్థాయి పరిశీలన జరపాల్సిందిగా పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఈ మేరకు జనసేన పార్టీ కాన్ఫ్లిక్ట్ కమిటీని ఆదేశించారు. అలాగే పార్టీ ఆదేశాలు వచ్చే వరకూ జనసేన పార్టీ కార్యక్రమాలకు కిరణ్ రాయల్‌ను దూరంగా ఉంచాలని నిర్ణయించారు. ఈ మేరకు జనసేన పార్టీ నుంచి ఓ ప్రకటన విడుదలైంది. ఈ క్రమంలోనే పార్టీ శ్రేణులకు జనసేన కీలక విజ్ఞప్తి చేసింది. ప్రజలకు ఉపయోగపడే విషయాలపై దృష్టి పెట్టాలని.. సమాజానికి ఉపయోగం లేని వ్యక్తిగతమైన విషయాలను పక్కనబెట్టాలని జనసైనికులు, వీరమహిళలు, పార్టీ నేతలకు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే చట్టానికి ఎవరూ అతీతులు కాదని, చట్టం తనపని తాను చేస్తుందని స్పష్టం చేశారు. జనసేన తిరుపతి ఇంఛార్జిగా ఉన్న కిరణ్ రాయల్ తన వద్ద కోటి రూపాయలకు పైగా అప్పు తీసుకుని మోసం చేశారంటూ ఓ మహిళ ఇటీవల సెల్ఫీ వీడియో విడుదల చేశారు. కోటి రూపాయలకు పైగా నగదు, 25 సవర్ల బంగారం తీసుకున్నారని.. తిరిగి అడిగితే బెదిరిస్తున్నారని.. తనకు చావే దిక్కంటూ వీడియో విడుదల చేశారు. ఈ వీడియో వైరల్ కాగా.. మరుసటి రోజే కిరణ్ రాయల్‌కు సంబంధించిన ఓ ఆడియో, వీడియో కూడా వైరల్ అయ్యాయి. దీంతో కిరణ్ రాయల్ వ్యవహారం ఏపీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇదే సమయంలో ఆదివారం కిరణ్ రాయల్ ఇంటిని మహిళా సంఘాలు ముట్టడించాయి. మహిళను మోసం చేసిన కిరణ్ రాయల్‌ను వెంటనే అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశాయి.

# చిల్కూర్ బాలాజీ అర్చకుడిపై దాడి, నిందితుడి అరెస్టు

రామరాజ్యం సంస్థ పేరిట వ్యక్తులు ఇంట్లోకి వెళ్లి దౌర్జన్యం
ఉగాదిలోగా గుడిని, ఆర్థిక వనరులు, సైనికులను
మాకు సమకూర్చాలంటూ బెదిరింపులు
న్యాయమూర్తుల తోలు తీయడానికి వచ్చాం
మావోయిస్టులను తలిపించేలా వారి డ్రెస్‌కోడ్
నేను రామునికి దాసుడిని, మీకు గుడిని
అప్పగించలేను: అర్చకుడు రంగరాజన్ ఫిర్యాదు

**మొయినాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణలో మరో తిరుపతిగా పేరొందిన చిల్కూర్ బాలాజి టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై గుర్తు తెలియని వ్యక్తులు రామారాజ్యా స్థాపన సంస్థ పేరుతో 20 మంది వచ్చి తాను ఇంట్లోకి వెళ్లి దాడిచేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, ప్రధాన అర్చకుడు రంగరాజన్ శుక్రవారం అతని ఇంటి పైకి వచ్చి రామరాజ్య స్థాపన సంస్థకు విరాళాలు, సైనికులను తయారుచేసి మాకు ఇవ్వాలంటు, చిల్కూర్ గుడిని మాకు అప్పజెప్పాలంటు దాడికి పాల్పడినట్లు తెలిపారు, ఈ సంఘటన పై ఆదిరవారం ప్రధాన అర్చకుడు రంగరాజన్ మొయినాబాద్ పోలీసులను ఆశ్రహించారు, వివరాల్లోకి వెలితే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రామారాజ్య స్థాపన సంస్థ నుండి వచ్చామని చెప్పి వీరరాఘవరెడ్డి తో పాటు 20 మంది ఒక్కే యూనిఫామ్ బ్లాక్ డ్రెస్‌తో మావోయిస్టులను తలపించేలా వారు ఉన్నారని వారంత రాముని భక్తులము మీతో మాట్లాడలని చెప్పడంతో ఏదైనా ప్రత్యేక పూజలు చేయాల్సి ఉందేమని వారితో మాట్లాడుతూండగానే వారు నా పై దాడిచేసి మేము చెప్పింది నీవు వినాలంటు భెదిరించినట్లు తెలిపారు,దుండగుల్లో వీరరాఘవరెడ్డి అనే వ్యక్తి అర్చకుడు రంగరాజన్‌తో మాట్లాడుతూ మేము రామారాజ్యాన్ని స్థాపించడానికి పూనుకున్నామని, దానికి నీవు మాకు సహాకరించడం లేదని, నన్ను భెదిరిస్తుంటే నేను రాజ్యాంగం ప్రకారం న్యాయస్థానాల ద్వార వెళ్తునందుకు వారు తప్పుబట్టి నా ఇంట్లోకి వచ్చి నాకు ఉగాది పండుగలోపు డెడ్‌లైన్ పెట్టారని, అప్పటిలోగా మాకు రామరాజ్య స్థాపన కోసం ఆర్థిక వనరులను, సైని కులను తయారుచేసి, గుడిలో ఉన్న వారి అర్చకుల గోత్రాలు, ఆలయాన్ని అప్పజెప్పాలంటూ బెదరించినట్లు తెలిపారు, నేను చట్టాలను న్యాయాలను అనుసరించి రామారాజ్యం స్థాపనకు కృషిచేస్తున్నానని చెప్పినప్పటికి వారు న్యాయ వ్యవస్థలో ప్రధాన న్యాయముర్తులు దొంగలు వారి తోలు తీయడానికే మేము వచ్చామని, రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థను ఎలా అనుసరిస్తావని వారి దెగ్గర బిక్షమెత్తుతావా అంటు ప్రశ్నలతో వేధించారు, మావోయిస్టులను తలపించేలా వారి డ్రెస్‌కోడ్ ఉందని, వారిని చూసి భయభ్రాంతుకలు గురైయానని అన్నారు.



# రాజధాని అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## - బిజెపి అధ్యక్షురాలు, ఎంపి పురందేశ్వరి

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధానికి కట్టుబడి ఉన్నామని బీజేపీ ముందు నుంచి చెబుతుందని ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఆమె స్పందించారు. దేశవ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ జెండా రెపరెపలాడుతోందని ఆనందం వ్యక్తం చేశారు. విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడారు. 27 ఏళ్ల సంవత్సరాల తర్వాత ఢిల్లీలో అధికారంలో వచ్చాం. కార్యకర్తల కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. బీజేపీకి ఘన విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఎక్కడా ఎన్నికలు జరిగినా బీజేపీని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఏపీలో గడిచిన ఐదు సంవత్సరాలలో విధ్వంసాలు, కక్షలతో పాలనతో సాగిందని పురందేశ్వరి అన్నారు.అమరావతి రాజధానికి కట్టుబడి ఉన్నామని బీజేపీ ముందు నుంచి చెబుతుందని పేర్కొన్నారు. ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా బ్రిటిష్ కాలంలో పెట్టిన వాల్తేర్ డివిజన్ పేరును విశాఖ డివిజన్‌గా మార్చమని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో రోడ్డు మరమ్మతులు, నిర్మాణాలు చేస్తున్నాం అన్నారు. కె కె లైన్, అరకు రైల్వే స్టేషన్ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని మంత్రి చెప్పారు. ఆ రైల్వేస్టేషన్‌ను వదులుకొనే పరిస్థితి లేదు. విశాఖ డివిజన్‌లో కొనసాగించే విధంగా ప్రయత్నం చేస్తాం. ఏపీలో గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, అభివృద్ధి అనే పదానికి తావులేకుండా పోయిందన్నారు. దోచుకోవడంపైనే వైసీపీ నేతలు దృష్టి సారించారని ఫైర్ అయ్యారు. కేవలం తమ జేబులు నింపుకోవడానికి ప్రాధాన్యత ఇస్తూ వైసీపీ పాలన సాగిందని కామెంట్స్ చేశారు. రాష్ట్రప్రజలు కూటమికి అనూహ్య విజయం అందించారని తెలిపారు. రాష్ట్రంలో ఏ విధంగా మద్యం స్కాం జరిగిందో.. అదే తరహాలో ఢిల్లీలో మద్యం స్కాం జరిగిందని ఆసక్తిర కామెంట్స్ చేశారు. ఢిల్లీ ఆప్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారనన్నారు. అందరికి సమాన అవకాశాలు ఇవ్వాలనే రాజ్యాంగ స్ఫూర్తితో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు అంగీకరించడం లేదని ఆసక్తిర కామెంట్స్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే అభివృద్ధి ఏవిధంగా ఉంటుందో చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ ఒక ఉదాహరణ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాలతో నడిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. గడిచిన ఐదు ఏళ్లలో పోలవరం ప్రాజెక్ట్‌కు చిటికెడు మట్టి కూడా వేయలేదంటూ వైసీపీ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. పోలవరం నిర్మాణానికి కేంద్రం సహాయ సహకారాలు అందిస్తోందని పురందేశ్వరి తెలిపారు. గడిచిన ఐదేళ్లలో అమరావతి రాజధానిని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.

# నేటి నుండి ప్రతిష్టాత్మక ఐఎ అండ్ ఎడి

## సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్-2025

**విజయవాడ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇండియన్ ఆడిట్ మరియు అకౌంట్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో నేటి నుండి 13 వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్-2025 పోటీలు జరగనున్నాయి. విజయవాడలోని ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో తొలిసారి సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ అంగరంగ వైభవంగా నిర్వహించబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ లో దక్షిణాది నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్లు పాల్గొని తలపడనున్నాయి. తొలిసారిగా ఈ క్రీడలను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తోండటం గర్వించదగ్గ విషయం. ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంటుకు అర్హత పొందేందుకు ఈ టోర్నమెంట్ ఉపయోగపడనుందని కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన క్రీడాకారులు జాతీయస్థాయిలో వారి రాష్ట్రాలకు ప్రాతినధ్యం వహించే అవకాశాన్ని పొందుతారు. టోర్నమెంట్లో గెలిచిన టీంకు ట్రోఫీ అందజేయబడుతుంది. టోర్నమెంట్ ప్రారంభోత్సవం 10 ఫిబ్రవరి, 2025న ఉదయం 8 గం.లకు ముగింపు వేడుకతో టోర్నమెంట్ ముగుస్తుంది. క్రీడాభిమానం ఉన్న ప్రతి ఒక్కరూ సంబంధిత మ్యాచ్ లు వీక్షించే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం ఉ.9గంలకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మరియు కేరళ మధ్య తొలి మ్యాచ్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు తొలి మ్యాచ్ పూర్తవుతుంది. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు నుండి 4.30 గం.ల వరకు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల మధ్య రెండవ మ్యాచ్ జరుగనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జట్లు కలిసి ఒక జట్టుగానే ముందుకు వెళ్లి తొలి మ్యాచ్ లో కేరళ జట్టుతో తలపడనున్నాయి.

# ఇంద్రకీలాద్రిలో 12న గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మాఘశుద్ధ పౌర్ణమి పర్వదినాన గిరి ప్రదక్షణను నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఉదయం 5.55 గంటలకు ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమవుతుందని భక్తులు విశేషంగా పాల్గొని శ్రీ దుర్గమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఇఒ తెలిపారు.



క్యూలైన్లలో తరలివస్తున్న భక్తజనం

**- దుర్గమ్మ ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ:** దుర్గమ్మ దర్శనానికి ఆదివారం భక్తులు విశేషంగా తరలివచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్వరితంగా దర్శనమయ్యేలా ఇఒ కె రామచంద్రమోహన్ చర్యలు తీసుకున్నారు.

# మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రైవేట్ ఆసుపత్రులు ముందుకు రావాలి

## - వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్



**విజయవాడ, ఫిబ్రవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రైవేట్ ఆసుపత్రులకు ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు. పేద,మధ్యతరగతి వర్గాలకు వైద్యసేవలను కార్పోరేట్ వైద్యశాలలు అందుబాటులో ఉంచాలన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు రూ. 25 లక్షల మేర వైద్య సహాయాన్ని ఏర్పాటు చేశారని వివరించారు. వైద్యానికి 6.5 శాతం బడ్జెట్‌లో నిధుల పెంచి రూ.18,500 కోట్లు కేటాయించారన్నారు. వైద్యానికి 12 శాతం నిధులను బడ్జెట్‌లో కేంద్రం పెంచిందని వివరించారు. ఆదివారం విజయవాడలో మంత్రి సత్యకుమార్ మీడియా మాట్లడుతూ.. క్యాన్సర్ నివారణకు 4 కోట్ల మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు.. ప్రభుత్వాసుపత్రులలో అందుతున్నా యన్నారు. క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించాలన్నారు. క్యాన్సర్ పరీక్షలు.. తొలి దశలోనే చేసుకోవాలని మహిళలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. క్యాన్సర్‌ను 63 శాతం నివా రణ చేయ వచ్చని చెప్పారు .గుండె జబ్బు లకు రూ. 45 వేల విలువైన ఇంజక్షన్‌ను రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రభుత్వం ఉచితంగా అందించే ఏర్పాటు చేస్తుం దని ఆయన స్పష్టం చేశారు. ఇక కంటి జబ్బు లున్న విద్యా ర్థులకు ఉచిత కంటి పరీక్షలు ప్రభుత్వ వైద్య లు నిర్వహిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం క్యాన్సర్ డేకేర్ సెంటర్లు విస్తృతంగా అందు ాటులోకి తీసుకుని వస్తోందన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్‌కు సంబంధించి ఇంటింటికి ఆరోగ్య కార్యకర్తలు వచ్చే విధంగా చర్యలు తీసుకునా ్నమన్నారు. రాష్ట్రంలో క్షేత్ర స్థాయి నుంచి వైద్యసేవలను మెరుగుపర్చినట్లు తెలిపారు.

# గడ్డి తగల బడిన ఘటనపై వైకాంగ్రెస్‌కు నోటీసులు

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిలో వైకాంగ్రెస్ పార్టీ ఆఫీసుకి ఎదురుగా ఉన్న గార్డెన్‌లో ఇటీవల గడ్డి తగలబడి మంటలు వ్యాపించిన ఘటనపై పోలీసులు నోటీసులు జారీ చేశారు. వై కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి నోటీసులు పంపిన పోలీసులు సీసీ ఫుటేజ్ ఇవ్వాలని ఆదేశించారు. జగన్ ఇంటి వద్ద మంటల ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. మంటలు ఎలా అంటుకున్నాయో తేల్చడంలో భాగంగా సీసీ ఫుటేజ్ ఇవ్వాలని చెప్పారు. వై కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకి ఎదురుగా ఉన్న గార్డెన్‌లో మంటలు ఎలా అంటుకున్నాయన్న విషయం ఓ మిస్టరీగా మారింది. ఎవరైనా కావాలనే ఈ పని చేశారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీసీటీవీ ఫుటేజీలు ఇవ్వాలని వైసీపీ ఆఫీసును పోలీసులు కోరితే దీనిపై ఇంకా స్పందన రాలేదని తెలుస్తోంది. జగన్ నివాసానికి పక్కనే వై కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ఉంటుంది. దానికి ఎదురుగానే గార్డెన్ ఉంటుంది. ఫిబ్రవరి 5న గడ్డి తగలబడి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో వై కాంగ్రెస్ పార్టీ నేతలు దీనిపై విమర్శలు చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా జగన్మోహన్ రెడ్డి ఇల్లు, ఆఫీసు వద్ద భద్రత కల్పించాలని అన్నారు. అక్కడ మంటలు చెలరేగడానికి కారకులెవరో గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వై కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగనారాయణమూర్తి అన్నారు. ఈ మేరకు ఆయన తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు.

# స్నేహితురాలిపై అత్యాచారం

## మిత్రులతో కలిసి వేధింపులు

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** స్నేహం అనే పదానికి కళంకం తెచ్చారా యువకులు. ఒక యువకుడు తన స్నేహితురాలిని సరదా ఉంటూ, అదను చేసి అఘాయిత్యానికి పాల్పడ్డాడు.ఆపై ఆమె నగ్న చిత్రాలు తీసాడు.అవి తన స్నేహితులకు చరవాణిలో పంపించాడు.వారితో కలిసి ఆమెను బెదిరించి లైంగికంగా వేధించేందుకు ప్రయత్నించాడు. ఈ దారుణమైన సంఘటన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల పరిధిలో జరిగింది,కంచికచర్ల సమీపంలోని ఓ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్న ఒక విద్యార్థిని సమీపంలోని పరిటాలలో తోటి విద్యార్థినులతో కలిసి ఉంటుంది. పరిటాల గ్రామానికి చెందిన గాలి సైదా అనే యువకుడితో స్నేహం ఏర్పడింది. కొద్ది రోజులుకు వీరిద్దరూ మరింత దగ్గరయ్యారు. స్నేహాన్ని ఆసరాగా తీసుకున్న సైదా విద్యార్థినికి మాటలతో భ్రమల్లో పెట్టాడు.తన గదికి తీసుకుని వెళ్ళాడు. అక్కడ ఆమె వద్దంటున్నా బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో విద్యార్థినిని నగ్నంగా ఫొటోలు కూడా తీశాడు. విద్యార్థిని నగ్న ఫొటోలు తన వద్ద పెట్టుకున్న సైదా తనను బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు. ఆ ఫొటోలను తన ఫ్రెండ్స్‌కి కూడా పంపించాడు.,వారు కూడా విద్యార్థినిని బ్లాక్‌మెయిల్ చేశారు.తమకు లోబడాలని బెదిరించారు. వేధింపులు భరించలేని యువత పోలీసులను ఆశ్రయించడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పారిశ్రామికవేత్త జనార్ధనరావు దారుణ హత్య

## తాతను 73సార్లు కత్తితో పొడిచిన మనవడు! ఆస్తి తగాదాలే కారణం

**హైదరాబాద్ (పం జాగుట్ట) ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఆస్తి తగాదాల నేపథ్యంలో ప్ర ముఖ పారిశ్రామిక వేత్త వెల్జాన్ గ్రూపు సంస్థల అధినేత వెల మాటి చంద్రశేఖ ర(వీసీ) జనార్ధన రావు (86)తన మనవడి చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. నగరంలోని సోమాజీగూడాలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ దారుణానికి పాల్పడిన నిందితుడిని పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేసారు. పంజాగుట్ట పోలీసుల కథనం.. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు ప్రాం తానికి చెందిన జనార్ధన్‌రావు కొన్నేళ్లుగా సోమాజీగూడాలో నివాసం ఉంటు న్నారు. ఇటీవల తన పెద్దకుమార్తె కుమారుడైన శ్రీకృష్ణను వెల్జాన్ కంపెనీకి డైరక్టర్‌గా నియమించారు. మరో కుమార్తె సరోజినీదేవి కుమారుడైన కిలారు కీర్తితేజ (29)పేరిట రూ 4 కోట్ల షేర్లను బదలీ చేసారు. ఈ క్రమంలో కొన్ని రోజులుగా ఆస్తుల కోసం గొడవలు జరుగుతున్నాయి. గురువారం రాత్రి సరోజినీదేవి తన కుమారుడైన కీర్తితేజతో కలిసి తండ్రి ఇంటికి వచ్చారు. ఆస్తి పంపకాల విషయంలో తాతతో కీర్తితేజ వాగ్వివాదానికి దిగాడు. తండ్రికి టీ తెచ్చేందుకు సరోజినీదేవి ఇంట్లోకి వెళ్లింది. ఇదే అదునుగా భావించిన కీర్తితేజ తన వెంట తెచ్చుకున్న కత్తితో 73 సార్లు తాత వి.సి.జనార్ధనరావును పొడిచాడు. అరుపులు, కేకలు విన్న సరోజనీదేవి పరుగున వచ్చి కుమారుడిని వారించబోయారు. ఆమెపైనా దాడిచేసి కత్తితో నాలుగు చోట్ల పొడిచాడు. అక్కడే ఉన్న వాచ్‌మన్ వీరబాబు వచ్చేందుకు ప్రయత్నించగా దగ్గరకు రావొ ద్దంటూ కీర్తితేజ అతన్ని వారించాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం నిందితుడిని పంజాగుట్టలో అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.సరోజనీదేవి జూబ్లీ హిల్స్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. జనార్ధనరావు మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి అనంతరం ఏలూరుకు తరలించారు. పోలీసులు కీర్తితేజ డ్రగ్స్‌కు బానిసయ్యాడనే అనుమానాలను వ్యక్తం చేసారు. జనార్ధనరావు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి పలు దఫాలుగా రూ 40కోట్లు, తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ. 40 కోట్ల విరాళాలు ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల్లోని పలు స్వచ్ఛంద సంస్థలకు కూడా వి.సి.జనార్ధనరావు విరాళాలు అందజేసారు.



## విశాఖపట్నం పోర్టుని సందర్శించిన జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**

జాతీయ ఎస్సీ కమిషన్ అధ్యక్షులు కిశోర్ మక్వానా ఆదివారం తన బృందంతో కలిసి విశాఖపట్నం పోర్ట్ అథారిటీను సందర్శించారు. ఈ సందర్భంగా పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్, డిప్యూటీ కన్జర్వేటర్ టి. శ్రీనివాస్ ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అధికారులు పోర్ట్ ఆధునీకరణ, దిగుమతులు-ఎగుమతుసు , వ్యాపార అవకాశాలు తదితర అంశాలపై సమగ్ర సమాచారం అందించారు. అలాగే వాణిజ్య విస్తరణ, కార్యకలాపాల సామర్థ్యాన్ని పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను కమిషన్ చైర్మన్ కు వివరించారు. ఈ సందర్భంగా కిశోర్ మక్వానా విశాఖపట్నం పోర్ట్,ఆర్థిక వృద్ధికి దోహదపడుతున్న వాణిజ్య హబ్‌గా కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు.

### ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ

## చారిత్రాత్మక విజయం

### రాజ్యసభ మాజీ సభ్యులు జీవీఎల్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయాన్ని సాధించిందని రాజ్యసభ మాజీ సభ్యులు జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఆదివారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ మోడీ పాలన పై ప్రజలు చూపిన నమ్మకం ఈ ఎన్నికలలో విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. అవినీతి రహిత పాలనకు బిజెపి పెద్దపీట వేసిందని, దీనికి దేశంలోని ప్రజలు మరి ముఖ్యంగా ఢిల్లీ ఓటర్లు మద్దతు పలికారని జీవీఎల్ చెప్పారు. ఢిల్లీ గతంలో జరిగిన ఎన్నికల్లో కేవలం 3 నుంచి 8 స్థానాలకు మాత్రమే పరిమితమైన బీజేపీ ఇప్పుడు ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థాయికి రావడం అనేది కచ్చితంగా చారిత్రాత్మక విషయం అని పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజలు కూడా బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకోవడం ద్వారా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీది గొప్ప విజయాన్ని కట్టబెట్టారన్నారు. కేవలం నరేంద్ర మోడీ నాయకత్వంలోనే ఢిల్లీ అభివృద్ధి చెందుతుందని ఢిల్లీ ప్రజలు నమ్మటం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు. అవినీతి రహిత పాలన అందిస్తామని వాగ్దానం చేసి పూర్తిగా అవినీతిమయ పార్టీగా మారిన ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రజలు నమ్మకం కోల్పోవడం జరిగిందన్నారు. అనేక స్కాంలకు ఆమ్ ఆద్మీ పార్టీ చిరునామాగా మారిందని, ఈ విషయాన్ని కోర్టులు కూడా విశ్వసించడం వల్లే కేజ్రివాల్కు బెయిల్ కూడా నిరాకరించడం జరిగిందన్నారు. ఢిల్లీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ బీజేపీ నెరవేరుస్తుందని 27 ఏళ్ళ తర్వాత ఢిల్లీలో తిరిగి అధికారంలోకి వచ్చిన బీజేపీ కనీసం 25 ఏళ్ళ పాటు దీనిని తనకు కంచు కోటగా మార్చుకుంటుందన్నారు. బీజేపీ తన విజయ పరంపరను కొనసాగిస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెడుతుంది అని జీవీఎల్ వ్యాఖ్యానించారు. తదుపరి ఎన్నికలలో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని జీవీఎల్ చెబుతూ ఇతర దక్షిణాది రాష్ట్రాలలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## అత్యంత ప్రజాదరణ ఉన్న పార్టీ బీజేపీ

### ఏపీ అభివృద్ధికి కేంద్రం కంకణం
### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి వెల్లడి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఆదివారం విశాఖకు వచ్చిన ఆమె బిజెపి నాయకులు, పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు బిజెపిలో చేరారు. వారికి పురందేశ్వరి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కేకే లెన్ ను విశాఖ డివిజన్లోనే ఉంచాలని తాము కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ను ఇప్పటికే కోరామని బీజేపీ ఏపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి స్పష్టం చేశారు. దేశంలో సార్వత్రిక ఎన్నికలు పూర్తయిన తర్వాత జరిగిన హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తమను గెలిపించి బీజేపీ పట్ల ఆదరణ చూపించారన్నారు. తమ పార్టీలోకి వచ్చి ప్రజా సేవ చేస్తామనే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగు తోందని, వారందన్నీ ప్రోత్సహిస్తామని పురందేశ్వరి వెల్లడించారు. ఏపీలో గత వైసీపీ పాలకులు ఆర్థిక విధ్వంసం సృష్టించారని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీయే ఆధ్వర్యంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉండడం వల్ల రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. రాష్ట్రానికి జీవధార అయిన పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్లో రూ.12500కోట్లు కేటాయించి ప్రాజెక్టు త్వరిత గతిన పూర్తయ్యేట్లు కృషి చేస్తున్నామన్నారు. నాణ్యత లేని పాత డయాఫ్రమ్ వాల్ స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం కోసం రూ.950కోట్లు విడుదల చేశారన్నారు. అమరావతి నిర్మాణం కోసం ఆసియన్ డెవలెప్మెంట్ బ్యాంక్ నుంచి రూ.15వేల కోట్ల రుణం మంజూరు చేయించామన్నారు. దీనికి అదనంగా మరో రూ.10వేల కోట్ల రుణం ఇప్పించామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను లాభాల బాట పట్టించేందుకు రూ.11,440 కోట్ల ప్యాకేజీని ఉక్కు మంత్రి హెచ్‌ఏ కుమార స్వామి ప్రకటించారన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు త్వరితగతిన జరుగుతున్నాయని పురందేశ్వరి వెల్లడించారు. ఎక్కువ ఆదాయం వస్తున్న కేకే లైన్ ను విశాఖ డివిజన్లోనే ఉంచాలని రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ను కోరామన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ ఎక్కడ ప్రజాస్వామ్య యుతంగా పోటీ జరుగుతుందో అక్కడ భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ ఉన్న వరకు బిజెపి గెలవడానికి డొకాలేదు. ప్రస్తుత రాజకీయాల్లో కొంతమంది కలలో వ్యవహరిస్తున్నారని, ముప్పై ఏళ్ళు తానే సిఎంని అనుకుని జగన్ కలలో విహరించి వారి ఓటమిని మూట కట్టుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు ఋషి కొండ ప్యాలస్ కట్టి 450 కొట్లు కుంభకోణం పాల్పడ్డారు. వైసిపి పార్టీ పని అయిపోయింది కాబట్టి ఆ పార్టీ నాయకులు బయటకు రావాలని వారికి వారికి తమ ఆశ్రయం కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా వాసుపల్లి సంతోష్ ఆధ్వర్యంలో పలువురు మత్స్యకర నాయకులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో విశాఖ ఉత్తర ఎమ్మెల్యే పి. విష్ణు కుమార్ రాజు, పార్టీ సీనియర్ నాయకులు సాగి విశ్వనాథ రాజు, పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు. పరశు రామ రాజు, బీజేపీ మైనారిటీ నాయకుడు గౌస్, రాష్ట్ర నేత నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.






## 'గీతం' ఆధ్వర్యంలో 'బైదిబే 2025'



**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బీచ్ రోడ్‌లో 'బై ది బే 2025'అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. భవిష్యత్ ఆర్కిటెక్టను ప్రేరేపించడానికి, యువతలో సృజనాత్మకతను పెంపొందించడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమం లో భాగంగా గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయ తరగతి గదుల నుంచి బయటకు వచ్చి బహిరంగ ప్రదేశంలో కూర్చుని కేన్వాస్ పై ఆర్కిటెక్చర్ నమూనాలను చిత్రించారు. నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకున్న ఈ కార్యక్రమం లో భాగంగా, ఆర్కిటెక్చర్ విద్యార్థులు కాన్వాస్‌పై వివిధ స్కెచులను చిత్రీకరించి, నగర ప్రజలకు, విద్యార్థులకు తమ ఆలోచనలను కాన్వాస్‌పై ఎలా ఉంచాలో మార్గనిర్దేశం చేశారు. ఈ అంతర్‌క్రియాత్మక అనుభవం, విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఆలోచనాత్మకంగా మారింది. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ డా. విభూతి సచ్దేవ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం యువతను ఆర్కిటెక్చర్‌ను కెరీర్‌గా అన్వేషించేందుకు ప్రేరేపించడానికి రూపొందించబడింది. మేము సమాజంతో కలసి పని చేయడానికి, మా ఆర్కిటెక్చర్ పట్ల ఉన్న అభిరుచిని పంచుకోడానికి ఉత్సాహంగా ఉన్నాం అని అన్నారు. కోకో అరేనాలో గత ఏడాది నిర్వహించిన చార్కోల్ యాక్టివిటీ విజయాన్ని కొనసాగిస్తూ, ఈ ఏడాది నాలుగు ఆదివారాల్లో నాలుగు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ ని గెలిపించాలని కోరుతూ విశాఖకు చెందిన పలువురు నాయకులు వెళ్లి ప్రచారం చేశారు.ఓటు వేసి గెలిపించాలని కోరారు.





తాడేపల్లిగూడెం తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జీ, ఎమ్మెల్సీ ఎన్నికల తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిశీలకులు వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఇతర స్థానిక నాయకులు పలు విద్యాసంస్థలకు వెళ్లి ఉపాధ్యాయులను కలిసి కరపత్రాలను అందజేసి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### క్రికెట్ పోటీలలో ప్రవేశానికి

## యువత రక్తదానం

**ఆనందపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలోని పెద్దిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు మరుపిల్ల బంగారు నాయుడు (బాబ్జి) జయంతి సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించడానికి నిర్ణయించారు. కాగా రక్త దానాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో టోర్నమెంట్లో పాల్గొనబోయే జట్టు నుంచి ఐదు మంది రక్తదానం చేస్తేనే ప్రవేశం కల్పిస్తామని నిబంధన విధించారు. దీంతో ఔత్సాహికులు ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు బాలకృష్ణ పర్యవేక్షణలో, ఓఎస్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసి టోర్నీలో ప్రవేశం పొందారు. సోమవారం నుంచి పోటీలు ప్రారంభం కానున్నాయని తెదేపా మండల యువత కార్యనిర్వాహక కార్యదర్శి మరుపిల్ల సాయి జ్ఞానేశ్వర్ తెలిపారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ. 12000, ద్వితీయ బహుమతి రూ.8000, తృతీయ బహుమతి రూ.5000 చొప్పున అందించనున్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ జి వ్యవస్థాపకులు శివదలాయి, రోహిత్, శవేశ్ తరుణ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## విశాఖలో అంతర్జాతీయ కరాటే పోటీల నిర్వహణ అభినందనీయం

### హై పవర్ కప్ టోర్నీలో దేశ విదేశాలకు చెందిన 1200 మంది క్రీడాకారులు

### ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటుడు సుమన్




**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

విశాఖ పోర్టు స్టేడియం వేదికగా ఈనెల 6 నుంచి నిర్వహిస్తున్న రెండో అంతర్జాతీయ కరాటే పోటీలు ఆదివారంతో ముగిశాయి..ఈ పోటీల్లో దేశ,విదేశాలకు చెందిన 1200 మంది క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటారు. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు సుమన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ విశాఖలో రెండోసారి కూడా అంతర్జాతీయ కరాటే పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిలిచిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున క్రీడా పోటీలు నిర్వహించడం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. పోటీల్లో పాల్గొన్న వారందరూ విజేతలు అని, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ చక్కని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించినట్లు సుమన్ కొనియాడారు. గౌరవ అతిథి గా హాజరైన సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ అంతర్జాతీయ కరాటే పోటీలు నిర్వహించడం వల్ల విశాఖ పేరు ప్రతిష్టలు మరింతగా ఇనుమడిస్తాయన్నారు. ఇప్పటికే ప్రపంచ స్థాయిలో అత్యున్నతమైన నగరంగా విశాఖ గుర్తింపు పొందిందని, సభలు, సమావేశాలతో పాటు క్రీడలు కు కూడా ఆ స్థాయి లో ఆతిథ్యం ఇవ్వడం వల్ల ఈ నగరం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. హై పవర్ కప్ టోర్నీ పేరిట నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలు అందరికీ అతిథులు చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, మెడల్స్ అందజేశారు. పోటీలు నిర్వహకులు ఎస్. పి. ఎం డి.నాయుడు వారి బృందం భారీ ఏర్పాట్లు చేసింది. దేశ విదేశాల క్రీడాకారులు, కోచ్ లు నాయుడును అభినందించారు. ప్రముఖ రిఫరీ వి. రవీంద్ర కుమార్, ఆర్గనైజర్లు ఎస్. కిషోర్ కుమార్, కె. హేమంత్, ఎం. సుందరం, ఎస్. వంశీ కృష్ణ గోపితో పాటు పలువురు క్రీడాకారులు ఇలా అంతా కలిసి వేలాది మంది పాల్గొన్నారు.

### ఘనంగా దత్తాత్రేయ స్వామి,

## అనఘాదేవీల కళ్యాణం

**పద్మనాభం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

మండలంలో లింగన్నపేట గ్రామంలో ఉన్న వేదమాత గాయిత్రీ ఆలయ ఆశ్రమ 12 వ వార్షికోత్సవంలో బాగంగా ఆదివారం దత్తాత్రేయ స్వామి, అనఘాదేవీల కళ్యాణంను ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ వద్ద పెళ్లిరాట ఉత్సవంను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న కళ్యాణ మండపంలో మామిడి తోరణాలు,పూలమాలు, విద్యుత్ కాంతులతో ఏర్పాటు చేసిన పెళ్లిపందిరలో దత్తాత్రేయ స్వామి, అనఘాదేవీల కళ్యాణంను అర్చకులు వేదమంత్రాలు,మంగళవాయిద్యాల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.సూర్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.





## సౌర యాగంలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న దంపతులు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** స్థానిక పాత శారదా స్కూల్ ప్రాంగణంలో ఆదివారం జరిగిన ద్వాదశ యంత్రార్చన సహిత సూర్య నమస్కార సౌర యాగంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆయన సతీమణి చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. ఆమె శ్రీ సూర్యనారాయణ స్వామివారి యంత్రాలను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి, ఋత్వికుల నుండి శేష వస్త్రం, ప్రసాదాలతో ఆశీర్వాదం పొందారు. ఈ సౌర యాగం మాఘమాస ఆదివార పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏకకాలంలో 12 మంది ఋత్వికులు సూర్యార్చన నిర్వహించి, సూర్య నమస్కారములు చేశారు. సుమారు వందమంది దంపతులు గణపతిపూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి, వారి స్వహస్తాలతో శ్రీ సూర్యనారాయణ స్వామికి అర్చన నిర్వహించారు. అనంతరం, జరిగిన సౌరయాగంలో పాల్గొని హెూమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన భక్తులు, పుర ప్రముఖులు, అధికారులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆటోని దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు..

**ఎలమంచిలి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త :** పట్టణంలోని కూరగాయల మార్కెట్ దగ్గర ఆటో కనబడుటలేదంటూ శనివారం రాత్రి కోనవానిపాలెం గ్రామానికి చెందిన సర్వసిద్ధి వరహాలు టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు టౌన్ ఎస్ఐ సావిత్రి తెలిపారు, టౌన్ ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో సర్వసిద్ధి వరహాలు తన ఆటోను కూరగాయల మార్కెట్ దగ్గర విడిచి మార్కెట్లోకి వెళ్లి తిరిగి తన ఆటో వద్దకు రాగా అక్కడ ఆటో కనిపించడం లేదని ఎవరో దొంగలించారని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గీతకులాల వారి మద్యం షాపుల లాటరీ ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా

**అనకాపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :** జిల్లా ఎక్సైజ్ ప్రోహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం గుండాల జంక్షన్ ఎస్ ఆర్ శంకరణ్ సమావేశ మందిరం లో ఈనెల 10వ తేదీ సోమవారం జరగాల్సిన గీత కులాల వారి మద్యం షాపుల లాటరీ ప్రక్రియను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావాలి అమలులో ఉన్నందున తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ సూపరింటిండెంట్ వి.సుదీర్ తెలిపారు. ఈ విషయం అభ్యర్థులు అందరు గమనించి సహకరించాలని ప్రోహిబిషన్ ఎక్సైజ్ సూపరింటిండెంట్ విజ్ఞప్తి చేసారు. లాటరీ ప్రక్రియకు సంబంధించి తదుపరి షెడ్యూల్ రెండు, మూడు రోజులలో విడుదల చేస్తామని ఆయన తెలిపినారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చన

**చోడవరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**



స్థానిక కేశవస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న 752వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలో గల అనేక మంది మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సుదర్శన సీతారామచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి సత్యనారాయణ, ఉపాధ్యాయుల శ్రీనివాస్, అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

# అమ్మకానికి క్వారీలు

- భూగర్భ గనుల శాఖ బంపర్ ఆఫర్
- అడ్డూ అదుపూ లేని అక్రమ మైనింగ్
- అక్రమ వ్యాపారాల సొమ్ము ఎవరి జేబుల్లోకి?



**అనకాపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :** కూటమి ప్రభుత్వంలో కళ్లు చెదిరే బంపర్ ఆఫర్ గనుల శాఖ అధికారులు అందిస్తున్నారు. అవినీతిలో రెవెన్యూ శాఖ ను ఈ శాఖ దాటేసింది. కింద నుంచి పైదాకా మామూళ్ల మత్తులో జోగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్న స్పందించకపోవడం విశేషం. అధికారికంగా క్వారీలకు అనుమతులు తెచ్చుకోవాలంటే అదొక పెద్ద ప్రహసనం. సంబంధిత అధికారులే రక రకాల కొర్రీలు పెడతారు. ఏదో రాజకీయ పలుకుబడో లేక పెద్ద మొత్తాలు సమర్పించో అనుమతులు తెచ్చుకున్నవారికి గనుల శాఖ అధికారులు బంపర్ ఆఫర్ ఇస్తున్నారు. అధికారికంగా రెండు హెక్టార్లు లీజుకు తీసుకుంటే అదనంగా మరిన్ని హెక్టార్లు తవ్వుకోవచ్చు. అదనంగా ఎంత తవ్వుకుంటే అందులో సగభాగం గనుల శాఖ కు ముట్టచెప్పాలి. గత ఆరు నెలలుగా ఇటువంటి వ్యాపారం మరింత జోరు అందుకుంది. దీనిపై సాక్షాత్తు తెలుగు దేశం పార్టీ కి చెందిన నాయకులు ఫిర్యాదు చేసిన గనుల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటే దందా ఎంత గట్టిగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. అనకాపల్లి మండలంలో రేయింబవళ్ళు అనధికార క్వారీలు పని చేస్తున్నాయి. ఒక్క క్వారీ అయినా అధికారులు తనిఖీ చేయలేదు ఎందుకు ? ఈ సొమ్ము అంతా ఎవరి జేబుల్లోకి వెడుతుంది. విషయాన్ని మైన్స్ అధికారులు దృష్టికి తీసుకు వెళితే పిట్ట కథలు చెబుతున్నారు తప్ప స్పందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మార్టూరు గ్రామం సర్వే నెంబర్ 1 లో క్వారీని గ్రామానికి చెందిన ఒక మాజీ సర్పంచ్ సుమారు రెండు హెక్టార్లు లీజుకు తీసుకున్నారు. లీజుకు తీసుకున్న స్థలంలో కాకుండా పక్కనే ఉన్న తుమ్మపాలలోకి చొచ్చుకువచ్చి మరీ అక్రమ దందా సాగిస్తున్నాడు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సాగుతున్న ఈ అక్రమ దందా పై గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు ఫిర్యాదు చేసినా మైన్స్ అధికారులు స్పందించలేదంటే ఎలాంటి మామూళ్ల మత్తులో జోగుతున్నారో అనే విమర్శలు వినిపిస్తున్నాయి. పై స్థాయిలో కూడా మామూళ్ళు వెడుతున్నాయా? అందుకే ఉన్నతాధికారులు స్పందించడం లేదా ? గనుల శాఖ లో జరుగుతున్న ఈ అక్రమ బాగోతాన్ని రుజువులతో సహా బయట పెడతామని మరోవైపు ప్రతిపక్ష పార్టీలు సవాల్ విసురుతున్నాయి? అక్రమ మైనింగ్ పై ఉన్నత స్థాయి విచారణ జరపాలనే డిమాండ్ పెరుగుతున్నా సంబంధిత శాఖ ఎందుకు మౌనంగా ఉంది. కూటమి ప్రభుత్వం కు చెడ్డపేరు తీసుకువస్తున్న మైనింగ్ అధికారులపై ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేయడానికి దేశం పార్టీ నాయకులు సిద్ధం అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## దేశవ్యాప్తంగా బీజేపీకి ఆదరణ పెరుగుతోంది

### ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీకి దేశవ్యాప్తంగా ఆదరణ పెరగడం శుభపరిణామమని ఎంపీ సీఎం రమేష్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ కి అఖండ విజయం కట్టబెట్టారని, 27 ఏళ్ల తర్వాత బిజెపి తిరిగి అక్కడ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అలాగే దక్షిణాదిలో కూడా బీజేపీ గ్రాఫ్ పెరుగుతుందని, రానున్న ఎన్నికల్లో కర్నాటక, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్నారు. బీజేపీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వలన పార్టీ కి ఆధరణ పెరుగుతుందని అన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ మధ్య తరగతి, పేదలను ఉద్దేశించి ప్రవేశపెట్టారని అన్నారు. ప్రధాని మోడీ అనకాపల్లి జిల్లాకు వరాలు కురిపించారని అన్నారు. అచ్యుతాపురం, నక్కపల్లి ప్రాంతాలలో భారీ ప్రాజెక్టులు రానున్నారని, నిరుద్యోగ యువతకు శుభపరిణామమని అన్నారు. అలాగే జిల్లాకు ఏడు కేంద్రీయ విద్యాలయాలు తీసుకువస్తానని, ప్రతి నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటు చేస్తానని చెప్పారు. అలాగే పర్యాటక రంగంగా అనకాపల్లి ని తీర్చిదిద్దుతామని చెప్పారు. అల్లూరి స్మృతివనం, ముత్యాలమ్మపాలెం బీచ్ అభివృద్ధి చేస్తామని చెప్పారు. రైల్వే జోన్ సాధించుకోవడం జరిగిందని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా విశాలమైన రోడ్లు నిర్మాణం చేపడతారని తెలిపారు.

## సముద్రంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు గల్లంతు..

**ఒకరు మృతి చెందగా.. మరొక యువకుల కోసం సముద్రంలో గాలిస్తున్న పోలీసులు..**

**ఇద్దరూ బీటెక్ విద్యార్థులే..**

**విశాఖలో నివాస స్వగృహంలో పండుకో కోసం వచ్చి మృతి..**



**ఎలమంచిలి ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** రాంబిల్లి మండలం వాడ్రాపల్లి బీచ్ వద్ద స్నానానికి దిగిన ఇద్దరు విద్యార్థులు అలలు తాకిడికి గల్లంతవ్వగా ఒకరిని ఒడ్డుకు చేర్చగా అప్పటికే మృతి చెందినట్లు రాంబిల్లి సిఐ నరసింగరావు తెలిపారు. రాంబిల్లి సీఐ నర్సింగరావు తెలిపిన వివరాలు ప్రకారం కంచరపాలానికి చెందిన సూర్య తేజ (17)అనిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ, పవన్ తేజ (17)విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతుండగా వీరు ఇరువురు అన్నదమ్ముల పిల్లలు, కుటుంబంతో కలిసి కొత్తపేట గ్రామానికి పండుగకు రాగా ఆదివారం సముద్ర స్థానానికి వచ్చి సముద్రంలో గల్లంతు అయినట్లు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకునేసరికి గల్లంతైన వారిలో పవన్ తేజ ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు. తేజ కోసం పోలీసులు సముద్రంలో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పరవాడ డిఎస్పి విష్ణు స్వరూప్ . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. చదువు కునే విద్యార్థులు ఇద్దరూ అన్నదమ్ములు పిల్లలు కావడం సముద్రంలో గల్లం తవడంతో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.






# ఘనంగా "ఎవరు గమనింప గలరు" సిడి ఆవిష్కరణ

## రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు డా.జాన్ వెస్లీ



జగదాంబ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ప్రముఖ రచయిత, గాయకుడు మాదే సుకుమార్ రచించిన "ఎవరు గమనింప గలరు" సిడి ఆవిష్కరణ కేఆర్ఎం కాలనీలోని బైబిల్ మిషన్ సెయింట్ దేవదాస్ చర్చిలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ హాజరై "ఎవరు గమనింప గలరు" సిడి ఆవిష్కరణ చేసారు. "ఎవ్వరు గమనింప గలరు" అనే ఈ ఆల్బమ్ ఈరోజు నా చేతుల మీద ఆవిష్కరిస్తున్నందుకు తనకు సంతోషంగా ఉందన్నారు. దీనిలో భాగంగా ముంగమూరి దేవదాసు గారి 65వ వర్ధంతి సభ నిర్వహించారు,ఆయన జీవిత కాలంలో ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా భారతదేశంలో క్రైస్తవ్యానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాదే దేవి సుందరమ్మ చింతపల్లివిజయ్ కుమార్ సునీత జోనాథన్ ఫెడ్రిక్, జాసన్ సుందర్, పూల శ్రీనివాస్ మరియు అధిక సంఖ్యలో మత పెద్దలు క్రైస్తవులు హాజరాయ్యారు.

# ప్రిన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టైటిల్ విజేతగా నందన్ తేజ్



జగదాంబ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ప్రిన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్టార్ కిడ్స్ ఫ్యాషన్ షో 2025లో విశాఖపట్నం టౌన్ కొత్తరోడ్ కు చెందిన ఉప్పల వి.ఎస్. నందన్ తేజ్ తన ప్రతిభను చాటుకున్నాడు.చైతన్య టెక్నో స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్న నందన్ తేజ్ ప్రిన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టైటిల్‌ను గెలుచుకుని ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు.ఈ పోటీ ఆంధ్రప్రదేశ్ స్థాయిలో హెూటల్ గ్రీన్ పార్క్ లో నిర్వహించగా దీనిలో 68 మంది పాల్గొన్నారు.. అనేక ఫ్యాషన్ రౌండ్స్, టాలెంట్ టెస్ట్స్ తర్వాత నందన్ తేజ్ తన ప్రత్యేకతను నిరూపించుకుని విజేతగా నిలిచాడు.నందన్ తేజ్ తండ్రి వి. వెంకటరావు సివిల్ ఇంజనీర్ కాగా, తల్లి వి. హరిత. చిన్నతనం నుంచి మోడలింగ్, ఫ్యాషన్ ఇండస్ట్రీపై ఆసక్తి కలిగిన నందన్, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ రంగంలో అడుగుపెట్టాడు.

# మహాశివరాత్రి గోడపత్రిక ఆవిష్కరణ



అగనంపూడి ప్రభాత వార్త.

మహాశివరాత్రి సందర్భంగా గాజువాక శాసనసభ్యులు.పల్లా శ్రీనివాసరావు గారులి చేతులు మీదుగా శ్రీ శ్రీ శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయం (శివాలయం), మహాశివరాత్రి సందర్భంగా గోడపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, భక్తి భావంతో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి,ప్రసాద్,జనసేన పార్టీ సీనియర్ నాయకులు దుల్లా రామునాయుడు,వైఎస్ఆర్సీపీ నాయకులు పూర్ణ నంద శర్మ,తెలుగుదేశం పార్టీ 85వ వార్డ్ ఇంచార్జ్ గంతకోరు అప్పారావు,ప్రెసిడెంట్ కర్రి దసేంద్ర, సెక్రెటరీ విందుల రాజు, చందు రమేష్79వ వార్డ్ జనసేన ప్రెసిడెంట్ మెడశెట్టి విజయ్, పెదమడక గ్రామ పెద్దలు మోటూరు వెంకట రమణ,మజ్జి శ్రీను,నెల్లి శ్రీను,వంకర రాము, అమరపిన్ని గోవిందరావు, మాడుగుల చిన్నారావు, విందుల చిరు రాజు,సుశీల గజేంద్ర రావు, గెద్దాడ సత్యనారాయణ, ఎల్.వి.రమణ, దొడ్డి దేముడు, విందుల వరహాలు మరియు ఆలయ కమిటీలో సభ్యులు పాల్గొన్నారు.

# లీలా మాధవస్వామి ఆలయంలో వైభవంగా మాఘ మాస వేడుకలు

## పుణ్యస్నానాలతో జనసంద్రమైన జలధార ప్రాంతం



మాధవధార ఫిబ్రవరి 09 ప్రభాత వార్త.

ఎంతో విశిష్టత కలిగిన మాధవధారలో గల శ్రీ లీలా మాధవస్వామి దేవాలయంలో ఆదివారం నాడు వైభవంగా మాఘ మాస వేడుకలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వరహానరసింహం, శ్రీనివాసం ,గోవింద, రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో మాఘ మాసంలో వచ్చే రెండవ ఆదివారం సందర్భంగా సందర్భంగా మాధవస్వామి ఆలయం వద్ద వేకువ జాము నుంచే విశేష పూజలు నిర్వహించారు.వేకువ జాము నుంచే భక్త జనం పోటెత్తారు.ఏటా మాఘమాసంలో ఈ ఆలయంలో ఉత్సవాలు జరగడం సంప్రదాయంగా వస్తోంది.తెల్లవారు జాము నుంచి మాధవధార వద్ద గల జలదారలో స్నానాలు చేసి,పుణ్యస్నానాలతో జలధార ప్రాంతం అంత జనసంద్రంగా మారి కొలహాలంగా మారింది.మాఘమాసం రెండవ వారం రోజు కావడంతో శ్రీ మాధవస్వామి తీర్ధ మహెూత్సవం సందర్భంగా ఒరిస్సా,విజయనగరం,ఉమ్మడి విశాఖ జిల్లాల నుండి స్వామి వారిని దర్శనం కోసం భక్త జనం వేలాదిగా తరలి వచ్చి లీలా మాధవ స్వామి వారిని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా మాధవ స్వామి ఆలయ ప్రాంగణంలో సనపల సూర్యనారాయణ, అన్నపూర్ణ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు సనపల సత్యనారాయణ, పద్మావతి దంపతుల దంపతులచే సుమారు 1600 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కంచరపాలెం పోలీస్ స్టేషన్ లా అండ్ ఆర్డర్ సీఐ కె.రవి కుమార్,ఎస్ ఐ ఎం.రవి కుమార్,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త సనపల బంగార్రాజు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ పురాణాలు ప్రకారం తెల్లవారు ఝామున వెళ్లి సముద్రస్నానము,జలధార స్నానం చేయడం మంచిదని పండితులు చెబుతున్నారని, మాఘమాసం,కార్తీక మాసం,వైశాఖ మాసంలు ఎంతో ఉత్కృష్ట మైనవని,ఆ నెలలో దేవతారాధన మరింత శ్రేష్టమైనది.ఈ రోజున ఏ నియమాన్ని పాటించినా అది విశేష ఫలితం ఇస్తుందని భక్తుల విశ్వాసం అని అన్నారు.మాఘ మాసంలో సముద్రస్నానం మహిమాన్విత ఫలదాయకమన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బంది,దేవస్థానం సిబ్బంది,మాధవధార గ్రామ స్థానికులు పలు ఏర్పాట్లు చేసి పర్యవేక్షణ చేసారు.ఈ కార్యక్రమంలో సనపల సత్యనారాయణ,పద్మవతి,పప్పల వరహానరసింహం,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పద్యపఠనంలో ప్రతిభ చూపిన

# చిన్నారులకు ప్రశంసాపత్రాలు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

అనంతచ్ఛందం,నానీస్ మహతీ ఛానల్ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా నిర్వహిస్తున్నసీనియర్స్ విభాగం పద్యపఠనం పోటీలలో విశేష ప్రతిభ కనబరచిన నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూల్ విద్యార్థుల కు శనివారం ఉపమాక లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థుల కు ప్రశంసా పత్రములను అందజేసినట్లు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు తెలియజేశారు.పద్యగురు సార్వభౌమ తోపెల్ల బాల సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో ప్రతీనెల నాలుగవ ఆదివారం జూమ్ ద్వారా ఈ పోటీలను నిర్వహించి ప్రశంసా పత్రాలను అందించడం జరుగుతుందన్నారు.బాల సుబ్రహ్మణ్య శర్మ తెలుగు సాహిత్యంలో ఎనలేని సేవలను అందిస్తున్నారని,ఎందరినో విద్యార్థులను బాల కవులుగా తీర్చిదిద్దడంలో ఆయన కృషి అభినంద నీయమని ఆయన పేర్కొన్నారు. జనవరి 23 న నిర్వహించిన పద్యపఠనపోటీలలో ప్రతిభ చూపిన చిన్నారులకు అనంతచ్ఛందం. ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలు అందించారన్నారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపమాక దేవస్థానం ప్రధానార్చ కులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు,డా.వేదాల గాయత్రీదేవి, కంది శంకరయ్య, మెరుగుమిల్లి వేంకటేశ్వర రావు,యాజ్ఞవల్క్యశర్మ ఆకుండి శైలజ ,కవి పండితులు భమిడిపాటి కాళిదాసు, మెరుగుమిల్లి వేంకటేశ్వరరావు తదితరుల చేతులమీదుగా వీటిని అందించారు.

# సాలికమల్లవరంలో ఇద్దరు మహిళలపై దాడి

గొలుగొండ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



సాలికమల్లవరం గ్రామంలో ఆదివారం ఇద్దరు మహిళలపై గ్రామానికి చెందిన ఒక వ్యక్తి దాడి చేసి గాయపరిచిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం అదే గ్రామానికి చెందిన మాతే రాజబాబు అనే వ్యక్తి గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలపై కర్రలతో దాడి చేశాడు. ఈ దాడిలో కొత్త వరహాలమ్మ(75), కొత్త రాము( 45) తీవ్ర గాయాలయ్యాయి. గత నాలుగు రోజుల క్రితమే ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు గొడవపడి నా సంఘటన పాఠకులకు తెలిసిందే. ఈ క్రమంలోనే మాతే రాజబాబు ఆదివారం ఇద్దర మహిళలపై దాడి చేశాడని పోలీసులు తెలిపారు. గాయపడిన ఇద్దరు మహిళలను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించామని అన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని పోలీసులు తెలిపారు.

# ఘనంగా అమ్మవారి సారె ఊరేగింపు



అనకాపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :

పట్టణంలోని విజయ రామరాజుపేటలో శ్రీ మరిడిమంబ అమ్మవారి ఆలయం 9 వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం అమ్మవారికి భక్తులు సారి సమర్పించారు. విజయరామరాజుపేట చుట్టుపక్కల విధులు నుండి మహిళలు వివిధ రకాల పిండి వంటలు, స్వీట్లు తయారుచేసి ఘనంగా ఊరేగింపు జరిపి అమ్మవారికి సమర్పించారు. గ్రామ కమిటీ చైర్మన్ ఆళ్ల శివరామ సత్యనారాయణ, కార్యదర్శి పలకా రాము, ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు, ట్రెజరర్ పిట్ట బుద్దేశ్వరరావు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఆశీస్సులు అందజేసిన మాతృమూర్తులు

(నక్కపల్లి ప్రభాత వార్త)



నక్కపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న పదోతరగతి ఇంటర్మీడియట్ విద్యార్థిని లను వారి తల్లులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆశీర్వదిస్తూ దీవెనలు అందజేశారు. ప్రిన్సిపల్ సువర్ణ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం ఆదివారం కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరీక్షలకు పిల్లలు ఏ విధంగా సిద్ధం చేయాలి వారికి ఎటువంటి ప్రోత్సాహం అందించాలి ధైర్యం కల్పించాలని వివరించారు. ఈ ఏడాది మంచి ఫలితాలు తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేస్తున్నామని మా కృషికి మీ తోడ్పాటు ఉంటే మంచి ఫలితాలు సాధించగలుగుతామని సువర్ణ తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం వారి వారి పిల్లలు మాతృమూర్తులకు పాదాభివందనాలు చేస్తూ ఆశీస్సులు పొందారు. మాతృమూర్తులతో పాటు ఉపాధ్యాయులు కూడా వారి ఆశీస్సులను అందజేశారు. తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ విజయలక్ష్మి కూడా ఉన్నారు.



# పి ఎం కీసాన్ లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి

## వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్.

(నక్కపల్లి ,ప్రభాతవార్త)

మండలం లో వున్న రైతులు అందరూ ప్రత్యేక గుర్తింపు కోసం ఆర్ ఏస్ కే లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలం లో సుమారు 12750 పి ఎం కిసాన్ లబ్ధి దారులు వున్నారు.ఇప్పటి వరకు 18విడతలు అందాయని తెలిపారు. తదుపరి 19వ విడత చేకూరాలంటే ఈ గుర్తింపు కార్డు ఉండాల్సిందేనని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు అందరూ నమోదు చేసుకోవాల్సింది గా కోరారు. ఇందుకు అనుగుణము గా ఆర్ ఏస్ కే సిబ్బంది కి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.

# ఎంపీ సీఎం రమేష్‌ను కలిసిన "బోడపాటి

"(నక్కపల్లి, ప్రభాతవార్త)



రాజమహేంద్రవరంలో జరిగిన ఒక ఎంపీ సానా సతీష్ అభినందన కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ ను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్త మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

# పాఠశాలను సందర్శించిన జబర్దస్త్ సత్తిపండు






( నక్కపల్లి, ప్రభాత వార్త)

ఎస్ .రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగుమ్ములూరు ను ప్రముఖ నటులు జబర్దస్త్ సత్తిపండు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సత్తిపండు పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని జయించి చదివితే మంచి ఫలితాలను సాధించగలరని సూచించారు. ఆరోగ్యకరమైనటువంటి ఆహార పదార్థాలు మాత్రమే విద్యార్థులు స్వీకరించాలని జంక్ ఫుడ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని తెలియజేశారు. నిద్రపోయేటప్పుడు కనేది కల సమాజాన్ని మేలుకొల్పేది కళ అని విద్యార్థులు కళ ల పట్ల అవగాహన కలిగి ఉంటే ఎల్లప్పుడూ నూతన ఉత్సాహంతో జీవితాన్ని కొనసాగించగలమని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవ తరగతి గణితంలోని కొన్ని మెళుకువలను విద్యార్థులకు వివరించారు. వారితోపాటు ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మోటూరి నాగేశ్వరావు, సుధాకర్, నాయకులు శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# సిమెంట్ ఇటుకపడి బాలుడు మృతి



కొయ్యూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండలంలోని కొమ్మిక పంచాయతీ, కొత్త బొర్రంపేట గ్రామానికి చెందిన మర్రి రాజుబాబు కుమారుడు మర్రి భీమేశ్వరరావు(5) ఆదివారం ప్రమాదవశాత్తు సిమెంట్ ఇటుక పడి మృత్యువాత పడినట్లు మృతుని చిన్నాన్న అర్జున్ రెడ్డి తెలిపారు. దీంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కళ్ళ ముందు ఆటపాటలతో అలరించే బాలుడు ఒక్కసారిగా ఇలా ప్రమాదానికి గురై మృత్యువాత పడడంపై కుటుంబీకులు, బంధువులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాగా గ్రామంలో ముగ్గురు పిల్లలు ఆడుకుంటుండగా గోడ కూలి, ఇటుక తలపై పడి బాలుడు అక్కడికక్కడే మృతిచెందినట్లు చిన్నాన్న అర్జున్ రెడ్డి తెలిపారు.

# గుంటపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాయకరావుపేట ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :



అపూర్వ విద్యార్థుల స్నేహానికి నాంది పడి నాలుగు దశాబ్దాలు గడిచింది.అయినప్పటికీ ఒకరి నొకరు మర్చిపోలేదు.ఆరోతరగతిలో చిగురించిన స్నేహం పదోతరగతితో ముగిసి దూరమవుతుందని బావించిన వారందరికి ఒకరిద్దరి బాల్య స్నేహితుల చొరవతో ఈ రోజు ఒకచోట కలుస్తారని కలలో కూడా ఊహించలేదు.మండలంలోని గుంటపల్లిలో గల పాఠశాలలో నాలుగు దశాబ్దాల క్రితం 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువులు సాగించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సభ అక్కడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆ విద్యార్థుల ఆత్మీయ పలకరింపులు, ఆప్యాయతలు, అనురాగాల నడుమ ఆదివారం ఘనంగా జరిగింది దాదాపు 40 ఏళ్లు గడచిపోయినప్పటికీ వారి స్నేహబంధం మాత్రం అలాగే ఉంది. ఈబాల్యస్నేహితుల కలయికకు గుంటపల్లి జడ్పి ఉన్నతపాఠశాల విద్యార్థుల అపూర్వ కలయికకు వేదికయింది.మండలంలోని గుంటపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో ఆరోతరగతినుంచి పదోతరగతి వరకు కలసి చదువుకున్న పూర్వ విద్యార్థులు(టెన్1987 బ్యాచ్) ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో వారంతా ఒక చోట చేరి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.తమతో చదివి వివిధ కారణాలతో చనిపోయిన తోటి స్నేహితులు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు శ్రద్ధాంజలి ఘటించారు. వారితో తమ అనుబందాన్ని గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు పలకరించుకుంటూ యోగక్షేమాలను తెలుసుకోవడం అబ్బురపరచింది. చదువుకున్న రోజుల్లో చేసిన అల్లరి చేష్టలను గుర్తు చేసుకుంటూ ఉదయంనుంచి సాయంత్రం వరకు గడిపారు. పరీక్షల సమయంలో పోటీపడి చదివి ఉత్తమ ఫలితాలు సాదించేందుకు వేసే ఎత్తుగడలను గుర్తు చేసుకున్నారు. ఈ స్నేహబంధం ఇలాగే కొనసాగాలని ప్రతి ఏటా పూర్వ స్నేహితులంతా ఒక చోట కలసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెద్దం బుజ్జి, డీసీసీబి మాజీ డైరక్టర్ గెద్దం కన్నబాబు, ఎంపిటీసీ లచ్చబాబు,పూర్వ విద్యార్థులు ఆచంట రామకృష్ణ, యాదాల దయానంద్,కర్రిరమేష్, వరహాలు.టి శ్రీనివాస్,దండుశివ, బాల చంద్రమౌళి, సుందరి లత, జానకీదేవి,కుండా విజయలక్ష్మి,సత్యవతి ,అన్నపూర్ణ,పల్యేల శ్రీదర్, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహం అనే బంధానికి మరేదీ సాటిరాదు

## జబర్దస్త్ కమేడియన్ సత్తిపండు

## గుంటపల్లిలో గురుతుల్యులకు పూర్వ విద్యార్థుల ఘన సన్మానం



పాయకరావుపేట ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:




స్నేహాను బంధానికి మరేదీ సాటి రాదని జబర్దస్త్ కమేడియన్ సత్తిపండు అన్నారు. మండలంలోని గుంటపల్లిలో గల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన (నాలుగు దశాబ్దాల క్రితం 6వ తరగతి నుంచి 10 వరకు చదివిన) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మీయ అభిమాన పూర్వ విద్యార్థులు అప్పట్లో తమకు విద్యనేర్పిన అందుబాటులో ఉన్న గురుతుల్యులు ప్రసాదరావు, రామనాగులు సహా ఈ సమ్మేళనానికి ఆహ్వానించిన అతిథులను విద్యార్థులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జబర్దస్త్ కమేడియన్ సత్తిపండు మాట్లాడుతూ ఎంతటి ఉన్నత స్థితిలో ఉన్నా ఒరేయ్ అని పిలవగల చొరవ ఒక్క స్నేహితుడికి మాత్రమే ఉందన్నారు. స్నేహితుడికి మరెవరూ సాటిరారన్నారు. వ్యక్తిగత పనిపై గుంటపల్లి వచ్చిన తనకు పూర్వ విద్యార్థుల సమ్మేళనం చూసి చాలా ఆనందం అనిపించిందన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జీసీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెద్దం బుజ్జి మాట్లాడుతూ గుంటపల్లి పాఠశాలలో సుమారు నలభై ఏళ్ల క్రితం చదివిన విద్యార్థులు ఒక చోట చేరి స్నేహబందాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు. మీ స్నేహం చిరకాలం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.సుమారు నలభై ఏళ్ల తర్వాత కలుసుకునేలా చేసిన పూర్వ విద్యార్థుల లింగంపల్లి చిన్నారావు,పి రాజారావు, నాగభూషణం, శివవర్మ, రమేష్ లకు సహా విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో డీసీసీబి మాజీ డైరక్టర్ గెద్దం కన్నబాబు, ఎంపిటీసీ లచ్చబాబు,పూర్వ విద్యార్థులు ఆచంట రామకృష్ణ, యాదాల దయానంద్,కర్రిరమేష్, వరహాలు.టి శ్రీనివాస్,దండుశివ, బాల చంద్రమౌళి, సుందరి లత, జానకీదేవి,కుండా విజయలక్ష్మి,సత్యవతి ,అన్నపూర్ణ,పల్యేల శ్రీదర్, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు కాలువలో మహిళ, బాలుడి మృతదేహాలు లభ్యం

## హోంగార్డు ఝాన్సీ, కుమారుడు దినేష్ కార్తీక్‌గా గుర్తించిన పోలీసులు.

## కుటుంబ కలహాలే కారణమా



అనకాపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త :

అనకాపల్లి సబ్ డీఎస్పీ కార్యాలయంలో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న అట్టా ఝాన్సీ (27), కుమారుడు అట్టా దినేష్ కార్తీక్ (4)తో పాటు ఏలేరు కాలువలోకి దూకి బలవన్మరణానికి పాల్పడినట్లు అనకాపల్లి పోలీసులు తెలిపారు. అనకాపల్లి మండలం తుమ్మపాల వద్ద గల ఏలేరు కాలువలో ఆదివారం మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలు పరిశీలించిన పోలీసులు కసింకోట మండలం అట్టా వీధికి చెందిన అట్టా ఝాన్సీ, ఆమె కుమారుడు అట్టా దినేష్ కార్తీక్ (4) గా గుర్తించారు. గత శుక్రవారం కుటుంబ కలహాలతో తన కొడుకును తీసుకొని ఇంటి నుండి ఝాన్సీ వచ్చేసిందన్నారు. కొడుకు దినేష్ కార్తీక్ తో పాటు ఏలేరు కాలువలోకి దూకేసి ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడించారు. మృతురాలు ఝాన్సీ అనకాపల్లి డి.ఎస్.పి కార్యాలయంలో హెూంగార్డు గా విధులు నిర్వహిస్తుందని, కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని పట్టణ పోలీసులు తెలిపారు.

# నకిలీ రైతులకు అడ్డుకట్ట 'ఫార్మర్ రిజిస్ట్రీ'

## మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి

కొయ్యూరు ఫిబ్రవరి9 ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కొరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నకిలీ రైతులపాలు కాకుండా అడ్డుకట్ట వేసేందుకే కేంద్ర ప్రభుత్వం 'ఫార్మర్ రిజిస్ట్రీ ' పథకాన్ని ప్రవేశపెట్టిందని మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి తెలిపారు. రైతుల సంక్షేమ పథకాలు రైతులకు సక్రమంగా అందకపోగా నకిలీలపరం అవుతున్నాయని, ఆ అక్రమాలకు అడ్డుకట్టు వేసేందుకు, అర్హులకు లబ్ధి చేకూరేందుకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ అనే పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీపథకంలో ప్రతి రైతుకు ఒక విశిష్ట సంఖ్య నమోదు చేయాలని, దీని ద్వారా ప్రతి రైతుకు నిర్దిష్ట సంఖ్య ఇవ్వాలని అన్నదాతల వివరాలను నమోదు చేసే ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు.దీనిలో భాగంగా మండలంలో శుక్రవారం నుంచి ఈ ప్రక్రియ ప్రతి రైతు సేవ కేంద్రంలో ప్రారంభించామన్నారు. నిర్దేశించిన ఇంటర్నెట్ పోర్టల్ లోఅన్నదాతల ఆధార్ నెంబర్ని వేసి, చరవాణికి అనుసంధానమైన మొబైల్ నెంబర్ తో ఉపయోగించి ఈ యొక్క విశిష్ట సంఖ్యను కేటాయిస్తారన్నారు. ప్రభుత్వ పథకాలు, పరికరాలు, రాయితీలు పొందడానికి అధికారకంగా ఈ నెంబరు ఉపయోగపడుతుందన్నారు. ఈ విశిష్ట సంఖ్య ద్వారా అవసరమైన సమయాల్లో రైతులను గుర్తించడం జరుగుతుందని,అర్హులైన రైతులను గుర్తించడం జరుగుతుందన్నారు.పంటల బీమా, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ మొదలైనవి రావాలంటే ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరన్నారు. పంట రుణాలు పొందుటకు కూడా ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరి అవుతుందన్నారు.పట్టా భూమి కలిగి ఉన్న ప్రతి రైతు తమ యొక్క ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు తీసుకొని రైతు సేవా కేంద్రాలలో సిబ్బందిని సంప్రదించిన యెడల రైతు సమక్షంలోనే కంప్యూటర్లో డేటాను వేసి మొబైల్ కి వచ్చిన ఓటీపీని వేసిన వెంటనే నమోదు ప్రక్రియ పూర్తయి ప్రత్యేక సంఖ్య వస్తుందని, మండలంలో రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఉమాదేవి కోరారు.

# దళారీ వ్యవస్థ నుంచి మన్యం కాఫీ రైతులను కాపాడాలి

- మన్యంలో దిగుబడి కాఫీని మొత్తం జిసిసి - ఐటిడిఎ కొనుగోళ్లకు చర్యలు తీసుకోవాలి
- ప్రైవేటు వ్యాపారుల కాఫీ రవాణా కుచెక్ పోస్టుల వద్ద అనుమతులు రద్దు చేయాలి



**అంతర్జాతీయ స్థాయి మార్కెట్ లో అరకు కాఫీకి మంచి గిరాకీ ఉంది.పాడేరు ఏజెన్సీలో గిరిజనులు పండించే కాఫీ ని సేంద్రీయ ఎరువులతో సాగు చేయడంతో నాణ్యమైన కాఫీ పంట దిగుబడితో అరకు కాఫీ ఎంతో రుచికరంగా ఉంటుంది.దీంతో అరకు కాఫీ కి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉంది.అంతేకాకుండా అరకు కాఫీని విదేశాల్లో ప్రభుత్వం ప్రమోట్ చేయడంతో మార్కెట్ లో గిట్టుబాటు ధరతో పాటు అనేక సార్లు అరకు కాఫీ అవార్డులు కూడా అంతర్జాతీయ స్థాయిలో రావటంతో అరకు కాఫీ కి ప్రపంచంలోనే ప్రత్యేక ఖ్యాతి వచ్చింది. అయితే కాఫీ నీ సాగు చేస్తున్న రైతులకు మాత్రం ఇప్పటికీ సరైన గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించకపోవడంతో విఫలం చెందుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీలో రైతులు సాగు చేసి కాఫీ పండ్లను దిగుబడి చేసిన కాఫీని జీసిసి. -ఐటిడిఎ పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడానికి ముందుకు రావటం లేదు.దీంతో రైతుల నుంచి దళారులు కాఫీ కొనుగోళ్లకు ముందుకు రావడంతో ఆసమయంలో జి సి సి చెల్లిస్తున్న ధర కొంత తగ్గిస్తూ రైతుల నుంచి కొనుగోలు చేస్తూ దళారీలు లక్షలాది రూపాయలు లాభాలను ఆర్జిస్తున్నారు.**

**పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** ఏజెన్సీలో 1982-86 సంవత్సవరాల్లో 2లక్షల 52 వేల ఎకరాల్లో కాఫీ సాగును అప్పటి ప్రభుత్వం చేపట్టింది. అయితే కొన్ని కాఫీ మొక్కలు దిగుబడి రావటం అనంతరం మొక్క ముదిరిపోవడంతో కాఫీ దిగుబడి ఆగిపోవడం మన్యంలో జరుగుతూ వస్తూ ఉంది.ప్రస్తుత పాడేరు ఏజెన్సీలో సుమారు ఒక 1 లక్ష 50 వేల ఎకరాల్లో కాఫీ పంట దిగుబడీవస్తుంది.కాఫీ సాగు చేస్తూ సుమారు 2.40 లక్షల మంది గిరిజనులు కాఫీ సాగుపై ఉపాది పొందుతున్నారు.గిరిజనులు కాఫీ తోటలను సేంద్రీయ వ్యవసాయంతో సాగు చేయడంతో ప్రతీ ఏడాది అధిక దిగుబడి వస్తూ ఒక గిరిజన కుటుంబం ఏడాదికి యాభై వేల రూపాయలు వరకు అదాయం సంపాదిస్తున్నారు. ఈ ఏడాది అధిక కాఫీ దిగుబడి రావడంతో గిరిజన సహకార సంస్థ, ఎన్ జి ఓ లు,రైతు ఉత్పత్తి దారులు,ప్రైవేటు వ్యాపారులు కాఫీ కొనుగోళ్లల్లో ప్రస్తుతం నిమగ్నమై ఉన్నారు. ఒక ఎకరానికి 600 కేజీ కాఫీ దిగుబడి వస్తుంది.అంటే ప్రతీ ఏడాది మన్యంలో సుమారు 9 లక్షల మెట్రిక్ టన్నులు కాఫీ దిగుబడి వస్తుంది. అయితే దిగుబడి వచ్చిన కాఫీ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదు.దీంతో దళారీలు రంగంలోకి దిగుతూ ఇదే అదునుగా కాఫీ నీ పండించే రైతుల గ్రామాలకు వెళ్లి మార్కెట్ లో ఉన్నరేటు కంటే తక్కువగా కొనుగోలు చేస్తూ లక్షల్లో లాభాలు పొందుతున్నారు.మన్యంలో దిగుబడి అవుతున్న సుమారు 9 లక్షల మెట్రిక్ టన్నుల కాఫీ గిరిజన సహకార సంస్థ(జిసి సి) కేవలం ప్రతీ ఏడాది సుమారు 15 వందల మెట్రిక్ టన్నులు కాఫీని మాత్రమే రైతుల నుంచి కొనుగోళ్లు చేస్తూ ఉంది.జి సి సి అధికారులు, సిబ్బంది గ్రామాల్లోకి కాటాలను పట్టుకొని వెళ్లి కాఫీ కొనుగోళ్లు చేస్తున్నారు. అయితే నాణ్యతను బట్టే ధర జి సి సి ధరను రైతులకు చెల్లిస్తున్నారు. దింతో ప్రతీ ఏటా దిగుబడి వచ్చిన కాఫీ జీసీసీ కంటే దళారులు అధికంగా రైతుల నుంచి కాఫీ నీ కొనుగోళ్లు చేస్తూ లక్షల్లో కాఫీ వలన దళారీలు లాభాలు పొందుతున్నారు.గిరిజన రైతులు పండించిన కాఫీ పండ్లు ఎండ బెట్టినా పూర్తి గా కాఫీ పిక్కలు అరక పోయినా దళారీలు కాఫీ రైతుల గ్రామాల్లోకి కాటాలు పట్టుకొని వెళ్లి రైతుల నుంచి తడిగా ఉన్న కాఫీని కొనుగోలు చేస్తూ తునికల్లో మోసాలకు పాల్పడుతూ గిరిజన రైతులను నమ్మించి మోసం చేస్తున్నారు.అంతే కాకుండా ఏజెన్సీలో రైతుల నుంచి దళారీలు సేకరిస్తున్న కాఫీ నీ దళారీలు దర్జాగా మైదానం ప్రాంతాలకు రవాణా చేస్తూ అధిక లాభాలకు మార్కెట్ లో కాఫీని విక్రయిస్తున్నారు.ఏజెన్సీలో ఉన్న చెక్ పోస్టులు వద్ద కూడా కాఫీ రవాణా కు అభ్యంతరాలు చెప్పకపోవడంతో కాఫీ కొనుగోళ్లు చేస్తున్న దళారీల కాఫీ వ్యాపారం ముడుపువ్వులు ఆరు కాయలుగా మారింది. దళారీలపై ప్రభుత్వం గానీ అల్లూరి జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోకుండా ఉండటంతో దళారీలదే రాజ్యంగా మారింది.ఏజెన్సీలో రైతులు పండిస్తున్న కాఫీ పంటను దళారీలు అదును చూసి కొనుగోళ్లు చేస్తూ లాభాలు బాట పడుతున్నారు.జి సి సి అధికారులు గిరిజన రైతులు పండిస్తున్న కాఫీ మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటే జీసీసీ లేదా ఐటిడీఏ ఏజెన్సీలో దిగుబడి అయ్యే ప్రతీ కాఫీ గింజను కొనుగోళ్లకు శ్రీకారం చుడితే గిరిజన కాఫీ రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడమే కాకుండా రైతులను లక్షాదికారులుగా మారే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.జి సి సి అధికారులు ప్రతీ ఏటా సీజన్ ముందుగానే కాఫీకి గిట్టుబాటు ధర ప్రకటిస్తే రైతులు జి సి సి విక్రయించడానికి ఇష్టపడతారు.ప్రస్తుతం మూడు రకాలుగా ఉన్న కాఫీ ధరలను జి సి సి పెంచింది.సీజన్ ప్రారంభంలో అరేబికా పార్చమెంట్ కేజీ కాఫీ 350 రూపాయలు ఉండగా దానిని 400 వందల రూపాయలు,అరెబికా చెర్రీ రకం కాఫీ 230 ఉండగా 250 రూపాయలు రాబస్టా చెర్రీ రకం 160 రూపాయలకు జి సి సి కొనుగోళ్లు చేస్తుంది. అయితే జి సి సి ఉన్నతాధికారులు సీజన్ ముందుగానే అపెక్స కమిటీ సమావేశం ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర ప్రకటిస్తే కాఫీ రైతులు దళారీ వ్యాపారుల జోలికి వెళ్లే అవకాశాలు తక్కువగా ఉంటాయని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అయితే జి వి సి చెల్లిస్తున్న కిలో కాఫీ ధరకంటే దళారీ వ్యాపారులు తక్కువ రేటు చెల్లిస్తూ తునకల్లో మోసాలు చేస్తూ ఉండటంతో రైతుల శ్రమను వ్యాపారులు దోచుకుంటున్నట్టు గా ఉంది. దళారీ వ్యాపారులు మన్యంలో కాఫీ కొనుగోళ్లు చేయకుండా కఠినంగా వ్యవహరిస్తూ ఏజెన్సీ చెక్ పోస్టుల వద్ద జిసిసి తప్పా మరే వ్యాపారులకు కాఫీ రవాణా పై అనుమతులు ఇవ్వకుండా కఠిన ఆంక్షలు పెడితే ఖచ్చితంగా దళారీ వ్యవస్థను నిర్మూలించవచ్చని గిరిజన రైతులు చెబుతున్నారు.దళారీలు గిరిజన కాఫీ రైతుల ఆర్థిక ఇబ్బందులను పసిగట్టి కాఫీ సాగు చేస్తున్న రైతుల వద్దకు ముందుగానే వెళ్లి కాఫీ దిగుబడి అయితే తనకే విక్రయించాలని ఒప్పందం కుదుర్చుకుని ఆ రైతుకు అడ్వాన్సుగా డబ్బులు ఇస్తూ రైతులను వారి గుప్పెట్లో పెట్టుకుంటూ దిగుబడి వచ్చిన వెంటనే ఆయా గ్రామాల్లోకి వెళ్లి రైతుల నుంచి కాఫీనీ తీసుకుంటూ దర్జాగా కాఫీ పిక్కలను తరలించుకు పోతున్నారు.దీంతో రైతుకు గిట్టుబాటు ధర రాకపోగా వారి ఏడాది పాటు కష్టం దళారీల పాలవుతున్నాయి.ఏజెన్సీలో దిగుబడి అవుతున్న కాఫీ మొత్తాన్ని ప్రభుత్వం జి సి సి ద్వారా కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటే గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందటం కాకుండా జి సి సి అభివృద్ధి లో పురోగతి సాధించే అవకాశాలు ఉన్నాయి.గ్రామాల్లోకి దళారీలు ప్రవేశించి రైతులను నమ్మించి తునికల్లో అవకతవకలు మోసం చేస్తూ ఉన్నారని దళారీలు కాఫీని కొనుగోలు చేయకుండా నిరోధించాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లగా ఏజెన్సీలో దిగుబడి అవుతున్న కాఫీ మొత్తం కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నందున దళారీ వ్యవస్థను నిరోధించలేమని రైతుల్లో మార్పు రావాలని.. రైతుల్లో అవగాహన తీసుకు రావాలని ఆ దిశగా జి సి సి అధికారులు, సిబ్బంది శ్రమించాలని చెప్పడం కొసమెరుపు.ప్రస్తుతం ఏజెన్సీలో కాఫీ కి ఫ్రీ మార్కెట్ ఉండటంతో దానిని నిరోధించే చర్యలు అధికారులు తీసుకుంటే కాఫీ రైతు కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవకాశాలు ఉన్నాయి.మన్యంలో దళారీ వ్యవస్థను రూపుమాపకపోతే రైతుల అభివృద్ధి ప్రక్కన పెడితే కాఫీ పిక్కలు వ్యాపారం ద్వారా లక్షలు అర్జిస్తున్న దళారీ వ్యాపారులు కోట్లకు పడగలెత్తే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పడంలో సందేహం లేదు. అరకు కాఫీకి అంతర్జాతీయ మార్కెట్ లో మంచి గిరాకీ ఉంది.అరకు కాఫీ నాణ్యతతో కూడుకున్న కాఫీ అని అయితే దళారీ వ్యాపారులు ప్రస్తుతం పూర్తిగా ఎండని తడిగా ఉన్న కాఫీ పిక్కలను కొనుగోళ్లు చేస్తున్నారు.తడిగా ఉన్న కాఫీ పిక్కలు మార్కెట్ కు వెళితే అరకు కాఫీ నాణ్యత లోపిస్తుందని చెడ్డపేరు అంటూ వస్తే మార్కెట్ లో అరకు కాఫీ ఇమేజ్ దెబ్బతినే ప్రమాదం ఉందని డామేజ్ జరగక ముందే జి సి సి అధికారులు ప్రభుత్వం మేలుకోవాలని లేదంటే ఎంతో ఖ్యాతి ఉన్న అరకు కాఫీ ఇమేజ్ డామేజ్ అవితే మార్కెట్ లో తేరుకోవడం కష్టం అంటూ జి సి సి అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జి సి సి అధికారులు,సిబ్బంది గిరిజన గ్రామాలకు కష్టాలు పట్టుకొని వెళ్లి నాణ్యమైన కాఫీ కొనుగోళ్లకు కృషి చేస్తున్నారు.దళారీ వ్యవస్థ లేకుండా ఉంటే కాఫీ రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆదిశగా చర్యలు తీసుకుంటే మన్యంలో దళారీ వ్యవస్థ వ్యవస్థ నిరోధించవచ్చు.









## జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో మెరిసిన గిరిజన యువకుడు

**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త::** రాజస్థాన్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల పెదగూడ పంచాయతీ జర్రి పడ గ్రామానికి చెందిన కుర్తాడి ప్రసాదరావు అనే గిరిజన యువకుడు పలు పథకాలు సాధించి మండలానికి పేరు తీసుకువచ్చాడు. ఈనెల 6 నుండి 8వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రం అల్వార్ లోని రాజ్ రిషి క్రీడా మైదానంలో నిర్వహించిన 44వ నేషనల్ మాస్టర్స్ వెటరన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ -2025 పరుగు పందెం పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొన్న కుర్తాడి. ప్రసాద్ తన సత్తాను చాటాడు. 800 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచి రజితం, 400-1500 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానంలో నిలిచి రెండు కాంస్య పథకాలు సాధించాడు. ప్రసాద్ కు పథకాలతోపాటు సర్టిఫికెట్లు ను ఇండియన్ అష్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మంగ వరప్రసాద్ చేతులు మీదుగా అందుకున్నారు. దీనికి తోడు త్వరలో శ్రీలంకలో జరగబోయే అంతర్జాతీయ పరుగు పందెం పోటీలకు ఈ గిరిజన యువకుడు ప్రసాద్ ఎంపికయ్యారు. బంగారు పతకం సాధించి మండలానికి మంచి పేరు తీసుకొచ్చిన ప్రసాదును మండలవాసులు అభినందించారు. అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన ప్రసాద్ మాట్లాడుతూ రాజస్థాన్లో జరిగి న పోటీలకు వెళ్లేందుకు తాను ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో తనను ఆర్థికంగా ఆదుకున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీలంకలో జరగబోయే పోటీల్లో ప్రతిభ కనబరుస్తానని మంచి పథకాలు సాధిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




## మన్యం బంద్‌లో సిపిఎం శ్రేణులు ప్రత్యక్షంగా పాల్గొనాలి



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** ఆదివాసీ జెఎసి 11,12 తేదీలు 48.గంటలపాటు తలపెట్టిన మన్యం బంద్ లో సిపిఎం శ్రేణులు ప్రత్యక్షంగా పాల్గొనాలని, ఆ పార్టీ జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజులు పిలుపు నిచ్చారు. ఆదివారం రేఖపల్లిలోని బొప్పిన.భీమయ్య భవనంలో సిపిఎం మండల కమిటి సమావేశం జరిగింది. సమావేశంలో రాజులు పాల్గొని మాట్లాడారు. మన్యం బంద్ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సిపిఎం మండల కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్, మండల నాయకులు సోయం.చిన్నబాబు, పంకు.సత్తిబాబు, గుండిపుడి.లక్ష్మణ్ రావు, కమ్మచిచ్చు.సత్తిబాబు, చీరపు.తాతబాబు, వడ్లాది.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 11, 12 తేదీల్లో జరిగే మన్యం బంద్‌ను జయప్రదం చేయండి..!



**కూనవరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఈనెల 11, 12 తేదీల్లో జరిగే మన్యం బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అఖిలపక్ష ఆదివాసి సంఘం నాయకులు గుజ్జా మోహన్ రావు మాట్లాడారు. పాడేరు లోని లంబసింగు టూరిజం పేరుతో వచ్చి శాసనసభ స్పీకర్, సభాపతి ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని ఈ ప్రాంతంలో అభివృద్ధి చేయాలంటే.. చట్టాన్ని సవరించాలని అనడం తెలివి తక్కువగా మాట్లాడమేనని విమర్శించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పాటు చట్టాలను మార్చే అంతటి హోదా లో ఉన్న వ్యక్తి నోటి నుంచి ఇలాంటి మాటలు వచ్చాయంటే .. ఆ మాటల వెనుక చాలా పరమార్థాలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆదివాసి గిరిజనులందరూ ఏకతాటిపై మమేకమై మన్యం బంద్ ను విజయవంతం చేయకపోతే మన జీవన ఉనికికే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు పేరుతో గిరిజనులను అడవుల నుండి దూరం చేస్తున్నారన్నారు. 1976లో ఏజెన్సీ ప్రాంతంలో ఐదు షెడ్యూల్ ప్రాంతాలను అన్యక్రాంతం కాకుండా చట్టాన్ని మరింత పటిష్టపరిచారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ, సిపిఎం, వైయస్ఆర్సీపీ పార్టీలకు చెందిన గిరిజన సంఘం, అఖిలపక్ష సంఘం నాయకులు గుజ్జా బాబు, కొమరం పెంటయ్య, సోడే మాడెం బాబు, తెల్లం తమ్మయ్య, తొండ లచ్చయ్య, సోడే శంకర్, మడకం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న బదిలీపై వెళుతున్న పిఓ అభిషేక్



**పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ గా బదిలీ పై వెళుతున్న పాడేరు ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదివారం రాత్రి పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.పీఓ అభిషేక్ కు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కి ల్లు కోటి బాబు,సభ్యులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు.అమ్మవారి గర్భగుడిలో పీఓ అభిషేక్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు.అనంతం ఆలయ కమిటీ బదిలీపై వెళుతున్న పీఓ అభిషేక అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సల్లా రామకృష్ణ,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సును కోరే కార్యక్రమమే " పల్లె నిద్ర ".. ఎస్ఐ చిన్నబాబు



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 09, ప్రభాత వార్త** ప్రజల్లో మమేకం అవుతూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తూ వారి శ్రేయస్సు కోరే కార్యక్రమమే పల్లెనిద్ర అని జడ్డంగి ఎస్.ఐ, బి.చిన్నబాబు అన్నారు. శనివారం రాత్రి వాతంగి గ్రామంలో జడ్డంగి పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యలను ఎస్.ఐ అడిగి తెలుసుకొన్నారు. బాల్య వివాహలు వలన జరిగే నష్టాలు, గంజాయి సాగు, అమ్మకం, రవాణా నేరమని అన్నారు. యువకులకు వాలీబాల్ కిట్లును ఎస్.ఐ.పంపిణీ చేశారు ప్రజలతో కలిసి పోలీసులు సామూహిక ఆత్మీయ విందులో పాల్గొని భోజనాలను చేశారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ. చిన్నబాబు, హెడ్ కానిస్టేబుల్. రాజ్ కుమార్, కానిస్టేబుల్ లు ప్రసాద్ రెడ్డి, జయరాం, ఏ.పి.ఎస్.పి. పోలీ సులు, స్థానికులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే దంపతులు

### వైద్య ఖర్చులకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే శిరీష



**రంపచోడవరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త.** అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గిరిజన యువతి వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే దంపతులు. ఏజెన్సీ రంపచోడవరం నియోజకవర్గంలోని వై రామవరం మండలం పి ఎర్రగొండ గ్రామానికి చెందిన పల్లాల శ్రీలత అనే యువతి గత కొంతకాలంగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతుంది . కూటమి నేతల ద్వారా ఈ విషయం తెలుసుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ దంపతులు ఆదివారం వై రామవరానికి చెందిన టిడిపి నాయకుడు గొర్లె శ్రీకాంత్ ఆధ్వర్యంలోని బాలయోగి మిగిలిన కూటమి నేతల సమక్షంలో వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడమే కాకుండా అనారోగ్యంతో ఉన్న శ్రీలతను ఆమె స్వగ్రామం నుండి హైదరాబాదు ఆసుపత్రి వరకు తీసుకువెళ్లేందుకు ఎమ్మెల్యే సొంత అంబులెన్స్ కూడా ఏర్పాటు చేశారు. కష్టాల్లో ఉన్న ప్రతి వారిని స్వయంగా కలుస్తూ లేదా కూటమినేతల ద్వారా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ దంపతులను ఏజెన్సీ కూటమి నాయకులు కార్యకర్తలు అభినందించారు.

## ఘనంగా ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం




**చింతపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త.** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యువి గిరి మాట్లాడుతూ 1972 వ సంవత్సరంలో ఇదే రోజున పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్ గా స్థాపించి తర్వాతి కార్యక్రమంలో టీచర్స్ యూనియన్(పి ఆర్ టి యు) గా మార్పు చెందిన ఉపాధ్యాయుల సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే దిశగా యూనియన్ ఆవిర్భవించిందన్నారు. ఇదే క్రమంలో మహిళలకు ప్రత్యేక జీవోలు నోషనల్ ఇంక్రిమెంట్లు వంటి అనేక జీవోలను ఉపాధ్యాయులకు పిఆర్టియు ద్వారా అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా యూనియన్ తొలితరం నాయకులు, విశేష సేవలు అందించిన వసుపరి సామ్యూల్ మాస్టర్ని వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియు రాష్ట్ర కౌన్సిలర్ కె. మత్యలింగం, మండల గౌరవ అధ్యక్షురాలు శెట్టి ఉత్తర కుమారి, ఉపాధ్యక్షులు కూడా సత్తిబాబు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చాపరాయిలో పర్యాటకుల సందడి



**డుంబ్రిగుడ, రూరల్, ఫిబ్రవరి09 ప్రభాత వార్త :** ప్రముఖ పర్యటక కేంద్రం చాపరై జలపాతం వద్ద ఆదివారం మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలు పర్యటకులు తరలిరావడంతో చాపరాయి జలపాతం వద్ద సందడి నెలకొంది. కుటుంబ సమేతంగా జలపాతం వద్ద స్నానాలు చేస్తూ ఎంతో సందడి చేశారు. దీంతో పర్యాటక ప్రాంతాలు పర్యాటకులతో కిక్కిరిసిపోయింది.

## 'కొట్టగుల్లి'కి ఘన సత్కారం



**పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అనుబంధమైన అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఆత్మీయ వనభోజన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. అల్లూరి జిల్లా ఇన్చార్జ్ కొట్టగుల్లి రామారావు ని నర్సీపట్నం అధ్యక్షులు లంకా వీరపాత్రుడు,ప్రధాన కార్యదర్శి నానాజీ(నాని ) ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు జి. వెంకటరమణ, అనకాపల్లి జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం

# గెలుపునకు ఇంటింటా ప్రచారం

### రాష్ట్ర జీసీసీ చైర్మన్. కిడారి. శ్రావణ్ కుమార్:



పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: ఉమ్మడి ఉభయ గొదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థి పేరాబత్తుల. రాజశేఖరం గెలుపు కు కృషి చేయాలనీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జీసీసీ చైర్మన్. కిడారి శ్రావణ్ కుమార్ తణుకు నియోజకవర్గం తణుకు టౌన్ 4,5 వార్డుల్లో తిరుగుతూ ప్రతి ఒక్క ఓటరును కలిసి కూటమి అభ్యర్థిని గెలిపించవలసిందిగా కోరుతూ ప్రతి ఒక్కరిని కరపత్రాలు ఇస్తూ ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఈ సందర్భం గా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి.నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగుల అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని అందుకే కూటమి ప్రభుత్వాన్ని డబల్ ఇంజన్ సర్కాన్ని ఢిల్లీలో గెలిపించారని. విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావూస్ వెళ్లి కంపెనీలతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరి ఉన్నారని. ఉద్యోగస్తుల సమస్యలు రైతులు నిరుద్యోగుల పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వం పై నమ్మకం ఉంచి కూటమి అభ్యర్థి అయిన పెరబత్తుల రాజశేఖర్%శీ% ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలుపుకు సహకరించిన మీకు రాజశేఖర్ గెలుపుకు తిరుగే లేదని. భారీ మెజార్టీతో బత్తుల రాజశేఖర్ విజయం సాధించాలని 4,5 వ వార్డుల్లో ప్రతి ఓటర్ను కలిసి రాష్ట్ర జిసిసి చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఓటర్లను కోరారు చైర్మన్ శ్రావణ్ కుమార్ వెంట మండల అధ్యక్షులు రాజశేఖర్ బిజెపి టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మన్యం బంద్ విజయవంతానికి ప్రచారం




పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ ఈనెల 11,12 తేదీలలో జరగ నుండని ఈ బంద్ విజయవంతం చేయాలని అఖిల పక్ష,ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం పాడేరు పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.అలాగే ప్రతీ దాపు వద్దకు వెళ్లి బంద్ కరపత్రాలను అందజేస్తూ బంద్ కు సహకరించాలని కోరారు.ఈ ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, ఏ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణ, మహిళా సంఘం నేతలు విమల, రవణమ్మ, తనీష్. తదితరులు

## అదుపుతప్పి ఆటో బోల్తా - పలువురికి గాయాలు..!

### ఉన్నత వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి 11మంది తరలింపు



కొయ్యూరు ఫిబ్రవరి9 ప్రభాతవార్త అదుపుతప్పి ప్రయాణికులతో వెళుతున్న ఆటో బోల్తా పడి సుమారు 15 మంది గిరిజనులు గాయాల పాలైన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రాజేంద్రపాలెంకు చెందిన ఒక ఆటోలో మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయతీ, ముక్కుడుపల్లి నుండి రాజేంద్రపాలెం వారపు సంతకు ఆదివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో వస్తుండగా ముక్కుడుపల్లి, చౌడిపల్లి మధ్య గల సిమెంటు గొప్పు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న బోనంగి రేకమ్మ, కుర్తాడి రాజారావు, పాంగి నందిని, దార మనోజ్, కించే బాలమ్మ, పాంగి కామేష్, గెమ్మెలి రామారావు, పాలిక రాధ, గణేశుల పెద్దబ్బాయి, గెమ్మెలి శాంతి, గెమ్మెలి దేవి తదితర 15 మంది గాయపడగా, వీరిలో కించే బాలమ్మ చేయి విరిగిపోయింది. కాగా వీరిని 108 వాహనంపై రాజేంద్రపాలెం పి హెచ్ సి కి తరలించి, ప్రథమ చికిత్స అనంతరం 11 మందిని ఉన్నత వైద్యం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా కొయ్యూరు పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాద వివరాలను సేకరిస్తున్నారు.

## ఈనెల 11, 12 తేదీలలో జరిగే 48 గంటల బంద్‌ను జయప్రదం చేయండి.

### పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు.




చింతపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త. 1/70 చట్టాన్ని సవరణ చేయాలని అనుచితవ్యాఖ్యలను చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ 48 గంటల ఏజెన్సీ బందును జయప్రదం చేయాలని పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. ఆదివారం స్థానిక జెడ్పిటిసి పోతురాజు బాలయ్య తో కలిసి అంతర్ల జాతీయ రహదారిపై కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాదిమంది ఆదివాసుల త్యాగాలు ఫలితంగా ఏర్పడిన1/70 చట్టం నిర్వీర్యం చేయడానికి ప్రయత్నంలో భాగంగానే సభాపతి ఇటువంటి వ్యాఖ్యలను చేశారని, ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈనెల 11, 12 తేదీలలో జరిగే 48 గంటల నిరవధిక బందును జయప్రదం చేయాలని ఆయన కోరారు. షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకు రక్షణగా ఉన్న చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. ఆదివాసీలందరూ ఏకమై వాటిని తిప్పి కొట్టాల్సిన సమయం వచ్చిందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్, నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు కంకిపాటి రామారావు, నరేష్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 12న రాష్ట్ర మన్యం బందుపై గోడపత్రికలను ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ మండల కమిటీ....



ముంచంగి పుట్టు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:::: భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు కల్పించిన హక్కులను హరించే అధికారం ఎవరికీ లేదని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ మండల కమిటీ ఆధ్వర్యంలో 12వ తేదీన జరగబోయే రాష్ట్ర మన్యం బందు పై మండల జాయింట్ యాక్షన్ కమిటీ గిరిజన సంఘం నాయకులు నాలుగు రోడ్ల కూడలిలో గోడపత్రికలను ఆవిష్కరించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గిరిజనులకు వెంటనే క్షమాపణ చెప్పాలని గిరిజన హక్కులు, చట్టాల జోలికి వస్తే ఆదివాసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి మాట్లాడుతూ గిరిజన హక్కులు, చట్టాలను హేళన చేస్తూ గిరిజనులు అభివృద్ధి చెందుతే అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు గిరిజన జాతిని అవమానికు గురి చేస్తున్నాయని సీనియర్ నేత స్పీకర్ స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయటం చాలా బాధాకరమైన విషయమని, అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను ఆదివాసీలంతా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈనెల 12వ తేదీన జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చిన మన్యం బందులో గిరిజనులంతా పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, అయ్యన్నపాత్రుడికి గిరిజన చట్టాల జోలికి వస్తే ఏమి జరుగుతుందో తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు వంతిని మాధవరావు, వర్తక సంఘం అధ్యక్షులు సోనియా ప్రసన్నకుమార్, జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు ముఖి రామకృష్ణ, మఠం కొండపడాల్, బాబాగి, బాబూరావు, మాలయ్య, చిన్నగున్న పడాల్, కామేశ్వరరావు, గెడ్డల జగన్నాథం, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తో పాటు వివిధ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## రావణాపల్లి జలాశయంలో చేపల వేట ప్రారంభం



గొలుగొండ ఫిబ్రవరి 9, ప్రభాతవార్త మండలంలో రావణాపల్లి జలాశయంలో చేపల వేట సాగించే కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. స్థానిక మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో కూటమి నాయకులు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి,స్థానిక నాయకులు కొల్లు సత్యనారాయణ, రాంబాబు, భీమిరెడ్డి సత్యనారాయణ, సంఘం అధ్యక్షుడు నక్క రమణ పూజలు నిర్వహించి వేట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని సంఘం ఆధ్వర్యంలో ఉన్న సభ్యులందరూ జలాశయంలో చేపలు సాగించి అర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల మద్దతు మత్స్యకారులను ఆదుకుంటుందని ముందుకు అనుగుణంగానే రాయితీతో కూడిన అనేక సౌకర్యాలు మత్స్యకారులకు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పోతనాటి క్రిష్ణ, కొమిర మాజీ సర్పంచ్ కర్రి నాయుడు, రమణ, ఉపాధ్యక్షుడు లోవ స్థానిక చుట్టుపక్క గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష ప్రజాసంఘాల రాష్ట్ర మన్యం బంద్ వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ....

### ఆదివాసి గిరిజన సంఘం, గిరిజన మహిళ సంఘం ఐద్వా సంఘాల నేతలు.



ముంచంగి పుట్టు ఫిబ్రవరి 9, ప్రభాతవార్త::: ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేర ఈనెల 11 12 తేదీల్లో రాష్ట్ర మన్యం బంధు చేపట్టేందుకు అఖిలపక్ష ప్రజాసంఘాల రూపొందించిన గోడ పత్రికలను ఆదివారం ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయం లోఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం ఎం శ్రీను, కొర్ర నరసయ్య లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఆమోదంతో పదవి పొందిన ఆంధ్ర రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గిరిజనుల జీవన శైలిని కించపరుస్తూ, 1/70 చట్టం సవరణ చేయాలంటే అనుశ్చిత వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో 48 గంటల పాటు ఏజెన్సీ బందును జయప్రదం చేయాలని కోరారు. 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని , పీసా చట్టం సంపూర్ణంగా అమలు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, ఏజెన్సీలో నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాల ప్రత్యేక చట్టం రూపొందించాలని, ఏజెన్సీ ఐటీడీఏ పరిధిలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాల అనుమతుల ఆంతర్యం వెలుపరిఛాలనీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకు రక్షణగా ఉన్న చట్టాలను తొలగించేందుకు చేస్తున్న కుట్రలు ఆదివాసి ప్రజలు ఏకమై తిప్పి కొట్టాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. 1970లో వేలాది మంది ఆదివాసులు త్యాగాలు చేసినా ఫలితమే 1/ 70 చట్టం. ఆ చట్టాన్ని నేడు పెట్టుబడిదారులు అభివృద్ధి కోసం చట్టాన్ని సవరించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. షెడ్యూల్ ప్రాంతంలో 1/ 70 చట్టం సవరణ పేరిట ,అభివృద్ధి బాటగా టూరిజం కేంద్రాలు ఏర్పాటు చేసి హొటల్లు, రెస్టారెంట్లు పార్కులు పెట్టేందుకు బడా బాబుల చేతుల్లో రాష్ట్ర ప్రభుత్వం తొత్తులుగా మారాయని విమర్శించారు. మండల ఆదివాసి గిరిజన ప్రజలు ఏకమై ఆదివాసి గిరిజన గుండెకాయ వంటి 1/70 చట్టాన్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం సీనియర్ నాయకులు గాశిరం దొర , గల్లెల నారాయణ, జీనా బంధు, ఐద్వా మడల అధ్యక్షురాలు ఈశ్వరి, కార్యదర్శి విజయ పాల్గొన్నారు.

## అధికార ప్రతిపక్ష ప్రజా ప్రతినిధుల్లారా మౌనం వీడండి

### 48 గంటల మన్యం బంద్‌లో పాల్గొనండి!




పాడేరు,ఫిబ్రవరి9,ప్రభాతవార్త: ఆదివాసులపై చట్ట వ్యతిరేక శక్తుల ప్రకటనలకు నిరసనగా అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల వేదిక పిలుపు మేరకు 48గంటల రాష్ట్ర మన్యం బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలనీ ఆదివాసీ అధికార ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులను దండకారణ్య విమోచన సమితి కేంద్ర కమిటీ ప్రతినిధి సమరెడ్డి మాణిక్యం కోరారు. ఆదివాసుల భూ రక్షణ చట్టం 1/70 సవరణకు సన్నహాలు చేస్తూ ముందస్తుగా సూత్రప్రాయంగా అయ్యన్నచే ప్రభుత్వం ఎంచుకున్న పెద్దల సభలో ప్రకటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తన నిజస్వరుపాన్ని బయటపెట్టుకుందని, దాని ఫలితమే ప్రభుత్వాలు నేడు ప్రజాగ్రహానికి గురవుతుందని మాణిక్యం అన్నారు. ఆదివాసులపై ప్రభుత్వాల మానసిక, భౌతిక వేదింపులకు నిరసనగానే రేపు తలపెట్టిన 48 గంటల బంద్ అని మాణిక్యం అన్నారు. పాలకుల కుట్రపూరిత ఆలోచనలకు ఆగ్రహంతో ఆదివాసీ ప్రాంతం అట్టుడికిపోతుంటే మరో వైపు మన్యంలో మరో రెండు హైడల్ పవర్ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయం దారుణమన్నారు.

ఆదివాసీ ప్రాంత అభివృద్ధి పేరుతో టూరిజామనే పాచ్చత్య సంస్కృతి పెంచి పోషించే విష సంస్కృతిని ఆదివాసి ప్రాంతానికి అంటించి పెట్టుబడిదారులకు కట్టేబెట్టే పనిలో నేడు ప్రభుత్వాలున్నాయని, అడ్డొచ్చినవాళ్లకు అంతంచేస్తూ అందులో భాగం గానే నేడు దేశావ్యాప్తంగా ఆదివాసులపై రకరకాల దాడులు చేస్తున్నాయని మాణిక్యం ఆరోపించారు. ఆదివాసుల మనుగడను పూర్తిగా దెబ్బకొట్టడానికి మన్యంలో ఆదివాసులు మధ్య చిచ్చుపెట్టి ఆదివాసులు వాళ్లంతాట వారే ఒకరుకొకరు దాడులు చేసుకొనే విష సంస్కృతి ప్రోత్సాహస్తున్నారని అయన విమర్శించారు. కనుకనే పాలక ప్రభుత్వాల ఎత్తుగడలను గ్రహించాలని ఆదివాసీ సోదరులంతా ఏకమై అఖిలపక్ష రాజకీయ, ప్రజాసంఘాల వేదిక నిర్వహించే 48గంటల బంద్ ను విజయవంతం చేసి ఆదివాసేతరా శక్తుల కుయుక్తులను తిప్పికొట్టాలని డి ఎల్ ఓ నేత మాణిక్యం,కొండపల్లి కాంతారావు పిలుపు నిచ్చారు.


## 48 గంటల మన్యం బంద్‌కు సంపూర్ణ మద్దతు




చింతూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త రాజ్యాంగబద్ధ పదవిలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గా ఉన్న అయ్యన్నపాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలని చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివాసి గిరిజన సంఘాలు ఈ నెల 11,12 తేదీలలో 48 గంటల రాష్ట్ర ఏజెన్సీ బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చాయని,ఈ బంద్ కు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ,బంద్ జయప్రదంలో భాగస్వామ్యం అవుతాం అని సిపిఎం మండల కమిటీ ప్రకటించింది. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు సీసం సురేష్,ఎర్రంశెట్టి శ్రీనివాస్, ముట్టం రాజయ్య, పోడియం లక్ష్మణ్, మల్లం సుబ్బమ్మ, మడకం చిన్నయ్య,సవలం కన్నయ్య, చింతా రాంబాబు, పత్రా రమేష్, కారం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## 11,12 తేదీల్లో జరిగే బంద్‌ను జయప్రదం చేయండి

### బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించిన వైకాపా నేతలు



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : గిరిజన చట్టాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర సభాధ్యక్షులు అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ 11,12 తేదీలలో మన్యం వ్యాప్తంగా నిర్వహించు 48 గంటల నిరవధిక బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జీకేవీధి వైకాపా నేతలు అన్నారు. ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో బంద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. గిరిజనులకు గుండెకాయ లాంటి చట్టాలను నిర్వీర్యం చేయడానికి రాజకీయ పెద్దలు ఆలోచన చేయడంపై వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున గలమెత్తి నిరసన చేపట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రజా సంఘాల నేతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గిరిజన చట్టాల జోలికొస్తే ఎదురుదాడి ఏ విధంగా ఉంటుందో చాటి చెప్పాలని కోరారు. జిల్లా రైతు విభాగం అధ్యక్షులు కంకిపాటి రామారావు, జిల్లా కల్చరల్ వింగ్ ఉపాధ్యక్షులు వంతల చంటిబాబు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాతూని లక్ష్మణరావు, వైకాపా కార్యకర్త కొర్ర బాబి పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



చోడవరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: చోడవరంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం 48వ వార్షికోత్సవం వాసవి యూత్ క్లబ్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం అమ్మవారికి, ఆలయంలో ఉన్న దేవతామూర్తులకు ప్రత్యేక పూలలంకరణ. అమ్మవారి తిరువీధి ఉత్సవము. సాయంత్రం 102 రకములతో 102 పసుపు కొమ్ములు కలశాలతో అమ్మవారికి ప్రత్యేక సారి ఊరేగింపు కార్యక్రమం జరిగింది అనంతరం కోనకమల జనార్ధన స్వామికి, నగరేశ్వర స్వామి వారికి కళ్యాణ మహోత్సవం జరిగింది.భక్తుల చేతుల మీదుగా అమ్మవారికి పసుపు కొమ్ములతో అభిషేకం చేయడం జరిగింది.వాసవి యూత్ క్లబ్ తరపున దేవాలయానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ గావించారు. యూత్ క్లబ్ సభ్యులు మేల్లూరి హరికుమార్ టీం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ పెన్నంరాజా, సెక్రెటరీ వెన్నకోట రాజేష్, ట్రెజరర్ అరుపు శ్రీనివాసరావు, ఫాస్ట్ ప్రెసిడెంట్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హ్యాండ్ పంపు మెకానిక్‌ల సేవలను క్రమబద్ధీకరించాలి

### జనసేన రాజు ని కలసిన హ్యాండ్ పంపు మెకానిక్‌లు



చోడవరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: చోడవరం నియోజకవర్గంలో గ్రామీణ నీటి సరఫరా శాఖలో పనిచేస్తున్న హ్యాండ్ పంపు మెకానిక్ లు చోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు ని ఆదివారం తన కార్యాలయంలో కలసి చోడవరం నియోజవర్గంలో దీర్ఘకాలంగా తాము హ్యాండ్ పంపు మెకానిక్ లుగా కాంట్రాక్టు పద్ధతి పై పనిచేస్తూ ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా ఉన్నామన్నారు.సరైన సమయంలో జీతభత్యాలు చెల్లించనప్పటికీ ఎంతో శ్రమ కోర్చి పనిచేస్తున్నామని, కేవలం చోడవరం నియోజకవర్గంలోనే సుమారు 5000 బోర్లకు సంబందించిన మరమ్మతులని చేస్తున్నామని తెలిపారు . ఇది రాష్ట్రవ్యాప్తంగా సుమారు 530 మంది హ్యాండ్ పంపు మెకానిక్ లకు సంబంధించిన సమస్యని తెలియజేశారు.అలాగే ప్రభుత్వ అధికారులు తమను పలు రకాల పనులకు కూడా వినియోగించుకుంటున్నారని, కానీ తమకు ఎటువంటి జీవన భద్రత లేదని మొరపెట్టుకున్నారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి తమకు న్యాయం చేసేవిధంగా ప్రభుత్వం నుండి తగు చర్యలు తీసుకోవడానికి సహకరించమని కోరారు.ఈ సమస్యను జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయుటకు ప్రయత్నిస్తానని రాజు తెలిపారు.

## రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోండి.. ఏ. ఓ చక్రధర్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 09, ప్రభాత వార్త వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆదునీకరించడానికి. ఆధార్ తరహాలో 14 అంకెలతో కూడిన కార్డులను ఇవ్వడం జరుగుతుందని రాజవొమ్మంగి మండల వ్యవ సాయాధికారి చక్రధర్ తెలిపారు. సొంత భూమి కలిగిన రైతులు మాత్రమే అర్హులన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం, ఒన్. బి జిరాక్స్ కాపీ లు, ఆధార్ జిరాక్స్, ఆధార్ తో లింకు అయిన ఫోన్ ను వెంట తీసుకొని వెళ్లి నమోదు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్డు వలన పంట బీమా, రాయితీ ఎరువులు, పంటలకు కనీస మద్దత్తు ధర, వ్యవసాయ అనుబంధ సహాకారాలను ఈ కార్డు ద్వారా పొందవచ్చునని వెల్లడించారు.

**నాలుగు రోజులుపాటు ఆధార్ క్యాంపులు**

లోదొడ్డి, బొరుగుపల్లి గ్రామాల్లో ఈ నెల 10 తేదీ నుండి 14 వరకూ ఐటిడిఏ మొబైల్ ఆధార్ సేవలను అందించడం జరుగుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ప్రతీ శనివారం రాజవొమ్మంగి, జడ్డంగి సచివాలయాలు వద్ద ఆధార్ కేంద్రాలు కొనసాగుతాయని అన్నారు. ఆధార్ పొంది 10 సం. పూర్తయిన ప్రతీ ఒక్కరూ అప్ డేట్ చేయించుకోవాలని అన్నారు. ఫోన్ నెంబర్ తో లింకు, చిరునామా, తప్పులు సరి చేసుకోవడం, నూతన కార్డులను పొందవచ్చునని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆధార్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.

## నేడు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ

### ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు.



చింతపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త. జాతీయ నులి పురుగుల నివారణ రోజుసందర్భంగా నేడు ,సోమవారం ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో యుఎస్వి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలుతెలిపారు. అంగన్వాడీ పిల్లలకు, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు అలాగే జూనియర్ కాలేజీ పిల్లలకు ప్రభుత్వం వారు ఈ నులిపురుగుల నివారణ మాత్రలను సరఫరా చేస్తారన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నులిపురుగుల నివారణ మాత్రలను తమ తమ పిల్లలకు వేయించ వలసినదిగా ఆయన కోరారు. విద్యాసంస్థల్లోనే కాకుండా ఇతర ప్రదేశంలో ఉన్నవారు కూడా పి హెచ్ సి హాస్పిటల్స్ కు వెళ్లి మాత్రలను వేసుకోవచ్చు నన్నారు. ఈ మాత్రలను సంవత్సరంలో రెండుసార్లు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు కావున ప్రజలందరూ నులిపురుగుల మాత్రలను వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## వ్యాఖ్యలు చేయడం సరికాదు...!

### అత్యున్నతమైన పదవిలో ఉన్న వ్యక్తికి ఇది మాయని మచ్చ


కూనవరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అత్యున్నతమైన పదవిలో ఉన్నారని, అటువంటి వ్యక్తి గిరిజన చట్టాలను సవరించాలంటూ చేసిన వ్యాఖ్యలు సరికాదని వైఎస్ఆర్సిపి పార్టీ మండల కార్యదర్శి ఆలూరి కోటయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల మర్యాద దాసు తీవ్రంగా ఖండించారు. ఆదివాసి గిరిజన సంఘాలు ఈనెల 11, 12 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బంద్ కు వైఎస్ఆర్సిపి పార్టీ తరపున సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని తెలిపారు. గిరిజనులకు రక్షణగా ఉండే 1/70 చట్టంపై అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఆయన శాసనసభలో అత్యున్నతమైన పదవులో ఉన్నారని అటువంటి వ్యక్తి ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన పదవికే ఇది ఒక మాయని మచ్చ అని విమర్శించారు.

## రాష్ట్ర మన్యం బంద్ పోస్టర్ ఆవిష్కరణ



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 09, ప్రభాత వార్త ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వరంలో అఖిల పక్ష ప్రజాసంఘాలు ఈనెల 11,,12 తేదీల్లో తలపెట్టిన రాష్ట్ర మన్యం బంద్ పోస్టర్లను ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం రాజవొమ్మంగిలో ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగింది. గిరిజన సంఘ మండల అధ్యక్షులు కుంజం జగన్నాదం, మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి సూరిబాబు మాట్లాడుతూ 1/70 చట్టాన్ని సవరించాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకిస్తూ ఆదివాసి అఖిలపక్ష ప్రజా సంఘాలు ఈనెల ఫిబ్రవరి 11,12 తేదీల్లో నిర్వహిస్తున్న 48 గంటల మన్యం బందును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క గిరిజన యువతి యువకులు ఈ బందులో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏజెన్సీలో1/70 చట్టం పరిరక్షణకై ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వాక్యాలను వ్యతిరేకిస్తూ తలపెట్టిన మన్యం బంద్ కు ఆదివాసి ప్రజా సంఘాలన్నీ ఏకం కావాలని అన్ని వర్గాల, ప్రాంత ప్రజలు బందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు జగన్నాథం సభ్యులు నాగరాజు, లోవరాజు, లక్ష్మణ్ రెడ్డి, సూరిబాబు, టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శిరీష దేవి దంపతులు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త గడుఓకుర్తి మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు చలుమర్తి నాగేశ్వరరావు రాజమండ్రి లో అనారోగ్యంతో మరణించగా పార్థివదేహాన్ని ఎమ్మెల్యే అంబులెన్సులో గొబ్బిలమడుగు తరలించారు. ఆదివారం గొబ్బిల మడుగు గ్రామంలో ఉన్న వారి నివాసానికి ఎమ్మెల్యే శిరీషాదేవి, విజయ్ భాస్కర్ దంపతులు చేరుకొని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబీకులను. పరామర్శించారు. ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే దంపతులు ఓదార్చారు. నాగేశ్వరరావు మరణం టిడిపి పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే శిరీషాదేవి అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, టిడిపి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, గణజాల తాతారావు, వాసంశెట్టి గంగాధర్, కోపూరి రత్నం, మాతిరెడ్డి సోమినాయుడు, కొప్పిలి శ్రీనివాస్ రెడ్డి, అంకం రవికుమార్, వెలిశెట్టి అప్పన్న, నమ్మి అప్పారావు, వీరమళ్ళ సత్యనారాయణ ( చిన్న ) పాల్గొన్నారు . జడ్డంగి ఎస్.ఐ చిన్న బాబు ఆధ్వరంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. నాగేశ్వరరావు కుటుంబీకులను పెద్దాడ సత్యనారాయణ, చోడి శివకృష్ణ, పలువురు పరామర్శించారు. అంత్యక్రియలకు భారీస్థాయిలో జన ప్రవాహం. పాల్గొన్నారు

## లాటరీ ద్వారా మద్యం దుకాణాలకు ఎంపిక

రాజాం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



కల్లుగీత కులాలకు కేటాయించిన మద్యం దుకాణాలకు 62 ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్.జైభీమ్ తెలిపారు. రాజాం ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 3 మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని, అలాగే రాజం పట్టణ పరిధిలో 29, రాజాం గ్రామీణ పరిధిలో 24, సంతకవిటికి 9 ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. నేడు (సోమవారం) విజయనగరం కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతి ద్వారా ఎంపికలు చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా కల్లుగీత, సొండి కులాలకు కేటాయించిన మద్యం దుకాణాలు లాటరీ ప్రక్రియ వాయిదా పడిందని ఎక్సైజ్ సీఐ ఆర్.జైభీమ్ తెలిపారు. నేడు (సోమవారం) జరగవల్సి ఉన్నప్పటికీ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. మరల ఎలక్షన్ కమిషన్ అనుమతులు వచ్చిన తదుపరి లాటరీ తేదీని ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## గెలిచిన ఆనందంలో సంబరాలు జరుపుకున్న కొత్తూరు బిజెపి నేతలు



కొత్తూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ఘన విజయం సాధించిన సంగతి పాఠకులకు తెల్సిందే. ఈ మేరకు శనివారం రాత్రి మండల కేంద్రం కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో కొత్తూరు బిజెపి మండల అధ్యక్షులు బూరాడ భాస్కరరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయోత్సవ వేడుకల సంబరాలు జరుపుకుంటూ బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు బూరాడ భాస్కరరావు మాట్లాడుతూ ఢిల్లీ ఫలితాలతో బిజెపి ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి విజయాన్ని ఎవరూ ఆపలేరని ఆయన అన్నారు. అనంతరం బిజెపి నేతలు, కార్యకర్తలు ఆనంద సమయంలో మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, మాజీ మండల అధ్యక్షులు చోడవరపు నర్సింగమూర్తి, మండల నాయకులు కాపల దమయంతి, పొగిరి రవి, జాన్ కటారి, ఆనంద్, నాగేశ్వరరావు, అప్పలరాజు, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గణిత క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం

కొత్తూరు, పిబ్రవరి 9 ప్రభాతవార్త



మండలంలోని మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 6, 7 తరగతి విద్యార్థుల మండలస్థాయి గనిత క్విజ్ పోటీల జరిగయి. ఈ మండలస్థాయి క్విజ్ పోటీలకు విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ మండలస్థాయి గణిత క్విజ్ పోటీల్లో 8 పాఠశాలలకు చెందిన 6, 7 తరగతి విద్యార్థులు పాల్గొనడం విశేషం. ఈ మండలస్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మెట్టూరు దక్కించుకుందని, ద్వితీయ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తూరు కైవసం చేసుకోగా తృతీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కడుముకు దక్కిందని క్విజ్ పోటీ నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు. అలాగే కన్సోలేషన్ ప్రైజ్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పాత పొన్నుటూరు సాధించింది. ఈ పోటీల్లో ప్రతి తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు గణిత ఉపాధ్యాయులు సంఘం మండల కన్వీనర్ దండు ప్రకాశరావు, గణిత ఉపాధ్యాయులు ఎల్.గోవర్ధనరావు, జి.భాస్కరరావు, మీనాకుమారి, బి.గణేష్, జి.కృష్ణ, రామచంద్రరావులు బహుమతులు అందజేశారు.

## బాదంలో సమృద్ధిగా పోషకాలు

టెక్కలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

కాలిఫోర్నియా ఆల్మండ్స్‌లో 15 రకాలైన వివిధ పోషకాలు సమృద్ధిగా ఉన్నాయని ఫిట్‌నెస్, సెలబ్రిటీ ఇన్‌స్ట్రక్టర్ యాస్మిన్ కరాచీవాలా, న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి తెలిపారు. రాబోవు ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఆరోగ్యం–పోషకాహారం అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ సాంప్రదాయ బహుమతులను దాటి, మంచి ఆరోగ్యం అనే బహుమతిని ఎంచుకోవాలన్నారు. కాలిఫోర్నియా బాదంపప్పులకి ప్రాధాన్యత ఇవ్వాలని, కాలిఫోర్నియా బాదం పప్పులు రుచికరమైనవి మాత్రమే కాకుండా, మొత్తం ఆరోగ్యంకు మద్ధతు ఇచ్చే ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటాయన్నారు.

## 700కు పైగా ముందస్తు డెలివరీలు

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని శామ్‌సంగ్ ఫ్లాగ్‌షిప్ స్టోర్ కొత్త గ్యాలెక్సీ ఎస్ 25 సిరీస్ విజయాన్ని ప్రత్యేక కార్యక్రమంతో జరుపుకుంది. ఇందులో డివైజుల ముందస్తు పంపిణీని ప్రారంభించి, ఇక్కడ 700 మందికి పైగా వినియోగదారులకు ఫోన్లు అందజేశారు. ఈ రికార్డ్ డెలివరీ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న స్మార్ట్‌ఫోన్ సిరీస్ యొక్క ప్రీ–ఆర్డర్ల కోసం విపరీతమైన ప్రతిస్పందనను అనుసరిస్తూ అత్యంత ఆకట్టుకునే అంశంగా నిలిచింది. సూన్‌చోయ్, కార్పోరేట్ ఇవీ పీ/హెడ్ ఆఫ్ డివిజన్, ఎంఎక్స్ డివిజన్, శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్, గ్యాలక్సీ ఎస్ 25 పరికరాలలో కొన్నింటిని ముందుగా ఆర్డర్ చేసిన కస్టమర్‌లకు వ్యక్తిగతంగా అందజేయడానికి స్టోర్‌కు వచ్చారు.

## మృతుని పిల్లలకు రూ.1,16,700లు ఆర్థికసాయం

కంచిలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ఇటీవల కువైట్‌లో పిలక షన్ముఖ వలస కూలిగా పని చేస్తూ చనిపోవడం జరిగింది. అతనికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని శ్రీకాళీదుర్గా సేవా సంఘం మరియు జాడుపూడి గ్రామస్తులు 90,000 రూపాయలు, పిలక ఆనంద్ (ఆదయ్య) స్లోవేనియాలో అతను పని చేస్తున్న పైప్ టెక్ కంపెనీలో పనిచేస్తోన్న తన స్నేహితులు ద్వారా 26,700 రూపాయలు షన్ముఖ ముగ్గురు పిల్లలు పేరు మీద పిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగింది.

## శ్రీవిజ్ఞాన్ పాఠశాలలో హిందీ పరీక్షలు

కంచిలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



స్థానిక శ్రీవిజ్ఞాన్ పాఠశాలలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ సమితి ఆధ్వర్యంలో 5,6,7 తరగతి విద్యార్థులకు నాగరిబోద్, ప్రవేశ, ప్రథమ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష పర్యవేక్షకులుగా హిందీ ప్రచార సభ కోఆర్డినేటర్ నిరంజన్ ఖడంగ, పాఠశాల కరస్పాండెంట్ ఆదినారాయణ, ప్రిన్సిపాల్ ఉమా, గైడ్ టీచర్ కామేశ్వరి పాల్గొన్నారు. ఇన్విజిలేటర్స్‌గా మణిబాబు, ఢిల్లేశ్వరి వ్యవహరించారు. ఈ పరీక్షకు 80 మంది విద్యార్థులు హాజరయ్యారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు అన్నారు. ఆయన మండల వైకాపా నాయకులతో ఆదివారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్‌ను కలిసి మండలంలోని పార్టీ పరిస్థితిని వివరించారు. అన్ని వర్గాల వారిని కలుపుకుని సమన్వయంతో పని చేసి మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేంత వరకు అలుపెరగని పోరాటం చేస్తామని అన్నారు. సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వాన్ని త్వరలోనే ప్రజలు నిలదీస్తారని అన్నారు. మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు వస్తుందోనని ప్రజలు ఎదురు చేస్తున్నారని అన్నారు. అంతకు ముందు నియోజకవర్గ సమన్వయకర్త తిలక్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, ఎంపీపీ ఉమామల్లయ్య, బిసి సెల్ అధ్యక్షులు వెంకటరావు, టెక్కలి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గొండు చాందిని మురళి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజ్, కార్యదర్శి పొన్నాన మోహన్, వైస్ ఎంపీపీ దుక్క రోజా రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మెట్ట సింహాచలం, బొడ్డు వెంకటరమణ, పంకు రాము, నేతింటి అప్పలస్వామి, శివారెడ్డి, బెలమర మహేష్, బమ్మిడి తులసీరావు, తర్ర కామినాయుడు, తర్ర రమణ, తదితరులు పాల్గొన్నారు.

## నమూనా పత్రం విద్యార్థులకు వరం





కంచిలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

విద్యార్థులకు హిందీ భాష పట్ల భయం తగ్గించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంగా రాష్ట్రంలో మొదటిసారిగా ద్వితీయ భాష హిందీ పరీక్ష సిబిఎస్ఈ సిలబస్‌లో నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ప్రభుత్వం రూపొందించిన బ్లూప్రింట్‌ను అనుసరించాలి. హిందీ ప్రశ్నపత్రంలో ముఖ్యంగా ఏడు భాగాలు ఉంటాయి. భాగం ఒకట్లో వ్యాకరణాంశాలు సాధన చేయాలి. ముఖ్యంగా తత్సం తద్భవ్ సంఖ్యలు క్రియ ఉపసర్గ ప్రత్యయ్ లింగ్ కాల్ పర్యాయ పదం సుజుకి లాంటివి సాధన చేయాలి. సులభంగా 12 మార్కులు లభించును. భాగం 2లో గద్యభాగం పద్యభాగంనకు సంబంధించి పేరాగ్రాఫ్ ప్రశ్నలు అడుగుతారు. ఈ భాగంలో సులభంగా 20 మార్కులు సంపాదించవచ్చు. ముఖ్య పాఠాలు తోపు మరియు తతార వామిరో పాఠాలు సాధన చేయాలి. భాగం మూడులో కవి పచియం కబీర్ మరియు సీతారాం షేక్ సరియా గురించి చదవాల్సి ఉంది. ఈ విభాగంలో వెనుకబడిన విద్యార్థులు సైతం 10 మార్కులు సంపాదించగలరు. భాగం 4లో నాలుగు మార్కుల ప్రశ్నలు 8 ఇచ్చెదరు. పద్యభాగం 3, గద్యభాగం 3, ఉపవాచకం 2, ఇందులో ఆరు ప్రశ్నలకు సమాధానం రాస్తే చాలును ముఖ్యంగా సాక్షి మనుష్యత కార్ చలె హం ఫిదా డైరీ వంటి పాఠాల ద్వారా 24 మార్కులు సాధించవచ్చు. భాగం 5 పద్య భాగం నుంచి పద్ పర్వత ప్రదేశ్ గద్యభాగం నుంచి పడే భాయ్ గిన్నిక సోనా సారాంశాలు చదవాల్సి ఉంది. దీనికి ముఖ్యంగా కవులు రచయితలు యొక్క పరిచయాలు ఇవ్వాల్సి ఉంది. భాగం 6లో రెండు లేఖలు ఇచ్చి ఒక దానికి మాత్రమే రాయమంటారు. ముఖ్యంగా చుట్టిపత్ర కాలేజ్ మే ప్రవేశ పత్ర, విహారయాత్ర పత్ర పుస్తక విక్రేతా కోపత్ర చదవాల్సి ఉంది. భాగం 7లో వ్యాసరచనలు నాలుగు ఇచ్చి ఇకదాని గురించి రాయమంటారు. అతి సులభంగా 10 మార్కులు సాధించవచ్చును. ముఖ్యంగా పర్యావరణం గ్రంథాలయం కంప్యూటర్ రాష్ట్ర భాష హిందీ ఆదర్శ విద్యార్థి ప్రియా త్యోహార్ స్వచ్ఛభారత్ వ్యాసములు అభ్యసన చేయాల్సి ఉంది. ఇలా ఇష్టపడి విద్యార్థి అభ్యసనం చేసినట్లయితే వందకు వంద మార్కులు సాధించే అవకాశం ఉంది.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

కంచిలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



కంచిలి మండలం తలతంపర గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత బెందాళం గంగాధర్ మాతృమూర్తి బెందాళం సరస్వతి (84) ఇటీవల అకాల మరణం చెందారు. కుత్తుమ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కీలు సత్యం అక్క గొరకల రోహిణమ్మ (82) ఇటీవల అకాల మరణం చెందారు. పెద్దఅంపురం గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్ లింగం కేశవరావు తండ్రి లింగం చిరంజీవులు (74) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. డీజీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాయ దాల్మీయరెడ్డి (76) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పైన పేర్కొన్న బాధిత కుటుంబీకులకు కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెరడ్డి, మాజీ ఎఎబి చైర్మన్, లడ్డుకేశవపాత్రో, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, ఖేత్రో దొలాయి, కీలు సత్యం, కీలు లక్ష్మణరావు, అంపురం సర్పంచ్ ప్రతినిధి మద్ది అప్పారావు గ్రామపెద్దలు, యువకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గీత కార్మికుల మద్యం షాపుల లాటరీ వాయిదా

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

గీత కార్మికులకు కేటాయించిన మద్యం షాపులను ఈ నెల 8 వరకు గడువు పొడిగించిన సంగతి తెల్సిందే. ఈ నెల 10న లాటరీ తీయాల్సి ఉండగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాయిదా పడిటన్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ తెలిపారు.

## మద్యం షాపులపై ఫిర్యాదు చేయండి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మద్యం షాపులు నిబంధనలు అతిక్రమిస్తే 14405 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. నాటుసారా, కల్తీ మద్యం, గంజాయి గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ నెల 3 ఒడిశా మద్యం కేసులు, 2 నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా కళ్యాణ వెంకటేశ్వరస్వామి వార్షికోత్సవాలు

కవిటి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



కవిటి మండలం లోళ్లపుట్టుగ గ్రామంలో వెలసియున్న శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో 44వ తిరు మహోత్సవం, 55వ సుప్రభాత వార్షికోత్సవ వేడుకలు ఆదివారంతో ముగిసాయి. ఈ మూడు రోజులు పాటు ఏర్పాటు చేసిన ధ్వజారోహన, పూర్ణాహుతి, మహదాశీర్వదం, విశేష పూజలు అనంతరం చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆదివారం ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదే రోజు సాయంత్రం ఏర్పాటు చేసిన కర్ణాటక గాత్ర సంగీత కచేరి భక్తులకు ఎంతగానో ఆకట్టుకుంది.

## ఎమ్మెల్యే అశోక్‌కు సన్మానం

కంచిలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అంపురం జంక్షన్ నుంచి ఘాటి ముకుందాపురం గ్రామ రహదారి కోసం 23కోట్లు నిధులు విడుదల చేసి రోడ్డు తనిఖీకి వచ్చిన సందర్భంగా బెల్లుపడ గ్రామంలో స్థానిక సంఘసంస్కర్త, టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డెపు కామేష్‌రెడ్డి, గ్రామపెద్దలు, మహిళలు, యువత సన్మానం చేయడం జరిగింది.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 9 ప్రభావార్త

మండలం పొడుగుపాడు గ్రామానికి చెందిన కోట అప్పన్న (67) పురుగుల మందు తాగి శనివారం రాత్రి మృతి చెందాడని ఆయన కుమారుడు కోట ధనుంజయరావు ఆదివారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు. మృతుడు అప్పన్న గత కొన్నేళ్లుగా కడుపునొప్పితో బాధ పడుతున్నాడని, పలు ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స అందించినా తగ్గకపోవడంతో మృతుడు అప్పన్న శుక్రవారం రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగడం ఆయన భార్య కనకమ్మ చూసి ఇరుగుపొరుగు వారిని పిలిచి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకు వెళ్లగా అక్కడ వైద్యులు మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారని, చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడని మృతుడు కుమారుడు ధనుంజయ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్సై తెలిపారు. మృతుడుకు భార్య, కుమారుడుతో పాటు వివాహిత కుమార్తె భారతి ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



మండలం అక్కయ్యవలస జంక్షన్ జాతీయ రహదారిలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుణుపూర్‌కు చెందిన జామి రాజేష్, అఖిల లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన రాజేష్, అఖిలలు ద్విచక్ర వాహనంపై నరసన్నపేట నుంచి టెక్కలి వైపు వెళ్తుండగా కొత్తపేట ఫ్లైఓవర్ బ్రిడ్జి దాటిన వెంటనే వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వీరిని స్థానికులు పక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ వైద్యులు చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

## కళాను పరామర్శించిన ఎంపీ కలిశెట్టి

రేగిడి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



మండలం రేగిడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావును పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు ఆదివారం పరామర్శించారు. ఎమ్మెల్యే కళా వెంకటరావు సోదరుడు ఆధ్యాత్మిక వేత్త కిమిడి సత్యనారాయణ నాయుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న రేగిడి గ్రామం చేరుకుని కిమిడి కుటుంబీకులను పరామర్శించారు. మృతికి గల కారణాలను కళాను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక ప్రవచనాలు అందించిన గొప్ప వ్యక్తిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## శ్రీఅభయాంజనేయ తొమ్మిదవ వార్షికోత్సవం



మెళియాపుట్టి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మెళియాపుట్టి గ్రామంలో శ్రీఅభయాంజనేయ తొమ్మిదవ వార్షికోత్సవ రాజావీధిలో అభయాంజనేయ ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయస్వామి అన్నదాన ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీఅభయాంజనేయ కమిటీ సభ్యులు మరియు ఆలయ పూజారి హరినాధ్ శర్మ, గ్రామస్తులు హాజరయ్యారు.

## కొల్లా కుటుంబాన్ని పరామర్శించిన కళా



సంతకవిటి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ తూర్పుకాపు కార్పోరేషన్ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు కుటుంబాన్ని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ఆదివారం పరామర్శించారు. ఇటీవల కోళ్ల అప్పలనాయుడు తండ్రి కోళ్ల సూర్యనారాయణ మృతి చెందిన విషయం తెలుసుకున్న కళా వెంకటరావు మామిడిపల్లి గ్రామంలో ఉన్న కొల్ల ఇంటికి చేరుకుని సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహోన్నతమైన వ్యక్తిని, కార్యకర్తలు కోల్పోయిందని ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారన్నారు. మారుమూల గ్రామం అయినప్పటికీ తెలుగుదేశం పార్టీని సంతకవిటి మండలంలో కంచుకోటగా నిలపడంలో తమ నాయకుడు కోళ్ల అప్పలనాయుడుకు వెన్నంటే ఉండి ఎంతగానో ప్రోత్సహించిన సూర్యనారాయణ మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట మెరక ముడదాం మాజీ ఎంపీపీ మోతిలాల్, మండల తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గట్టి భాను, తెలుగు యువత అధ్యక్షుడు వావిలపల్లి శ్రీనివాసరావు, గోవిందపురం మజీ సర్పంచ్ గురవాన లక్షుంనాయుడు, దుర్గాసి ఆనందరావు, దుర్గాశి సన్యాసినాయుడు, పెంట టీడీపీ సీనియర్ నాయకులు మక్కా నారాయణరావు, కొమ్మిరెడ్డి రఘునాధరావు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన ఇంధనం అందించాలి : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



వాహన వినియోగదారులకు నాణ్యమైన ఇంధనం అందించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆదివారం జియో బిపి పెట్రోల్, డీజిల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వాహనదారులకు నాణ్యమైన ఇంధనం అందించిన నాడే ఆ పెట్రోల్ బంకులకు మనుగడ ఉంటుందని అన్నారు. వాహనదారులకు అవసరమైన డిజిటల్ జియో బిపి బంకులను నెలకొల్పడం సంతోషదాయకమన్నారు. పెట్రోల్ బంకు ద్వారా లాభదాయకమే కాకుండా వినియోగదారులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పెట్రోల్‌ను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, కూన సత్యనారాయణ, తమ్మినేని అమర్నాథ్, తమ్మినేని నాని, జియో బంకు యజమానులు పైడి సూర్యారావు, అయ్యప్ప, అమృతేష్, డాక్టర్ పైడి అవినాష్, మొదలవలస ఆంజనేయులు, సనపల రామచంద్రరావు, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మహాలక్ష్మి పేరంటాలు ఉత్సవాలు



వీరఘట్టం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండలంలోని తెట్టంగి గ్రామంలో ఆదివారం నుంచి శ్రీమహాలక్ష్మి పేరంటాల ఉత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పేరంటాలకు ధర్మకర్త గుజ్జల నారాయణరావు దంపతులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలందరూ విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వాటపాగు గ్రామ వాస్తవ్యులచే కోలాటం ప్రదర్శించారు. ఈ కోలాటం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఎఎంసి మాజీ ఉపాధ్యక్షులు పొట్నూరు లక్ష్మణరావు పర్యవేక్షణలో అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి.

## జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా లాడె శ్రీకృష్ణ

హిరమండలం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా లాడె శ్రీకృష్ణ ఎన్నికయ్యారు. ఆదివారం శ్రీకాకుళంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ మేరకు శ్రీకృష్ణ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ ప్రతినిధులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా లాడె శ్రీకృష్ణ మాట్లాడుతూ రైస్ మిల్లర్ల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని, ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ ఇండస్ట్రీ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. నూతన కార్యవర్గానికి తన పూర్తి సహకారం అందిస్తానన్నారు.

## మండల స్థాయి గణిత క్విజ్ విజేత బోరుభద్ర

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



సిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక ఆధ్వర్యంలో సంతబొమ్మాళిలో జరిగిన గణిత క్విజ్ మండల ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర విద్యార్థులు నిలిచి సత్తా చాటారని ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ తెలిపారు. మండల స్థాయి విజేతలుగా నిలిచిన పాఠశాల విద్యార్థులు ఎస్.సాయితేజ, డి.పావని, బాడాన తుహినా, బుసకల చాందినిలను ప్రధానోపాధ్యాఉలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల పాఠశాల విద్యార్థులు మండల, జిల్లాస్థాయి ప్రతిభా పరీక్షలు, క్రీడా పోటీలలో విజేతలుగా నిలబడడం గర్వకారణమన్నారు. ఇది పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టి కృషికి నిదర్శనమని ఆయన అన్నారు. గణిత ఉపాధ్యాయులు కె.త్రినాధరావు, బి.రజని మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభా పాటవాలు వెలికి తీసే గణిత క్విజ్ వంటి పోటీలలో పాఠశాల విద్యార్థులు మండలస్థాయి విజేతలుగా నిలవడం ఆనందంగా ఉందని అన్నారు.

## గణితం క్విజ్ పోటీలో విజేతలు మడపాం, ఉర్లాం విద్యార్థులు

నరసన్నపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



జిల్లా వ్యాప్తంగా సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం శ్రీకాకుళం ఆదివారం ప్రతి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే 67 మంది విద్యార్థుల క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. నరసన్నపేట మండలంలోని జెడ్పీహెచ్ఎస్ బోర్డులో ఆదివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని హైస్కూళ్లు, యూపీ స్కూళ్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మడపాం, ఉర్లాం పాఠశాలలకు చెందిన విద్యార్థులు మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. మండల గణిత ఫోరం నాయకులైన కేశవరావు, గురునాధం, నాగేశ్వరరావు, జయకృష్ణ, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ పాల్గొన్నారు.

# అమ్మవారి జాతరకు ముహూర్తపు రాట

**చీపురుపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**



చీపురుపల్లిలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతరకు ఆలయ ప్రాంగణంలో ఆదివారం నాడు ముహూర్తపు రాట వేసి నిర్వాహకులు తొలి పూజలు ప్రారంభించారు. దేవాఆయశాఖ ఈవో బి.శ్రీనివాసరావు సారథ్యంలో మార్చి 2,3,4 తేఈలలో ఘనంగా జరపనున్న కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ఏర్పాట్లకు సంబంధించి స్థానిక పెద్దల సమక్షంలో తొలి పూజలు నిర్వహిస్తూ ముహూర్తపురాటను వేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ చీపురుపల్లి మండలశాఖ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, పట్టణశాఖ అధ్యక్షుడు గవిడి నాగరాజు, మాజీ ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి వాసుదేవరావు, స్థానిక పెద్దలు సూరూ కామేశ్వరరావు లంక చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసు సక్సెస్



## పండంటి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి

**గజపతినగరం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

గజపతినగరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు శనివారం రాత్రి ఓ హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులో సక్సెస్ సాధించారు. క్లిష్ట ఆరోగ్య పరిస్థితుల నడుమ ఆసుపత్రిలో చేరిన గర్భిణీ పండంటి బిడ్డకు జన్మనిచ్చింది ఆసుపత్రి వైద్యుల వివరాలు ప్రకారం శనివారం రాత్రి అనంతగిరి మండలం కొండకారం గ్రామానికి చెందిన ఓ గర్భిణీ స్థానిక ఏరియా ఆసుపత్రిలో చేరింది. అప్పటికే ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ప్రసవ నొప్పులతో ఉన్న ఆ గర్భిణీ మహిళకు పరీక్షలు చేయగా, రక్తహీనత, ఉమ్మినీరు పోయి, ముర్రేమింగి, బిడ్డ గుండె చప్పుడు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో గైనకాలజిస్టు డాక్టర్ అరుణకుమారి సూచనలతో డాక్టర్ బి.సతీష్, స్టాప్ నర్సులు లక్ష్మి,జ్యోతి ఆ గర్భిణీ మహిళకు సుఖ ప్రసవం చేశారు. రాత్రి పది గంటల సమయంలో పండింటి బిడ్డకు జన్మనిచ్చింది. ఈ క్రిటికల్ కేసులో సక్సెస్ సాధించిన వైద్యులను, ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీష్ అభినందించారు.

# మంత్రి సంధ్యారాణి అహంకారపు మాటలు మానాలి : మాజీ డిసిఎం

**సాలూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



మాజీ సిఎం వై.ఎస్.జగన్‌పై మంత్రి సంధ్యారాణి చేసిన అహంకారపు మాటలు మానుకోవాలని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం ఉదయం ఆయన క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందు మీరు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాలన్నారు. అలాగే ప్రజల తరపున ప్రతిపక్ష నాయకుడిగా ఆ విషయాన్ని జగన్మోహన్‌రెడ్డి అడిగితే ఇటువంటి కామెంట్స్ చేయడం సంధ్యారాణి అహంకారం తెలుస్తుందన్నారు. మా అధినేత జగన్మోహన్‌రెడ్డిను అనే స్థాయి అర్హత మీకు లేదని మండి పడ్డారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని సరైన సమయంలో మీకు బాగా బుద్ధి చెబుతారని మంత్రి సంధ్యారాణి కొద్దిగా అహంకారం తగ్గించాలని హితువు పలికారు.

# మద్యం షాపుల లాటరీ వాయిదా : ఎక్సైజ్ సిఐ రాజేష్



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

కల్లుగీత, సొండి కులాలకు కేటాయించిన మద్యం షాపుల లాటరీ ప్రక్రియ వాయిదా పడిందని ఎస్.కోట ఎక్సైజ్ సిఐ సి.హెచ్ .రాజేష్ తెలిపారు. ఈ నెల పదో తేదీన లాటరీ ప్రక్రియ జరగాల్సి ఉన్నప్పటికీ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. మళ్లీ ఎలక్షన్ కమిషన్ అనుమతులు వచ్చిన తరువాత లాటరీ తేదీన ప్రకటిస్తామని సిఐ రాజేష్ తెలిపారు.

# ఈపిఎఫ్ పింఛన్ పోరు కోసం తరలి రండి


**గరివిడి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



ఈపిఎఫ్ పింఛన్ పెంపుదల కోరుతూ ఈ నె 11న విజయనగరం పి.ఎఫ్ కార్యాలయం ఎదుట చేపట్టిన దర్నాకు భవిష్యనిధి పింఛన్‌దారుల తరలిరావాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రతినిధి, సిఐటియు డివిజన్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎ.గౌరినాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం దర్నాకు సంబందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపిఎఫ్ పింఛన్ తొమ్మిది వేలకు కేంద్రం పెంచాలన్నారు. ఉచిత వైద్యం, రైల్వే ప్రయాణంలో రాయతీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశ పారిశ్రామిక అభివృద్ధిలో 30 ఏళ్ల విశ్రమించని విధంగా శ్రమించే శ్రమ జీవులకు వెయ్యి రెండు వేలు పింఛన్ అందివ్వడం దారుణమని ఆయన ధ్వజమెత్తారు. మోడీ సర్కార్ లక్షలు కోట్ల రూపాయలు కార్పొరేట్‌లకు దారాదత్తం చేసేందుకు ముందుకు వెళుతుందని, కార్మికులు వృద్ధాప్యంలో బతికేందుకు తొమ్మిది వేలు పింఛణ్ ఇచ్చేందు ముందుకు రాకపోవడం విచారకరమని ఆయన ఆక్షేపించారు. రాష్ట్రంలో 35 వేలు పై చిలుకు పింఛన్ దారుల సమస్యపై పార్లమెంటు సభ్యుడు మాట్లాడక పోవడం గర్హణీయమన్నారు. బిజెపికు మద్దతు ఇస్తున్న టిడిపి నాయకులు శ్రమజీవులు బతుకులు కోసం ప్రశ్నించక మిన్న కుండి పోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. దశలవారీగా ఆందోళన ఉదృతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. బిజెపి సర్కార్‌ని రోడ్డుపై నిలబడెతామని ఆయన మండిపడ్డారు. తొమ్మిది వేలుకు కనీస పింఛణ్ పెంచేటంత వరకు విశ్రమించని పోరాటం చేస్తామని అందుకు శ్రమజీవులు కదలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పింఛన్ పోరాట సంఘ నాయకులు జె.విశ్వనాథరాజు, ఎస్.ఎన్.మూర్తి, కంది రామారావు, షేక్ సలీం, జగదీష , సూరప్పుడు తదితరులు పాల్గొన్నారు.


# 1/70 చట్టాన్ని సవరణ చేయాలి.. గిరిజన సంఘం

**పాచిపెంట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**




స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టాన్ని సవరణ చేయాలన్న వ్యాఖ్యలకు నిరసిస్తూ ఈ నెల 11,12 తేదీలో 48 గంటలు నిరవధిక మన్యం బంద్‌ను విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సూకూరు అప్పలస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులు నివసిస్తున్న వారికి రాజ్యాంగ బద్ధంగా హక్కులు చట్టాలు కల్పించబడ్డాయని గిరిజన ప్రాంత అభివృద్ధికి 1/70చట్టం పెద్ద ఆటంకం అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా సంపదను కలిగి సంపదను తరలించాలని దురుద్దేశంతో అయ్యన్నపాత్రుడు చేసిన వాఖ్యలను తీవ్రంగా గిరిజన సంఘం ఖండిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం వైఖరి తెలిపి 1/70 చట్టాన్ని రక్షణ కల్పించాలని ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ ఉపాధి నియామకాలను చట్టం చేయాలని ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని జీవో నెంబర్ 3ని పునరుద్దరణ చేసి గిరిజనును భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతం కోసం అన్ని గిరిజన సంఘాలు ప్రజా సంఘాలు మద్దతు తెలపాలని కోరారు. ప్రజలంతా బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వైఖరి మార్చుకుని గిరిజనులకు అండగా నిలవాలని లేదంటే పోరాటాలను మరింత ఉదృతం చేస్తామన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వరస్వామి పరిణయం



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ది చెందిన గరుగుబిల్లి మండలం తోటపల్లి వెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారి సామూహిక ఉచిత కల్యాణ మహోత్సవం అంతరంగా వైభవంగా జరిగింది. శ్రీ వెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల కల్యాణం జరిపించుకునేందుకు, కల్యాణం తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ప్రతి సంవత్సరం మాగశుద్ద ఏకాదశి పర్వదినం రోజున ఆలయ ప్రాంగణంలో వెకంటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల వార్షిక కలా ్యణ మహోత్సవంను దేవస్థానం అధికారులు నిర్వహిస్తున్నారు. ఉదయం సుప్రబాత సేవ ఆరాధన, మంగళశాసనములు, విశేష హోమాలు, శాత్తుమురై, తదతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వి.వి. సూర్యనారాయణ, కార్యదర్శులు ధనుంజయరావు, పారినాయుడు పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీదర్ నాయుడు, మరిశర్ల రామునాయుడు, పెదారపు పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జయ జయ సాయి ట్రస్ట్ సేవా పురస్కారానికి మమ్ముల ఎంపిక

**రామభద్రపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



జయ జయ సాయి ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న సామాజిక సేవా కార్యకర్తలకు ప్రదానం చేయనున్న సేవా భగవాన్ పురస్కారానికి మండ పరిధిలోని భూసాయివలస గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త మమ్ముల తిరుపతిరావు ఎంపికైనట్లు ఈ మేరకు ట్రస్టు వ్యవస్థాపకుడు డాక్టర్ పూసపాటి బాలాజీ నుంచి ఆయనకు ఆహ్వానం అందినట్లు తెలిపారు. శ్రీ బాపూజీ గ్రామీణ అభివృద్ధి సంఘం పేరిట గత 30 సంవత్సరాల నుంచి ఆయన చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గాను జిల్లాలో స్వచ్ఛంద సంస్థల సమైక్యను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వం ప్రభుత్వేతర కార్యక్రమాల్లో బాగస్వామ్యం కావడం, బాలల హక్కుల రక్షణ, సమాచార హక్కు చట్టంపై ప్రచారం చేయడం, పర్యావరణ పరిరక్షణ, అనేక సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే కార్యక్మాలకు గాను ఈ పురస్కారానికి ఎంపికైనట్లు తెలిపారు. గతంలో ఈయన ప్రతిష్టాత్మకమైన అనేక అవార్డులతో పాటు, ఎంతో పెద్దల ప్రశంసలు అందుకున్నారు. ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం పౌండేషన్ ఏపీ అధ్యక్షునిగా, ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమం సంఘం గౌరవాధ్యక్షునిగా వ్యవహరిస్తూ ప్రజా సంఘాల, కార్మిక సంఘాల నాయకునిగా గురి ంపు పొందారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం



**బొబ్బిలి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

మండలంలోని అందరు ఫీల్డ్ అసిస్టెంతో డిఎండిఒ ఎం.కిరణ్‌కుమార్ సమావేశం అయ్యారు. అందుకు స్థానిక ఎంపిడివో, ఏపివో, ఎస్ఆర్ఈజీఎస్ జెఈ కూడా పాల్గొన్నారు. వందరోజుల చెరువు పనులు పూర్తి చేయాలని వంద రోజుల చెరువుల ఓఉన్న వేతనదారులను తెలిపారు. అన్ని రకాల ప్రగతిని పెంచాల్సిందిగా కోరారు.

# అబ్దుల్ కలాం ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు సహాయం

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



మండలంలోని రంగారాయపురం కేంద్రంగా నడుపుతున్న అబ్దుల్ కలాం హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల సేవా కార్యక్రమాలలో భాగంగా ఫిబ్రవరి నెలకు సంబందించి పేదలకు సహాయాన్ని ట్రస్టు సభ్యులు అందజేశారు. ముఖ్యంగా కొత్తవలస మండల నరపాంలో గల కిడ్ని రోగికి ఇతర గ్రామంలో పేదలకు ఆర్థిక సహాయం అలాగే పలువురు పేదలకు నిత్యావసర సరుకులు సభ్యులు అందజేశారని ట్రస్టు అధ్యక్షుడు ఈశ్వరరావు తెలిపారు. కోసూరి తాతారావు ఇతర ముఖ్య సభ్యులు తాతలు అందించే ఆర్థిక సహాయంతో ఈ సేవా కార్యక్మాలు గత ఏడు ఏళ్లుగా నిర్వహిస్తున్నామని ఇదంతా దాతల దాతృత్వం వారి గొప్పతనంగా ఆయన పేర్కొన్నారు.



# నేడు పోలమాంబ హుండీల లెక్కింపు

**మక్కువ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

శంబర పోలమాంబ అమ్మవారి దేవస్థానాల వద్ద గల హుండీలను సోమవారం ఉదయం 9.30 గంటలకు దేవదాయశాఖాధికారులు, గ్రామస్తులు సమక్షంలో తెరచి లెక్కించడానికి ఆలయ అధికారులు నిర్ణయించారు. లెక్కింపు కార్యక్రమంలో ఎవరైనా భక్తులు, సేవకులు పాల్గొనదలిచిన వారు హుండీలు తెరుచు సమయంకు దేవాలయం వద్దకు హాజరు కావాలని కార్యనిర్వాహక అధికారి వి.వి.సూర్య నారాయణ తెలిపారు.

# అక్రమంగా విక్రయిస్తున్న 17 మద్యం సీసాలు స్వాదీనం

**కురుపాం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వేర్వేరు ప్రాంతాలలో దాడులు నిర్వహించే అక్రమంగా విక్రయిస్తున్న 17 మద్యం బాటిళ్లీను స్వాదీనం చేసుకున్నట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం సర్కిల్ పరిధిలో గల జియ్యమ్మవలస మండలం తురకనాయుడు వలసలో ఆర్.బోగమ్మ వద్ద ఏడు సీసాలను, అలాగే కురుపాం గ్రామంలో పి.గుంపస్వామి విక్రయిస్తుండగా వారి వద్ద నుంచి పది మద్యం సీసాలు పట్టుకుని స్వాదీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఆయనతో పాటు ఎస్.ఐ రాజశేఖర్ ఉన్నారు. సర్కిల్ పరిధలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు చేసిన నాటు సారాను తయారు చేసి అమ్మకాలు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని సి.ఐ బి.శ్రీనివాసరావు తెలిపారు.

## మద్యం షాపులు వేలం వాయిదా..

కల్లుగీత కార్మికుల కోసం ఈ నెల 10న జరగనున్న మద్యం షాపుల వేలం వాయిదా వేసినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న కారణంగా వీటిని వాయిదా వేసినట్లు తెలిపారు. మళ్ళీ ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేసిన తరువాత వేలం పాటలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# వేసవిలో తాగునీటి సమస్యపై చర్యలు

**పార్వతీపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



వేసవిలో తాగునీటి సమస్యలపై జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదివారం సంబందిత అధికారులతో టెలికాన్పరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గతంలోని అనుభవాలను పరిగణలోకి తీసుకుని ముఖ్యంగా గిరి శిఖరం ప్రాంతాల్లోని సమస్యను ఎదుర్కొవడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. బోరుబావుల ప్లషింగ్, ఇతర నిర్వహణ పనులు ముందుగానే చేపట్టాలని ఆయన అన్నారు. జలజీవన్ కింద అనేక అవాసాలకు తాగునీరు అందించడం జరిగిందని, మిగిలిన అవాసాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. సమస్యను పరిష్కరించడానికి ఐటిడిఎలు కోటి రూపాయలు వరకు నిధులు అందించాని జిల్లా కలెక్టర్ అన్నారు. వేసవి కాలం ప్రభావం ప్రారంభమైందని, మే,జూన్ నెలల్లో భూగర్భ జలాలు అడుగంటి పోవడం వంటి అంశాలు కారణంగా నీటి ఎద్దడి ఎక్కువ ఉండే అవకాశం ఉందని, పక్కాగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని సూచించారు. సమ్మర్ క్రాష్ కార్యక్రమాన్ని మార్చి 15 తేదీ వరకు చేపట్టాలని ఆయన ఆదేశించారు. పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎంపిపి నిధుల నుంచి రూ.75లక్షలతో 15 మండలాల్లో మొత్తం 7217 చేతి పంపుల మరమ్మతులు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్యలపై సమాచారం స్వీకరించి వెంటనే పరిష్కరించేదుకు ప్రత్యేక సెల్‌ను ప్రారంభించాలని తెలిపారు. అన్ని సమస్యలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. మున్సిపల్ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని చెప్పారు. జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారి ఒ.ప్రబాకరరావు మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి తాగునీటి సమస్య తలెత్తకుండా పార్వతీపురం మన్యం జిల్లా యంత్రాంగం కార్యాచరణ ప్రణాళికను సిద్దం చేసిందన ఆనరు. మొత్తం 187 అవాసాలను తాగునీ ఎద్దడి ఉన్న అవాసాలుగా గుర్తించామని వీటికి గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులు నుంచి రూ.రూ.5.16 కోట్లతో అంచనాలు సిద్దం చేశామన్నారు. జడ్పీ నిధులతో రూ.2.20కోట్లతో 73 పనులు చేపట్టనున్నట్లు వివరించారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదాతలు అవుతారు

**దత్తిరాజేరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



రక్తదానం మరొకరి ప్రాణాలు కాపాడుతుందని అభ్యుదయ విద్యాసంస్థల అధినేత చింత శారద అన్నారు. మండలంలోని రాజుల రామచంద్ర పురం గ్రామంలో అమ్మసేవా పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్మానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రక్తదాన శిబిరానికి 40 మంది యువకులు రక్తాన్ని దానం చేశారు. ఎస్‌విఎన్ బ్లడ్ బాయంకు మేనేజర్ నాగేశ్వరరావుకి అందజేశారు. అమ్మాపౌండేషన్ అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ యువతలో రక్తదాన అవశ్యకతను వివరిస్తూ అమ్మపౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు. రక్తదానం మరొకరికి ప్రాణదానం తెలిపారు. సురేష్ మాట్లాడుతూ ఈ రోజు ఇంత మంది ముందుకు వచ్చి రక్తదానం చేయడం సంతోషంగా ఉందని సభ్యులు సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శివరామరాజు, శ్రీనివాసరాజు, తిరుపతిరావు, గౌరినాయుడు పౌండేషన సభ్యులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# శివరాత్రి పండుగ ప్రత్యేకతపై భగవద్గీత ప్రచారం

**తెర్లాం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



మాఘమాసంలోని మాఘ పూర్ణిమ రథసప్తమి, శివరాత్రి పండుగల ప్రత్యేకతపై త్రత సిద్దాంత భగవద్గీత ప్రచారం మండలంలోని ఆదివారం అరసబలగ గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ మాఘమాసం శుక్ల చతుర్దిశినాడు శివరాత్రిగా నిర్ణయించారని పూర్వం నిరాకార పరమాత్మకు గుర్తుగా గర్భగుడి అవసరం లేని నిరాకార పరమాత్మను ఈశ్వర లింగంగా చూపించారని తెలియజేశారు. అలాగే మాఘపూర్ణిమ భగవంతుని జన్మను తెలియజేస్తుందని, సాకార భగవంతుడుకి గర్భగుడి ఉంటుందని, సప్త నాడి కేంద్రాలు గోపురంలోని ఏడు ద్వారాలు ఉన్నాయని రథసప్తమి పండుగ తెలియజేస్తుంది. దేవాలయాలు సుగుణోపాసన, నిర్గుణోపాసన వ్యత్యాసాలను తెలియపరుస్తుందని, కాబట్టి మాఘమాసంలో సుగుణ, నిర్గుణ పూజల విశేషత తెలుసుకోవడం వలన దర్మలేవో, అదర్మలేవో తెలుసుకోగలిగే విచక్షణకు అవకాశం ఉందన్నారు. రథసపప్తమి మానవ దేహంలోని సప్తనాడి కేంద్రాల విదానానికి సూచన అని తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్దాంత ప్రబోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక బొడ్డాం కమిటీ అద్యక్షుడు, సభ్యుదు ఎం.రామినాయుడు, రామకృష్ణ, సూరపునాయుడు, మల్లమ్మ, లక్ష్మి, అన్నపూర్ణలు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి చల్లని ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఉండాలి

**చీపురుపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



ఉత్తరా ంధ్ర కల్పవల్లిగా పిలిచే క్మ సిగడాం శ్రీ మహాలక్ష్మి తల్లి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఉండాలని వైఎస్సార్‌సిపి జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివానంనాయుడం, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష దంపతులు అన్నారు. రణస్థలం మండలం కమ్మ సిగడం గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతరలో భాగంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆదివారం నాడు అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయనగరం వైఎస్సార్‌సిపి ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, శిరీష దంపతులు విజయనగరం జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు వలిరెడ్డి రవీంద్ర నాయుడు, పద్మదంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రభాత్‌కుమార్, గణేష్, వెంకి, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువతో సన్మానం చేసి అమ్మవారి చిత్ర పటం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.

# వేర్వేరు దాడుల్లో ఇద్దరు అరెస్టు

**గజపతినగరం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆ శాఖాధికారులు చేపట్టిన వేర్వేరు దాడుల్లో ఇద్దరు పట్టుబడగా, వారి వద్ద నుంచి 23 మద్యం సీసాలు స్వాదీనం చేసుకున్నారు. సిఐ జనార్థనరావు అందించిన వివరాల ప్రకారం దత్తిరాజేరు మండలం కోమటిపల్లి గ్రామంలో సిఐ జె.జనార్థనరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా పది మద్యం సీసాలతో ఇమిడి శెట్టి లక్ష్మణరావు అనే వ్యక్తి పట్టుబడ్డాడు. విజయనగరం ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ బృందం జరిపిన దాడుల్లో మానాపురం సంత వద్ద కలిశెట్టి రమేష్ అనే వ్యక్తి 13 మద్యం సీసాలతో పట్టుబడ్డాడు. రమేష్‌ను అదుపులోకి తీసుకుని గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్‌కి అప్పగించారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు సిఐ జనర్థానరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్.ఐలు పి.నరేంద్రకుమార్, కానిస్టేబుళ్లు బి.గంగాధరుడు, అప్పారావు, దుర్గారావు ఉమామహేశ్వరరి పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేస్తాం : ఎంపి

**దత్తిరాజేరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



దత్తిరాజేరు థర్డ్ రైల్వేలైన్ కోసం సర్వేలో 28 మందిని ఇల్లులు కోల్పోయిన బాదిత కుటుంబాల సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కారం చేస్తానని విజయనగరం ఎంపి కలిశెట్టి అప ్పలనాయుడు అన్నారు. ఆదివారం ఆకస్మిక పర్యటనలో భాగంగా రైల్వే గేట్ పడటంతో ప్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఇల్లు కోల్పోయిన బాదితులు ఎంపిని కలిసి వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రైల్వే అధికారులతో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని బాదితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామసత్యం పాల్గొన్నారు.

# మంచు దెబ్బకి మామిడి రైతు కుదేలు

**చీపురుపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**



విస్తారంగా కురుస్తున్న మంచు ప్రభావంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. గత పది రోజులుగా అడుగు దూరంలోగా ఎదుటి మనిషి కూడా కనపడకుండా దట్టంగా కురుస్తున్న మంచు కారణంగా మామిడి పూతలు మాడిపోతుండటంతో పాటు వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్న మామిడి తోటలు నష్ట పోవాల్సి వస్తుం దంటూ మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో 10,357 ఎకరాల్లో అత్యధికంగా రైతులు మామిడి తోటలను సాగు చేస్తుండగా, చీపురుపల్లి మండలం లో 3014 ఎకరాలు, గరివిడి మండలంలో 4965, ఎకరాలు గొర్ల మండలంలో 43.11 ఎకరాలు మామిడి తోటలను రైతులు సాగు చేస్తున్నారు. చీపురుపల్లి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో సుమారు 25 వేల ఎకరాల్లో ఈ ఏడాది రైతులు మామిడి తోటలను సాగు చేస్తుండగా ఆయా మామిడి తోటల పైన మందు ప్రభావం అత్యధికంగా చూపడంతో రైతులు ఈ ఏడాది కూడా పంటను నష్ట పోవాల్సిన దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి మామిడి పూత ఆశాజనకంగానే ఉన్నప్పటికీ మందు ప్రభావంతో పూత మాడిపోయి నేలరాలి పోతుందంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. దట్టమైన మంచు ప్రభావంతో కొన్ని చోట్ల చిన్న చిన్న మామిడి పిందెలు సైతం నేల రాలిపోతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారుజాము నుంచి అధికంగా కురుస్తున్న మంచుతో పాటు పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో మామిడి పూత పైన పిందెలపైన తామర పురుగు ఆశించడంతో పాటు తెగులు సోకి మామిడి పంటలు దెబ్బతింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మంచు ప్రభావం నుంచి మామిడి పంటలను రక్షించుకోవాల్సిన రైతులు సమీప ఉద్యానవనశాఖాధికారులు సంప్రదించాలని ఆ శాఖాధికారులు సూచిస్తున్నారు.

# 'పుష్ప అందరికి జీవితాంతం గుర్తుండిపోతుంది'

## థ్యాంక్స్ మీట్‌లో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, జీనియస్ దర్శకుడు సుకుమార్ కలయికలో అత్యంత ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి నిర్మించిన ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ 'పుష్ప2' ది రూల్. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో అన్ కాంప్రమైజ్‌డ్‌గా నిర్మించారు. నిర్మాతలు నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్. డిసెంబరు 5న విడుదలైన ఈ చిత్రం ప్రపంచస్థాయిలో ఎంతటి గొప్ప విజయం సాధించింతో అందరికి తెలిసిందే. ఇండియన్ సినిమాలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'పుష్ప2' సరికొత్త రికార్డులు సృష్టించింది. రష్మిక మందన్నా నాయికగా నటించిన ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. కాగా ఈచిత్రం థ్యాంక్స్ మీట్ హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకలో చిత్రం యూనిట్ నటీనటులకు, సాంకేతిక నిపుణులకు హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్, నిర్మాతలు నవీన్ ఎర్నేని, రవి శంకర్ చేతుల మీదుగా షీల్డులు బహుకరించారు.



ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ, 'పుష్ప 2' జర్నీలో ఐదు నిమిషాల నుండి ఐదు ఏండ్ల వరకు పనిచేసిన అందరికి నా కృతజ్ఞతలు. పుష్ప పోస్టర్‌లో నా ఫొటో చూసుకున్న ప్రతిసారి.. నా మీద ఈ టీమ్ అంతా చూపిన ప్రేమే కనిపించింది.మీరు ఎంతో కష్టపడి అద్భుతమైన సినిమా ఇచ్చారు. నిర్మాతలు రవి, నవీన్ లేకుంటే పుష్ప సాధ్యమయ్యేది కాదు. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. దేవిశ్రీప్రసాద్ నా సాంగ్స్‌ను బిలియన్స్‌ల్లో చూపించాడు. దేవిశ్రీ ప్రసాద్ తన అద్భుతమైన సంగీతంతో సినిమాకు ఎనర్జీ ఇచ్చాడు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఆదరించిన పుష్ప అభిమానులకు నా థ్యాంక్స్. నేను సుకుమార్‌కు థ్యాంక్స్ చెప్పి వదిలేయలేను. ఎందుకంటే అందరికి హిట్ ఇచ్చేది దర్శకుడే. ఈ సినిమా విషయంలో అందరూ సుకుమార్‌కు థ్యాంక్స్ చెప్పాలి. సుకుమార్ మాత్రం ఈ సినిమా విజయంలో అందరికి క్రెడిట్ ఇస్తాడు. కానీ అందరికి క్రెడిట్ ఇవ్వడానికి కారణం దర్శకుడు సుకుమారే. నా నటనకు ఎంతో మంచి పేరు వచ్చింది. దీనికి కారణం దర్శకుడు సుకుమారే. సుకుమార్‌కు నేను బిగ్గెస్ట్ ఫ్యాన్‌ని, ఆయన సీన్ చెబుతుంటే నాకు పిచ్చెక్కిపోతుంది. జీనియస్ దర్శకుడు సుకుమార్. నేను 'పుష్ప 2' షూటింగ్ అయిపోయన తరువాత ఎంతో ఎమోషనల్ అయ్యాను. పుష్ప అనేది ఓ ఎమోషన్. ఈ సినిమా జరుగుతున్నప్పుడు ఐదు సంవత్సరాలు సుకుమార్ ఏది చెబితే అది చేశాం. ఈ సినిమాకు వెచ్చించిన ఐదు సంవత్సరాలు అందరికి జీవితాంతం గుర్తుండిపోతుంది. ఈ ఐదేళ్ల ప్రతి ఒక్కరికి ప్రతి సెకనుకు ఎంతో ఉపయోగపడింది. ఈ సినిమా సక్సెస్‌ను నా అభిమానులకు అంకితం చేస్తున్నాం. పుష్ప3 ఏంటో తెలియదు కాదు కానీ ఓ అద్భుతంలా కనిపిస్తుంది అన్నారు. దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ, మైత్రీ మూవీస్ చెర్రీ సలహాతోనే పుష్పను రెండు భాగాలుగా చేశాను. నాకు రంగస్థలం నుంచి ఇప్పటి వరకు వరుస హిట్స్ రావడానికి మైత్రీ మూవీస్ కారణం. నాపేరు సుకుమార్ కాదు. సుకుమార్ దేవిశ్రీ ప్రసాద్. దేవి లేకుండా నేను సినిమా చేయలేను. భవిష్యత్‌లో కూడా చేయలేను. ఇక అల్లు అర్జున్ నాకు ఎంతో ఎనర్జీ ఇస్తాడు. నా దగ్గర సరైన కథ లేకుండా బన్నీ ఓకే అన్నాడు. ఈ సక్సెస్ క్రెడిట్ మొత్తం అల్లు అర్జున్‌దే. నేషనల్ అవార్డ్ విన్నర్ పర్‌ఫార్మె చేస్తే ఎలా ఉంటుందో ఈ సినిమా అలా ఉంటుంది అని ప్రతి సన్నివేశం ముందు చెప్పేవాడిని. ఈరోజు ఆయన నటనకు ఎంతో మంది నుంచి ప్రశంసలు వస్తున్నాయి. ఈ సినిమా సక్సెస్‌లో భాగం అయిన అందరికి నా కృతజ్ఞతలు అన్నారు.

నిర్మాత రవిశంకర్, మాట్లాడుతూ 'పుష్ప2' కు పనిచేసిన అందరికి మా థ్యాంక్స్. ఇంత మంచి సినిమాలో పార్ట్ అయినందుకు హ్యాపీ. ఈ సినిమాకు హీరో, దర్శకుడు ఎంతో కష్టపడ్డారు. దేవి బ్యాక్‌బోన్ ఆఫ్ ది ఫిలిం. ఈ సినిమాకు పనిచేసిన అందరికి కృతజ్ఞతలు. అన్నారు.

నిర్మాత నవీన్ మాట్లాడుతూ,అంచనాలు మంచి కలెక్ట్ చేస్తుందని అనుకున్నాం కానీ. ఇంత పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందని ఊహించలేదు. ఇంత మంచి సినిమా మా బ్యానర్‌కు ఇచ్చినందుకు హీరో, దర్శకుడికి కృతజ్ఞతలు అన్నారు.

దేవిశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్ని మాటలతో వర్ణించిన చెప్పలేం, పుష్ప అనేది ఓ మ్యాజిక్. ఈ మ్యాజిక్ క్రియేట్ చేసిన హీరో, దర్శకుడు, మైత్రీ మూవీ మేకర్స్ కృతజ్ఞతలు. కష్టపడితే యూనివర్స్ మనకు ఇవ్వాల్సింది ఇచ్చేస్తుంది దీనికి నిదర్శనం ఈ సక్సెస్. అందరి కష్టం, నిజాయితీకి ఈ పెద్ద బ్లాక్‌బస్టర్ అనేది నిదర్శనం.సుకుమార్ విజన్ 'పుష్ప2' ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చింది అన్నారు.



# 'వేవ్స్'కమిటీలో భాగమైనందుకు సంతోషంగా ఉంది

## ప్రధాని మోడీకి మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు

**అంతర్జాతీయస్థాయిలో**

భారత్‌ను గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్‌గా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది చివర్లో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఇండియన్ సినీ, పారిశ్రామిక ప్రముఖులందరితోనూ ప్రధాని నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవిని వేవ్స్ అడ్వైజరీ బోర్డులో భాగం చేశారు. ఈ మేరకు చిరంజీవి తాజాగా తన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రధాని మోడీ నాడు వేవ్స్ అడ్వైజరీ బోర్డు మెంబర్లతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. ఇందులో చిరంజీవి, సుందర్ పిచాయ్, సత్య నాదేళ్ల, ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్రా, అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, మోహన్ లాల్, రజనీకాంత్, ఆమీర్ ఖాన్, ఏఆర్ రెహమాన్, అక్షయ కుమార్, రణ్ బీర్ కపూర్, దీపిక పదుకొణె వంటి వారు పాల్గొన్నారు.

ఆర్థికరంగం కోసం దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఎలా జరుగుతుందో.. వినోద పరిశ్రమ కోసం అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సుగా వేవ్స్‌ను రూపొందిస్తున్నారు. వినోదం, సృజనాత్మకత, సంస్కృతిలో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా అభివృద్ధి చేయడం దీని లక్ష్యం. ఈ మేరకు మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఇంతటి మహోత్తరమైన కార్యక్రమంలో భాగం చేసిన గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు. వేవ్స్ అడ్వైజరీ బోర్డ్‌లో భాగం కావడం, ఇతర గౌరవనీయమైన సభ్యులతో పాటుగా నా ఆలోచనల్ని పంచుకోవడం ఆనందంగా ఉంది.మోడీ మానస పుత్రిక అయిన వేవ్స్ భారతదేశాన్ని ప్రపంచ వేదికలపై సగర్వంగా చాటుకునేలా చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. త్వరలో జరగనున్న అద్భుతాల కోసం మనమంతా ఎదురుచూస్తుండాలి అని అన్నారు. ఈ భేటీ మీద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందిస్తూ.. వినోదం, సృజనాత్మకత, సంస్కృతి ప్రపంచాన్ని ఒకచోట చేర్చే ప్రపంచ శిఖరాగ్ర సదస్సు అయిన వేవ్స్ అడ్వైజరీ బోర్డ్ విస్తృతమైన సమావేశం ఇప్పుడే ముగిసింది. అడ్వైజరీ బోర్డు సభ్యులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు, వారు తమ మద్దతును పునరుద్ఘాటించడమే కాకుండా భారతదేశాన్ని గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చడానికి మా ప్రయత్నాలను ఎలా మరింత మెరుగుపరచాలనే దానిపై విలువైన సలహాలు, సూచనల్ని పంచుకున్నారు అని అన్నారు.

## పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకున్న 'చంద్రేశ్వర'



శివ బాలాజీ ఫిలింస్ పతాకంపై బేబీ అఖిల సమర్పణలో సురేష్ రవి ,ఆశా వెంకటేష్ హీరో హీరోయిన్లుగా జీవి పెరుమాళ్ వర్ధన్ దర్శకత్వంలో డాక్టర్ రవీంద్ర చారి నిర్మించిన ఎమోషనల్ ఎంటర్టైనర్ 'చంద్రేశ్వర'. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్ర చారి మాట్లాడుతూ ఇదొక ఆర్కియాలజీ నేపథ్యంలో ఎమోషనల్ తో కూడిన సస్పెన్స్ థ్రిల్లర్. ఈ సినిమాలో మంచి డివోషనల్ టచ్ కూడ వుంటుంది . ఈ చిత్రంలో శివుని నేపథ్యంలో ఉండే సాంగ్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. జరార్డ్ ఫీలిక్స్ అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణగా ఈ చిత్రం ప్రతి ఒక్కరిని ఆకట్టుకునేలా తీర్చిదిద్దడం జరిగింది. అలాగే సీనియర్ నటులు ఎంతోమంది ఈ చిత్రంలో నటించారు.ఈ చిత్రాన్ని అన్ని కమర్షియల్ హంగులతో ఫిబ్రవరి నెల ఆఖరుకు విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం అని అన్నారు. సురేష్ రవి, ఆశ వెంకటేష్, నిలగల్ రవి, బోసే వెంకట్, అడుకులం మురుగదాస్ గజరాజ్, జె ఎస్ కే గోపి, తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: జెరాడ్ ఫిలిక్స్, డిఓపి: ఆర్వి సీయోన్ ముత్తు, సింగర్స్: సాయి చరణ్, లిరిక్స్: వెంకట్, జ్యోతి, డిటిఎస్: శ్యామ్, ఎడిటర్: నందమూరి హరి, పిఆర్వో: బి. వీరబాబు, కో ప్రొడ్యూసర్ పి.సరిత , వి. బాలకృష్ణ,ప్రొడ్యూసర్: డాక్టర్ రవీంద్ర చారి, డైరెక్టర్: జీవి పెరుమాళ్ వర్ధన్

## కంటెంట్ బేస్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్..



ఎటువంటి బ్యాగ్రౌండ్ లేకుండా తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న విలక్షణమైన నటులలో రాగ్ మయూర్ ఒకరు. "సినిమా బండి" సినిమా తోనే విలక్షణమైన హీరోగా మంచి పేరు సంపాదించుకుంటున్నాడు. అద్భుతమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్ అవుతున్నాడు. వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోకుండా నచ్చిన పాత్రలను మాత్రమే చేస్తూ కెరియర్‌లో ఆచితూచి ముందడుగు వేస్తున్నాడు. తను ఏ పాత్ర చేసిన చాలా సహజంగా నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నాడు.

'సినిమా బండి' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా ఆ సినిమాలో మరిడేష్ బాబు అనే పాత్రలో కనిపించిన రాగ్ మాయూర్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. మరిడేష్ బాబు పాత్రలో రాగ్ మయూర్ నటించాడు అనేకంటే ప్రవర్తించాడు అని చెప్పాలి. ఆ సినిమాతోనే మంచి గుర్తింపు రావడంతో పాటు వరుసగా అవకాశాలు కూడా వచ్చాయి. రీసెంట్‌గా పంచాయత్ సినిమాకి రీమేక్ గా తెరకెక్కిన సివరపల్లి వెబ్ సిరీస్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ట్రెండింగ్ లో ఉంది. ఈ సినిమాలో శ్యామ్ అనే పాత్రలో కనిపించాడు రాగ్ మయూర్. ఇంజనీరింగ్ చదువుకొని అమెరికా వెళ్లాలి అనుకునే ఒక కుర్రోడు సివరిపల్లి అనే ఒక ఊరికి పంచాయతీ సెక్రటరీగా వెళ్లడం, అక్కడ జరిగే కొన్ని పరిణామాలు ఆసక్తికరంగా, సహజంగా అనిపిస్తాయి. కొన్ని ఎమోషనల్ సీన్స్ లో రాగ్ మయూర్ నటించిన విధానం వర్ణనాతీతం అని చెప్పాలి. అందుకే ఈ వెబ్ సిరీస్ చాలామందికి విపరీతంగా నచ్చింది.సుకుమార్ కూతురు సుకృతి నటించిన గాంధీ తాత చెట్టు సినిమాకు కూడా మంచి ప్రశంసలు వచ్చాయి. ఈ సినిమాలో విలన్ పాత్రలో నటించాడు రాగ్ మయూర్. సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ సినిమా గురించి ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చారు. ఒకే రోజు రెండు వైవిధ్యమైన పాత్రల్లో నటించిన సినిమాలు రిలీజ్ అవ్వడం కూడా రాగ్ కెరియర్ లో ఒక అరుదైన అంశం. ప్రస్తుతం రాగ్ మయూర్ గరివిడి లక్ష్మి అనే సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాలో ఉత్తరాంధ్ర యాసను రాగ్ మయూర్ మాట్లాడబోతున్నట్లు సమాచారం వినిపిస్తుంది. ఈ సినిమా కూడా రాగ్ కెరియర్‌కు ప్లస్ కాబోతోంది అన్నారు.




## 'శంబాల' నుంచి స్వాసిక ఫస్ట్ లుక్ పోస్టర్..



లబ్బర్ పందు, పొరింజు మరియం జోస్, సత్తై, అయలుం నానుమ్ తమ్మిల్, ఇష్క్,సీబీఐ 5, కుమారి మొదలైన తమిళ, మలయాళ భాషల్లో నటించి స్వాసిక మంచి గుర్తింపును సంపాదించు కున్నారు. ఎన్నో కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌లను తన ఖాతాలో వేసుకున్న స్వాసిక ప్రస్తుతం తెలుగు ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఆది సాయి కుమార్ హీరోగా సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ శంబాల ఏ మిస్టిక్ వరల్‌లో స్వాసిక హీరోయిన్‌గా నటించారు. ఈసినిమాను రాజశేఖర్ అన్న భీమోజు, మహీధర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తుండగా.. యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. వసంత పాత్రలో స్వాసిక శంబాల చిత్రంలో కనిపించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఎరుపు రంగు చీరలో స్వాసిక కనిపించిన తీరు.. ఆమె చూపులు, చుట్టూ ఉన్న వాతావరణం, ఆ పక్షి, దిష్టిబొమ్మ ఇలా అన్నింటినీ చూస్తుంటే సినిమా మీద మరింత ఆసక్తి పెరిగేలా ఉంది. శంబాల చిత్రం ఓ సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో రాబోతోంది. ఈ మూవీలో ఆది సాయి కుమార్ భౌగోళిక శాస్త్రవేత్తగా ఓ ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనున్నారు.

## 'మదం' చూడాలంటే గుండె ధైర్యం కావాలి..

హర్ష గంగవరపు, లతా విశ్వనాథ్, ఇనయ సుల్తాన ప్రధాన పాత్రల్లో ఏకైవ హోమ్స్ ప్రై.లి. బ్యానర్ మీద సూర్యదేవర రవీంద్రనాథ్ (చిన్న బాబు), రమేష్ బాబు కోయ నిర్మించిన చిత్రం 'మదం'. ఈ చిత్రానికి వంశీ కృష్ణ మల్లా దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని మార్చి 14న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో మూవీకి సంబంధించిన టీజర్‌ను తండేల్ సినిమాతో పాటుగా థియేటర్లలో యాడ్ చేశారు. ప్రస్తుతం మదం మూవీ టీజర్‌కు మంచి రెస్పాన్స్



వస్తోంది. దీంతో చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ టీజర్ సక్సెస్ అయిన సందర్భంగా డైరెక్టర్ వంశీకృష్ణ మల్లా మాట్లాడుతూ, మా మదం సినిమా మార్చి 14న రిలీజ్ కాబోతోంది. ఈ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా నిర్మాత రమేష్ ఇచ్చిన కథను చూసినప్పుడు నాకు చాలా భయమేసింది. ఇంతటి రా, రస్టిక్ సినిమా తెలుగులో రావడం అరుదు. తమిళ్, మలయాళీ భాషల్లో ఇలాంటి కంటెంట్ వస్తుంటుంది. మదం కథ నాకు చాలా నచ్చింది. ఇలాంటి క్లైమాక్స్ ఇప్పటి వరకు ఇండియన్ సినీ హిస్టరీలో రాలేదు. ఈ మూవీని చూడాలంటే చాలా గుండె ధైర్యం కావాలి అని అన్నారు. రైటర్ రమేష్ బాబు కోయ మాట్లాడుతూ,నా కథను ఇంత అద్భుతంగా తీసిన వంశీకృష్ణకు థాంక్స్. మాకు ఈ ప్రయాణంలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. టీజర్‌ను ఇంత బాగా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు ధన్యవాదాలు అని అన్నారు.

ఇనయ సుల్తానా మాట్లాడుతూ,నాకు నెగెటివ్ పాత్రలు చేయడమంటే ఇష్టం. మదం చిత్రంలో నేను చాలా ఇంపార్టెంట్ కారెక్టర్‌ను చేశాను. మా డైరెక్టర్ వంశీ గారు సినిమాను అద్భుతంగా తీశారు. నా క్లిష్ట పరిస్థితుల్లో వంశీ గారు సపోర్ట్‌గా నిలిచారు. నేను బాగా నటించడానికి ఆయనే కారణం. లత నాకు మంచి స్నేహితురాలు. హర్ష చాలా రియలిస్టిక్‌గా నటించాడు. సినిమా అద్భుతంగా వచ్చింది. మార్చి 14న సినిమా రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు.

హర్ష గంగవరపు మాట్లాడుతూ, మదం సినిమాకు కథే హీరో. ఇందులో హై ఎమోషన్స్ ఉంటాయి. కథ చాలా బాగుంటుంది. దానికి తగ్గ పాత్రలు అందరికీ పడ్డాయి. అన్ని కారెక్టర్స్ బాగుంటాయి. నటించే స్కోప్ అందరికీ దొరికింది. మా రమేష్ కథ, వంశీ మేకింగ్ అద్భుతంగా ఉంటుంది. అందరికీ మా సినిమా నచ్చుతుందని భావిస్తున్నాను అని అన్నారు.

లతా విశ్వనాథ్ మాట్లాడుతూ,నా నిజ జీవితంలో దగ్గరగా ఉండే పాత్రను పోషించాను. అందుకే నాకు ఎక్కడా కష్టంగా అనిపించలేదు. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. నా ఫ్రెండ్ ఇనయతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. హర్షతో నటించడం సంతోషంగా ఉంది. మా సినిమా మార్చి 14న రాబోతోంది. అందరూ సపోర్ట్ చేయండి అని అన్నారు.

# 'లైలా'ఫన్ రైడ్ లా ఉంటుంది

### - నిర్మాత సాహు గారపాటి



మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'లైలా'ఎక్స్‌యిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. లేటెస్ట్‌గా విడుదలైన ట్రైలర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సాహు గారపాటి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**లైలా సినిమా నిర్మించడానికి మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి ?**

మెయిన్ కామెడీ. దీంతో పాటు ఒక హీరో ఇలాంటి కథని చేస్తానని యాక్సప్ట్ చేయడం నాకు చాలా నచ్చింది. అంతకుముందు కొందరు హీరోలని సంప్రదించాం. లేడి గెటప్ చేయడం అంత ఈజీ కాదు. విశ్వక్ చేస్తానని చెప్పడంతో నాకూ ఇంట్రస్ట్ కలిగి ముందుకు తీసుకెళ్లాం.ఇలాంటి కథలు వచ్చి చాలా కాలమైయింది. విశ్వక్ చాలా జీల్ వున్న యాక్టర్. ఈ కథ విన్నవెంటనే అన్న ఇది నేనుచేయాల్సిన క్యారెక్టర్ అని చెప్పారు. ఇందులో లవ్ స్టోరీతో పాటు ఫన్ ఎంటర్ టైన్మెంట్ వుంటుంది.

**లైలా, సోను క్యారెక్టర్స్ బ్యాలెన్స్ ఎలా వుంటుంది ?**

ఫస్ట్ హాఫ్ అంతా సోను వుంటాడు. తన లవ్ స్టోరీ ఫస్ట్ హాఫ్ లో వుంటుంది. అనుకోని కారణంగా తనని లైలా గా మార్చుకొని ఇన్నోసెన్స్ ని ప్రూవ్ చేసుకుంటాడు. ఆ రీజన్ చాలా ఎమోషనల్ గా వుంటుంది. విశ్వక్ లైలా గెటప్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది, అందరూ లుక్ పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యిందని అంటున్నారు. నా వరకూ లైలాకే ఎక్కువ మార్కులు వేస్తాను. ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీ అనిపిస్తోంది.

**ఇలాంటివి బాలీవుడ్‌లో ఎక్కువగా వర్క్ అవుతాయి కదా ?**

అడల్ట్ కామెడీ అన్ని చోట్ల వుంది. ట్విట్టర్ ఓపెన్ చేస్తే కనిపించేదంతా అదే కదా. దానితో పోల్చుకుంటే ఇది చాలా తక్కువ. హీరో లేడీ క్యారెక్టర్, కొందరికి అర్థం కాని డెక్కన్ లాంగ్వేజ్ మాట్లాడటం వలన 'ఏ' సర్టిఫికేట్ ఇచ్చారు కానీ సినిమాలో ఆడల్ట్ కామెడీ అంటూ ఏమీ లేదు. రెగ్యులర్‌గా మనం మాట్లాడుకున్నట్లే ఉంటుంది.

**యూత్ ని టార్గెట్ చేసినట్లుగా అనిపిస్తోంది ?**

యూత్ ని టార్గెట్ చేశాం. అయితే ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేస్తారు. నవ్వించాలనే ప్రయత్నంతో చేసిన సినిమా ఇది. అందులో సక్సెస్ అయ్యామని నమ్ముతున్నాం.

**రేపు మెగాస్టార్ చిరంజీవి ఈవెంట్ కి వస్తున్నారు కదా.. ఆయన ట్రైలర్ చూశారా ?**

ట్రైలర్ చూశారు. కొత్త ప్రయత్నం చేశామని విశ్వక్‌ని మెచ్చుకున్నారు. ఆయనకి ట్రైలర్ చాలా నచ్చింది. మమ్మల్ని ఎంకరేజ్ చేయడానికి ఆయన రావడం మా అదృష్టం.

**చిరంజీవితో సినిమా ఎప్పుడు స్టార్ట్ చేస్తున్నారు?**

మే, జూన్‌లో స్టార్ట్ అవుతుంది. నెక్స్ట్ సంక్రాంతికి రిలీజ్ చేస్తాం. అనిల్ రావిపూడి మార్క్‌లో పర్ఫెక్ట్ కమర్షియల్ సినిమాలా వుంటుంది. వింటేజ్ చిరంజీవిలా ఆయన రోల్ ఉంటుంది.

**డైరెక్టర్ రామ్ నారాయణ్ గురించి ?**

తన కథకు తగ్గట్టుగా విశ్వక్‌ని చూపించడంలో డైరెక్టర్ వందశాతం సక్సెస్ అయ్యాడు. సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. లైలా అనే టైటిల్ దర్శకుడు స్క్రిప్ట్ రాసుకున్నప్పుడే ఫిక్స్ చేసుకున్నాడు. తను అనుకున్నది పెర్ఫెక్ట్ గా ప్రజెంట్ చేశాడు.

**లైలాలో ఎమోషనల్ పాయింట్ ఏమిటి ?**

లైలా కంప్లీట్ ఎంటర్ టైనర్. హైదరాబాద్ బ్యాక్ డ్రాప్ లో వుంటుంది. అందులో మదర్ ఎమోషన్ కూడా హత్తుకునేలా వుంటుంది. సినిమా అంతా ఫన్ రైడ్ లా వుంటుంది. రెండు గంటల పాటు హాయిగా నవ్వుకుందామని తీసిన సినిమా లైలా.

**ఒక నిర్మాత కావాలని వచ్చిన వారికి మీరు ఏం చెప్తారు ?**

ఫ్రాంక్ గా చెప్పాలంటే మార్కెట్ కొంచెం ఇబ్బంది గానే వుంది. మనం అనుకున్న బడ్జెట్‌లో చూసుకుంటే హ్యాపీ. పెరిగితే ఎవరికైనా ఇబ్బందే.

10-2pg10exB.qxd:10-2pg10exB.qxd 1/1/02 6:20 AM Page 1



# ఛాంపియన్స్ ట్రోఫీ.. స్క్వాడ్‌లకు టెర్రర్


బుమ్రా


జామీ స్మిత్



లాకీ ఫెర్గూసన్


పాట్ కమ్మిన్స్

## గాయాల బారిన ప్లేయర్స్

## పలువురు స్టార్లు దూరం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ-2025 దగ్గర పడుతున్న కొద్దీ వివిధ జట్లు భయాలతో తారెత్తుతున్నాయి. ఈ టోర్నమెంట్‌లో ఆడుతున్న చాలా మంది ఆటగాళ్లపై సస్పెన్స్ నెలకొంది. ప్రధానంగా గాయాల పాలైన పలువురు స్టార్లు ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యే అవకాశాలు ఉత్పన్నమయ్యాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ముందు చాలా మంది ఆటగాళ్లు గాయాల కారణంగా ఆటకు దూరంగా ఉన్నారు. 2025 సంవత్సరంలో క్రికెట్ ప్రపంచంలో మొట్టమొదటి, అతిపెద్ద టోర్నమెంట్ ఛాంపియన్స్ ట్రోఫీ అవుతుంది. ఈ ఐసిసి టోర్నమెంట్ ఈ నెల 19 నుంచి ప్రారంభమవుతుంది. ఫైనల్ మ్యాచ్ మార్చి 9 న జరుగుతుంది. ఈ ట్రోఫీకి ఇప్పటికే అన్ని జట్లు తమ స్క్వాడ్లను ప్రకటించాయి. అయితే, స్క్వాడ్ ప్రకటన తర్వాత, చాలా జట్లు పెద్ద షాక్‌కు గురయ్యాయి. ప్రతీ జట్టులోని కొంతమంది ప్లేయర్లు గాయాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ కారణంగా కొంతమంది ఆటగాళ్లను టోర్నమెంట్ నుంచి తొలగించేందుకు సిద్ధమవుతున్నాయి. ఓ జట్టులో అయితే ఏకంగా 9 మంది ఆటగాళ్లు గాయాలపాలయ్యారు. భారత్ విషయానికి వస్తే జట్టులో గాయపడిన జస్ప్రీత్ బుమ్రాను చేర్చుకుంది. ఆస్ట్రేలియా పర్యటనలో బుమ్రా వెన్నునొప్పితో బాధపడాల్సి వచ్చింది. బుమ్రాకు స్కాన్, అసెస్‌మెంట్ పరీక్ష రెండు రోజుల క్రితం జరిగింది. నివేదిక అందిన తర్వాతే అతనిని ఛాంపియన్స్ ట్రోఫీలో ఉంచాలా లేదా అనే దానిపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇక బుమ్రాతో పాటు, ఇంగ్లాండ్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జామీ స్మిత్ కూడా గాయపడ్డాడు. అతను ఛాంపియన్స్ ట్రోఫీలో ఇంగ్లాండ్ జట్టులో భాగం. రాజ్‌కోట్‌లో భారత్‌తో జరిగిన మూడో టీ20లో అతని కాలికి గాయమైంది. ఈ గాయం నుంచి స్మిత్ ఇంకా కోలుకోలేదు. న్యూజిలాండ్‌కు చెందిన స్పీడ్ బౌలర్ లాకీ ఫెర్గూసన్ తొడ కండరాల గాయం కారణంగా ఈ ట్రోఫీతో పాటు, పాకిస్థాన్‌లో జరగనున్న ట్రై నేషన్ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశం ఉంది. దీంతో న్యూజిలాండ్ టీమ్‌కు తీవ్ర నష్టం ఏర్పడనుంది. ఇక పాకిస్తాన్ వర్ధమాన బ్యాట్స్‌మన్ సామ్ అయూబ్‌ను కూడా ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తొలగించాల్సి వచ్చింది. అతను చీలమండ గాయంతో బాధపడుతున్నాడు. ఈ ఏడాది ప్రారంభంలో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు శామ్ అయూబ్ తీవ్ర గాయపడ్డాడు. అయూబ్ ఫిట్‌గా ఉండి ఉంటే, అతనికి ఖచ్చితంగా పాకిస్తాన్ జట్టులో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఇక ఈ ట్రోఫీ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియాకు అతిపెద్ద దెబ్బ తగిలింది.

ఛాంపియన్స్ ట్రోఫీ టీమ్‌లో చేరిన 3 ఆస్ట్రేలియా ఆటగాళ్లను తొలగించారు. ఒకరు పదవీ విరమణ చేశారు. వెన్ను గాయం కారణంగా మిచెల్ మార్ష్ ఇప్పటికే జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత, కెప్టెన్ పాట్ కమ్మిన్స్ చీలమండ, జోష్ హాజిల్‌వుడ్ తుంటి గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరమయ్యాడు. ఇంతలో, ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్ అకస్మాత్తుగా రిటైర్ అయ్యాడు. స్టోయినిస్ కూడా గాయాలతో బాధపడుతున్నాడు. కాగా ట్రోఫీకి దక్షిణాఫ్రికా జట్టులో భాగమైన ఇద్దరు ఫాస్ట్ బౌలర్లుకూడా పెద్ద ఎదురు దెబ్బ తగిలారు. గజ్జల్లో గాయం, అన్రిక్ నోర్కియా వెన్ను గాయం కారణంగా జెరాల్డ్ కోయెట్జీ ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు.




## సౌతాఫ్రికా టి20 ఫైనల్లో..

# ఛాంపియన్‌గా ముంబై

## రెండు సార్లు విజేత సన్‌రైజర్స్‌కు ఎదురు దెబ్బ

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా టి20 టోర్నమెంట్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌కు ఎదురు దెబ్బ తగిలింది. 20 టోర్నమెంట్‌లో గ్రాండ్ విక్టరీ కొట్టి ముంబై కేప్ టౌన్‌ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పటికే రెండుసార్లు విజేతగా నిలిచిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టును చిత్తు చిత్తుగా ఓడించింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టును 76 పరుగుల తేడాతో ముంబై మట్టికరిపించింది. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన ముంబై బౌలర్ ట్రెంట్ బోల్ట్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ లభించింది. ఈ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు వేసిన బోల్ట్ 9 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు తీయడం జరిగింది. దీంతో ఫైనల్‌లో సన్‌రైజర్స్ జట్టు కకావికలమైంది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 181 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ బౌలర్లు సరైన లెన్త్‌తో బౌలింగ్ చేయకపోవడంతో ముంబై భారీ స్కోర్ చేయగలిగింది. ఇక ముంబై ఇన్నింగ్స్‌లో ఏ ఒక్క ప్లేయర్ 40 పరుగులు చేయలేకపోయినా, సమిష్టిగా తలా కొన్ని పరుగులు చేశారు. కోణార్ 39 పరుగులు చేయగా, డేవాల్డ్ బ్రేవిస్ 38 పరుగులు చేసి రాణించాడు. వికెట్ కీపర్ రికెల్టన్ 33 పరుగులు చేసి జట్టుకు అమూల్యమైన పరుగులు అందించాడు. లిండే 20 పరుగులు, దుస్సేన్ 23 పరుగులు చేశారు. ఇక ముంబై కెప్టెన్ రషీద్ ఖాన్, హెన్రిక్స్, కోరబిన్ కూడా డకౌట్ అయ్యారు. ముంబై కేప్ టౌన్ ఉంచిన 182 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సన్‌రైజర్స్ దారుణంగా విఫలమైంది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో 18.4 ఓవర్లు ఆడిన సన్రైజర్స్... 105 పరుగులకే ఆల్ అవుట్ అయింది. టామ్ అంబెల్ ఒక్కడే 30 పరుగులు చేయగా టోనీ 26 పరుగులు చేయగలిగాడు. ఇక సన్‌రైజర్స్ కెప్టెన్ ఐడెన్ మార్క్రరం దారుణంగా విఫలమై ఆరు పరుగులకే అవుట్ అయ్యాడు. ఇలా టాప్ ఆర్డర్ బ్యాటర్లు ఎవరూ కూడా రాణించకపోవడంతో సన్‌రైజర్స్ 105 పరుగులకే కుప్పకూలింది. కాగా ఇప్పటికే రెండు సార్లు ఛాంపియన్ గా నిలిచిన సన్‌రైజర్స్ ఈసారి ఫైనల్ పరాజయం పాలవగా, మొదటిసారి సౌతాఫ్రికా టీ20 టోర్నమెంట్ ఛాంపియన్‌గా ముంబై కేప్ టౌన్ నిలిచింది.

## గ్రాండ్‌స్లామ్ చెస్‌లో నాకౌట్‌కు గుకేశ్

**న్యూఢిల్లీ:** ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ చెస్ టూర్‌లో భారత యువ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ నాకౌట్‌కు అర్హత సాధించాడు. జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన క్వాలిఫయర్స్ చివరి మ్యాచ్‌లో స్టార్ ప్లేయర్ మాగ్నస్ కార్ల్‌సన్ చేతిలో ఓటమి పాలైనప్పటికీ గుకేశ్ ముందంజ వేశాడు. ఈ టోర్నీ మొత్తంలో 9మ్యాచ్‌లు ఆడిన గుకేశ్‌స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోయాడు. ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించని భారత గ్రాండ్‌మాస్టర్, ఏడు మ్యాచ్‌లను డ్రాచేసుకొని, మరోరెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలయ్యాడు. ఫలితంగా గుకేశ్ ఖాతాలో 3.5పాయింట్లు చేరాయి. పదిమంది ప్లేయర్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో ఎనిమిదో స్థానంలో నిలవడం ద్వారా గుకేశ్ నాకౌట్లో అడుగుపెట్టాడు. క్వాలిఫయింగ్ దశ ముగిసే సరికి ఫ్రాన్స్ గ్రాండ్ మాస్టర్ అలిరెజా ఫిరౌజా, ఉజ్బెకిస్తాన్‌కు చెందిన జవోకిర్ సిందరోవ్ చెరో 6.5 పాయింట్లతో తొలి రెండు స్థానాల్లో నిలిచారు. ఇక అమెరికా గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరున (6 పాయింట్లు) మూడోస్థానం దక్కించుకోగా, మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే), హికారు నకమురా (అమెరికా) చెరో 5.5 పాయింట్లతో వరుసగా నాలుగో, ఐదో స్థానాల్లో నిలిచారు. జర్మనీకి చెందిన విన్సెంట్ కైమెర్ 4 పాయింట్లతో ఆరో ప్లేస్ దక్కించుకున్నాడు. ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నొదిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్, గుకేశ్ చెరో 3.5 పాయింట్లతో వరుసగా ఏడు, ఎనిమిదో స్థానాల్లో నిలిచారు.

## ముగిసిన టెన్నిస్ స్టార్ 'మాయ' పోరు



**న్యూఢిల్లీ:** ముంబై ఓపెన్ డబ్ల్యూటీఏ-125 టోర్నీలో సంచలన ప్రదర్శన కొనసాగిస్తూ వచ్చిన భారత టీనేజ్ టెన్నిస్ స్టార్ మాయ రాజేశ్వరన్ రేవతి పోరు సెమీ ఫైనల్లో ముగిసింది. ముంబై ఓపెన్ డబ్ల్యూ టీఏ-125 టోర్నీలో వైల్డ్ కార్డ్ ఎంట్రీతో బరిలో కిదిగిన ఆమె అద్భుత ప్రదర్శనతో పలువురు అంతర్జాతీయ క్రీడాకారిణులను కంగుతినిపించి ఒక్క సారిగా వార్తల్లో నిలిచింది. కానీ ఆమె జోరుకు సెమీస్‌లో చుక్కెదురైంది. ఈ మ్యాచ్లో 15 ఏళ్ల భారత ప్లేయర్ 3-6, 1-6తో స్విట్జర్లాండ్‌కు చెందిన ప్రపంచ 117వ ర్యాంకర్ జిల్ టెచ్‌మన్ చేతిలో పరాజయం చవిచూసింది. మొత్తానికి బరిలోకి దిగిన తొలి సీనియర్ స్థాయి టోరీల్నో మాయ చేసిన పోరాటం అందర్ని ఆకట్టుకుంది. రెండో సెమీస్‌లో ఎనిమిదో సీడ్ మనంచయ సవంగ్‌కావ్ (థాయ్‌లాండ్) 6-2, 6-2తో రెండో సీడ్ రెబెక్కా మరినో (కెనడా)పై గెలిచి ఫైనల్ చేరింది.

# రెండో టెస్టులో..ఆస్ట్రేలియా సూపర్ విక్టరీ

## శ్రీలంక 9 వికెట్ల తేడాతో ఓటమి




**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్ 2023-25ను ఆస్ట్రేలియా సూపర్ విక్టరీతో ముగించింది. గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘనవిజయం సాధించింది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో ఆసీస్ క్లీన్ స్వీప్ చేసింది. శ్రీలంక నిర్దేశించిన 75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కంగారులు కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఛేధించింది. ఉస్మాన్ ఖావాజా (27), మార్నస్ లబుషేన్ (26) అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ముగించారు. అంతకుముందు 8 వికెట్లు నష్టానికి 211 ఓవర్‌నైట్ స్కోరుతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక తమ రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులకే ఆలౌటైంది. దీంతో పర్యాటక ఆసీస్ ముందు కేవలం 75 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే శ్రీలంక ఉంచగలిగింది. కాగా లంక బ్యాటర్లలో సీనియర్ ఆల్రౌండర్ ఏంజెలో మాథ్యూస్ (149 బంతుల్లో 76; 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా, వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ (50 బంతుల్లో 48 బ్యాటింగ్; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. ఈ మ్యాచ్ అనంతరం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకనున్న సీనియర్ బ్యాటర్ దిముత్ కరుణరత్నే (14) ఎక్కువసేపు నిలువలేకపోగా, పతుమ్ నిషాంక (8), దినేశ్ చండిమాల్ (12), కమిందు మెండిస్ (14), కెప్టెన్ ధనంజయ డిసిల్వ (23) విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మాథ్యూ కునేమన్, నాథన్ లియోన్ తలా 4 వికెట్లు పడగొట్టగా, వెబ్స్టర్ రెండు వికెట్లు సాధించాడు. ఇక ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్‌లో 414 పరుగుల భారీ స్కోర్ చేయగా, శ్రీలంక తమ మొదటి ఇన్నింగ్స్‌లో 257 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ స్పిన్నర్లు మాథ్యూ కునేమన్, నాథన్ లియోన్ సత్తా చాటారు. రెండు ఇన్నింగ్స్‌ల కలిపి కునేమన్, లియోన్ చెరో 7 వికెట్లు పడగొట్టారు. కాగా ఆస్ట్రేలియా ఇప్పటికే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్‌ను ఓడించి ఆసీస్ తమ డబ్ల్యూటీసీ బెర్తు ఖరారు చేసుకుంది.

# డీప్ సీక్ ఏఐపై హ్యాకర్ల ఫోకస్

**ముంబై, ఫిబ్రవరి 9:** ఇప్పటికే చైనా ఏఐపై అనేక విమర్శలు వచ్చాయి. దాని వల్ల దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందంటూ పలు దేశాలు నిషేధం విధించాయి. ఇప్పుడు మరో కొత్త విషయం ప్రపంచాన్ని షాక్‌కు గురి చేస్తోంది. డీప్ సీక్ ఏఐని వాడుకుని హ్యాకర్లు అనేక దారుణాలకు పాల్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. తాజా చెక్ పాయింట్ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు. డీప్ సీక్ తన కొత్త ఆర్ఐ ఏఐ మోడల్‌ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసింది. దీన్ని అనేక మంది యూజర్లు ఇన్ స్టాల్




చేసుకున్నారు. డీప్ సీక్ ఏఐ సేవలను ప్రశంసించారు. ఇదే సమయంలో హ్యాకర్ల కన్ను డీప్ సీక్ ఏఐపై పడింది. వారు దాని సేవలను పూర్తిగా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సమాచారం. ఎందుకంటే హ్యాకర్ కమ్యూనిటీ ప్రస్తుతం డీప్ సీక్, క్వెన్ ద్వారా హానికరమైన కంటెంట్‌ను డెవలప్ చేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు. ఏఐ టెక్నాలజీ కారణంగా అన్ని రంగాలలో పనులు మరింత సులభమయ్యాయి. ఏ సమస్యకైనా చిటికెలో పరిష్కారం చూపుతున్నాయి. దీనితో అనేక కంపెనీలు ఏఐ సేవలపై ఆధారపడుతున్నాయి. మనుషుల కంటే వేగంగా, తప్పులు లేకుండా సమస్యలను పరిష్కరించడం దీని ప్రత్యేకత. అయితే కొత్త ఎఐ మోడళ్లపై అప్రమత్తంగా ఉండాలని భద్రతా నిపుణులు చెబుతున్నారు. చెక్ పాయింట్ సాఫ్ట్‌వేర్ టెక్నా లజీస్ లిమిటెడ్ విడుదల చేసే వార్షిక నివేదికను చెక్ పాయింట్ నివేదిక అంటారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అనేక విషయాలను దీనిలో ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా సైబర్ దాడులలో 44 శాతం పెరుగుదల నమోదైందని తాజా నివేదికలో తెలిసింది. డీప్ సీక్ మార్కెట్‌లోకి రావడంతోనే సంచలనం రేపింది. వస్తూనే అమెరికా స్టాక్ మార్కెట్‌ను గడగడలాడించింది. దీంతో యూఎస్ టెక్ స్టాక్‌లను భారీగా అమ్ముకోవాల్సి వచ్చింది. డీప్ సీక్ దెబ్బకు ఎన్విడియా, ఒరాకిల్‌తో సహా అనేక మంది బిలియనీర్లు భారీ నష్టాల బారిన పడ్డారు. ఒక రకంగా చెప్పాలంటే చైనాకు చెందిన డీప్ సీక్ ఏఐని చూసి అమెరికా కూడా భయపడింది. చైనాకు చెందిన లియాంగ్ వెన్ ఫెంగ్ అనే వ్యాపారవేత్త ఏఐ కంపెనీ డీప్ సీక్ ఏర్పాటు చేశారు. అమెరికాకు ధీటుగా చైనాను నిలిపేందుకే కొత్త చాట్ బాట్ రూపొందించినట్టు చెప్పాడు. డీప్ సీక్ ఉత్పాదక ఎఐ మోడల్ రిలీజ్ వల్ల అమెరికాలోని టెక్ స్టాక్‌లలో భారీ అమ్మకాలు జరిగాయి. ప్రముఖ చిప్ కంపెనీ అయిన ఎన్విడియా దాదాపు 600 బిలియన్లు నష్టపోయింది. ఒరాకిల్ చైరమ్ లారీ ఎల్లిసన్ కు 27.6 డాలర్లు, ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్‌కు 20.8 బిలియన్ డాలర్ల నష్టం కలిగింది.

# భారీగా పెరిగిన విదేశీ మారకద్రవ్యం..

**ముంబై, ఫిబ్రవరి 9:** జనవరి 31తో ముగిసిన వారానికి భారతదేశ ఫారెక్స్ నిల్వలు 1.05 బిలియన్ డాలర్లు పెరిగి 630.607 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బీఐ ఇటీవల తెలిపింది. గత నివేదికలో మొత్తం నిల్వలు 5.574 బిలియన్ల డాలర్ల నుంచి పెరిగి 629.557 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. రూపాయిలో అస్థిరతలను తగ్గించడంలో ఆర్‌బీఐ కీలక చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా ఫారెక్స్ మార్కెట్ జోక్యాలతో పాటు పునఃమూల్యాంకనం వంటి చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఆర్‌బీఐ చర్యల కారణంగా గత కొన్ని వారాలుగా వాల్యూ పరంగా తగ్గుతున్న నిల్వలు వరుసగా రెండవ వారంలో పెరిగాయి. 2024 సెప్టెంబర్ చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయికు చేరాయి. అంటే ఫారెక్స్ నిల్వలు 704.885 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. జనవరి 31తో ముగిసిన వారానికి నిల్వల్లో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 207 మిలియన్ డాలర్లు తగ్గి 537.684 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని శుక్రవారం విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడైంది. డాలర్ పరంగా వ్యక్తీకరించిన విదేశీ కరెన్సీ ఆస్తులలో విదేశీ మారక నిల్వలలో ఉన్న యూరో, పౌండ్, యెన్ వంటి యూఎస్ యేతర యూనిట్ల పెరుగుదల లేదా తరుగుదల ప్రభావం ఉంటుంది. ఈ వారంలో బంగారం నిల్వలు 1.242 బిలియన్ డాలర్లు పెరిగి 70.893 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 29 మిలియన్ల డాలర్లు పెరిగి 17.889 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయని అపెక్స్ బ్యాంక్ తెలిపింది. ఈ బ్యాంక్ గత వారం తెలిపిన వివరాల ప్రకారం భారతదేశం యొక్క నిల్వ స్థానం 14 మిలియన్ల డాలర్లకు తగ్గి 4.141 బిలియన్ల డాలర్లకు చేరుకుంది.



# నేటి మార్కెట్‌కు నిపుణులు సూచన

**ముంబై, ఫిబ్రవరి 9:** గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ ఒడుదొడుకులను చూశాయి. దీనికి ప్రధాన కారణాలను పరిశీలిస్తే,అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై విధించిన టారిఫ్స్ ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్ల పనితీరును వాణిజ్య యుద్ధ భయాలు కమ్మేయటంతో తీవ్ర ఒడిదొడుకులకు లోనయ్యాయి. ఇవి పెట్టుబడిదారుల సెంటిమెంట్లను భారీగా దెబ్బతీశాయి. ఇదే క్రమంలో భారతీయ స్టాక్ మార్కెట్ల విషయానికి వస్తే, ట్రంప్ ట్రేడ్‌యుద్ధంతో పాటు డిపోర్టేషన్, రిజర్వు బ్యాంక్ మానిటరీ పాలసీ సమావేశం వంటి ఇతర అంశాలు మార్కెట్లను ప్రభావితం చేశాయి. రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గింపును ప్రకటించినప్పటికీ వరుసగా మూడోరోజు కూడా శుక్రవారం మార్కెట్లు నష్టాల్లోనే క్లోజ్ కావటం గమనార్హం. ఈవారం ట్రేడింగ్ సెషన్లను పరిశీలిస్తే ప్రధానంగా కీలక బెంచ్ మార్క్ సూచీలు భారీ ఒలటాలిటీని చూశాయి. ఇటీవలి బడ్జెట్లో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించిన ఆదాయపు పన్ను కోతలు, ఆర్బీఐ వడ్డీ రేట్ల తగ్గింపులు ఆర్థిక వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. అయితే దాని విజయం పన్ను పొదుపులు అధిక వినియోగం, పెట్టుబడిగా ఎంత ప్రభావవంతంగా అనువదిస్తాయనే దానిపై ఆధారపడి ఉంటుందని కేపిటల్ మైండ్సెట్ ప్రతినిధి కృష్ణ అప్పల అభిప్రాయపడ్డారు. ద్రవ్యోల్బణం అదుపులో ఉంటే భారత ఆర్థిక వ్యవస్థ స్థిరమైన రికవరీని చూపిస్తుందని ఆయన పేర్కొన్నారు. వ్యాపారులు, ఇన్వెస్టర్లు కొత్తగా వచ్చే అవకాశాలను ఉపయోగించుకోవడానికి ఇది కీలకమైన కాలంగా మారుతుందని అన్నారు.

# వాణిజ్యం


# బెంగళూరులో ఇల్లు కొంటున్న తెలుగు టెక్కీలకు అలర్ట్!

**బెంగళూరు, ఫిబ్రవరి 9:** ఇండియన్ సిలికాన్ వ్యాలీగా ఉన్న బెంగళూరుకు దేశంలోని అనేక ప్రాంతాలకు చెందిన ఉద్యోగులు పనిచేసేందుకు వస్తూనే ఉంటారు. అయితే ఆ నగరంలో ఎక్కువగా స్థిరపడిన వారిలో ఎక్కువ శాతం రెండు తెలుగురాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు, టెక్కీలు, వ్యాపారులు ఉన్నారు. ఈ క్రమంలోనే ఉద్యోగం కోసం నగరానికి వెళుతున్న వారు క్రమంగా అక్కడే స్థిరపడాలని ఇల్లు కూడా కొనాలని ప్లాన్ చేసుకుంటున్నారు. బెంగళూరును దశాబ్దాలుగా వెంటాడుతున్న రెండు సమస్యల్లో ఒకటి ట్రాఫిక్ ఇబ్బందులు కాగా రెండవది నీటిఎద్దడి సమస్య. అయితే నిరంతరం నగరంలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా కర్ణాటక ప్రభుత్వం ఫ్లైఓవర్లను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దాదాపు రూ.9,800 కోట్లను కొత్త ఫ్లైఓవర్ల నిర్మాణానికి ఉపయోగించటం వ్యర్థమని ప్లానర్లు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రస్తుతం లాస్ట్ మైల్ కనెక్టివిటీపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం నగరంలోని జేపీ నగర్ నుంచి హెబ్బల్ మధ్య నిర్మిస్తున్న పొడవైన డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణంపై ప్రస్తుతం నిపుణుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ప్రతిపాదిత రోడ్ కమ్ మెట్రో కారిడార్ ప్రాజెక్ట్ తప్పుడు దిశలో ఒక అడుగని మొబిలిటీ నిపుణులు చెబుతున్నారు. టన్నెల్ రోడ్లు,డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లు వంటి మౌలిక సదుపాయ ప్రాజెక్టులు ప్రజా రవాణా నెట్‌వర్క్‌లో ప్రయాణికుల సంఖ్యను, వాటాను తగ్గిస్తాయని వారు వాదిస్తున్నారు. రూ.9,800కోట్ల ప్రాజెక్టు కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే అందిస్తుందని రద్దీ పాయింట్‌ను మారుస్తుందని నిపుణులు సూచిస్తుంది. కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న చర్యలు నగరంలో నివసించే ప్రజల జీవితాల నాణ్యతను మెరుగుపరచదని నిపుణులు వాదిస్తున్నారు. ప్రజారవాణా కనెక్టివిటీ ద్వారా మాత్రమే అందరికీ ప్రాప్యత లభిస్తుందని వారు చెబుతున్నారు. ప్రాజెక్ట్ కోసం అన్ని వనరులను ప్రజారవాణా వ్యవస్థలకు లాస్ట్ మైలు కనెక్టివిటీని అభివృద్ధి చేయడానికి ఉపయోగించాలి. ప్రైవేట్ ఆటగాళ్లను ఈ స్థలంలోకి అనుమతించడానికి ప్రభుత్వం స్టేజ్ క్యారేజ్ చట్టాన్ని సవరించాలని పబ్లిక్ మొబిలిటీ ప్రతిపాదకుడు సందీప్ అనిరుధన్ పేర్కొన్నారు. ప్రస్తుతం చాలా మంది తెలుగు ఐటీ ఉద్యోగులు ఇంటి అద్దెలు చెల్లించటం కంటే సొంతిల్లు కొనుక్కుని దానికి ఇఎంఐ చెల్లించటం ఉత్తమంగా బెంగళూరులో భావిస్తున్నారు. ఈ క్రమంలో సొంత ఇల్లు కొనుక్కునే ముందు ఆ ప్రాంతానికి రవాణా వ్యవస్థ కనెక్టివిటీ, ట్రాఫిక్ సమస్యలు వంటి వాటిని ముందుగా పరిగణలోకి తీసుకుని ప్రాపర్టీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు సదరు ప్రాంతంలో నీటి సమస్యలను సైతం ప్రజలు పరిగణలోకి తీసుకోవాలని రియల్టీ నిపుణులు సూచిస్తున్నారు. ఇవి భవిష్యత్తులో ఇల్లు అమ్మాలనుకున్నప్పుడు మంచి ధర రావటానికి కూడా సహాయంగా నిలుస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.



# చిన్న, మధ్యతరహా వ్యాపారుల కోసం ఎస్ఎంఎఫ్‌జి

**ముంబై, ఫిబ్రవరి 9:** ఎస్ఎంఎఫ్ జీ ఇండియా క్రెడిట్ బిజినెస్ లోన్ కొత్త బ్రాండ్ ఫిల్మ్ రిలీజ్ చేసింది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వ్యాపారులకు ఆర్థిక సాయం అందించే థీమ్‌తో దీన్ని రూపొందించింది. వారిలో ఒక ఆశ నింపేందుకు, వారి జీవితాలను సమూలంగా మార్చేందుకు, వారి ముందున్న అనంతమైన అవకాశాలను తెలియజేస్తూ ఈ బ్రాండ్ ఫిల్మ్ రూపొందింది. చిన్న, మధ్య తరహా వ్యాపారుల కోసం ఎస్ఎంఎఫ్‌జీ ఎంత కమిట్‌మెంట్‌తో ఉందో ఈ ఫిల్మ్ తెలియజెప్తుంది. వారు మరింత పెద్ద కలలు కనేందుకు, మరింత ఎదిగేందుకు, అభివృద్ధి చెందేందుకు ఎస్ఎంఎఫ్ జీఇండియా క్రెడిట్ బిజినెస్ లోన్ ఎలా సహకరిస్తుందో కళ్లకు కట్టినట్టు ఉంది. వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు కష్టాలు పడుతున్న ఓ చిన్న రిటైలర్ జీవితంలో జరిగే సంఘటనలకు హాస్యాన్ని జోడించి, మ్యూజికల్ టచ్ ఇచ్చి మరింత హృద్యంగా ఈ ఫిల్మ్ చిత్రీకరించారు. ఎస్ఎంఎఫ్ జీ ఇండియా క్రెడిట్ బిజినెస్ లోన్ అనేది ఆ చిరు వ్యాపారి జీవితాన్ని ఎలా మలుపుతిప్పింది? ఆ తర్వాత అతని జీవితం ఎలా మారిపోయింది?, అతనికి కొత్త గుర్తింపును ఎలా తీసుకొచ్చింది? ఆతని ఆర్థిక పరిస్థితి ఎంత మెరుగుపడిందనే అంశాలను హృద్యంగా చిత్రీకరించారు. ఒక వ్యక్తి ఆశయం, అతని ఆర్థిక స్వావలంబన ఎంత పవర్ ఫుల్‌గా ఉంటుందో ఈ ఫిల్మ్‌లో అంతర్లీనంగా ఉంటుంది. ఈ ఫిల్మ్ గురించి ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అజయ్ పరీక్ మాట్లాడుతూ 'భారతదేశ జీడీపీలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల వాటా 30శాతం ఉంది. ఉద్యోగాల కల్పనలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కానీ, వారికి రుణాలు కావాల్సినప్పుడు మాత్రం కొన్ని సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. అలాంటి వారికి సరళమైన రేటుకే వడ్డీకి, తక్కువ డాక్యుమెంట్లు, సులభమైన చెల్లిపు పద్ధతుల్లో ఎస్ఎంఎఫ్ జీ ఇండియా క్రెడిట్ రుణాలు ఎలా కల్పిస్తుందో ఈ బ్రాండ్ ఫిల్మ్ తెలియజేస్తుంది. టార్గెట్ ఆడియన్స్‌ను చేరుకోవడానికి సరిపోయే భిన్నమైన కథనం, మ్యూజికల్ టచ్, సరదాగా ఉండే సన్నివేశాలు అన్నీ ఈ ఫిల్మ్‌లో ఉన్నాయి.' అని అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.